వాణిజ్యం గత వారంలో బిజినెస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
24-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 296 పేజీలు: 14 వెల: 8.00

26న 'మహా' సిఎం ప్రమాణ స్వీకారం 5
15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా 4

# ఎవరిది వారికే

## అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

### వయనాడ్‌లో 4.08 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు



**వాయనాడు, నవంబరు 23:** ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించి అరంగేట్రంలోనే అపూర్వ విజయం సాధించి ప్రియాంక గాంధీ వాద్రా పార్లమెంటులోకి అడుగుపెడుతున్నారు. గాంధీనెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసి ఘనవిజయం సాధించారు. నానమ్మ ఇందిరాగాంధీ పోలికలతో నేత చీరల్లోప్రచారకర్తగా ప్రారంభించిన ఆమె రాజకీయ ప్రయాణం >>2



## ఏక్‌హైతో సేఫ్‌హై

### అదే ఇపుడు దేశంలో మహామంత్రం

### బిజెపి నేతల సంబురాల సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 23:** దేశవ్యాప్తంగా ఇపుడు మహామంత్రంగా ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహారాష్ట్రలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆనందోత్సాహాల సభకు మోడీ హాజరయ్యారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సభలోమోడీ మాట్లాడుతూ మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలన,నిజమైనసామాజిక న్యాయమే >>2



## మహాయుతికే మళ్లీ 'మహా' పట్టం

### మూడింట రెండు వంతుల మెజారిటీతో ఎన్డీయే కూటమి మహా ప్రభంజనం

### బిజెపికి అత్యధికంగా 132 సీట్లు, రెండు, మూడు స్థానాల్లో షిండే శివసేన, అజిత్ ఎన్సీపి.. కాంగ్రెస్ 10 సీట్లకే పరిమితం

| మహారాష్ట్ర | 288 |
|---|---|
| మహాయుతి | 235 |
| మహావికాస్ అఘాడి | 49 |
| ఇతరులు | 4 |

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో అందరి ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అనుగుణంగానే మహాయుతి హవా చాటిచెప్పింది. కూటమిలోని అన్ని పార్టీలకంటే బిజెపిఅత్యధిక స్థానాలు గెలిచింది.మొత్తం 288 స్థానాలకుగాను మహారాష్ట్రలో బిజెపి ఆద్వర్యంలోని >>2



## గిరిజన కోట సోరెన్‌దే

### 56 స్థానాలతో మెజార్టీ మార్కు దాటిన జెఎంఎం కూటమి.. బిజెపి 24 సీట్లకే పరిమితం

### ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారు చేసిన ఫలితాలు

**రాంచి, నవంబరు 23:** గిరిజన కోటలో మళ్లీ జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత జయకేతనం ఎగురవేసారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్న జార్ఖండ్ రాష్ట్రంలో రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో జెఎంఎం కూటమి 56 స్థానాల్లో గెలిచి మ్యాజిక్‌మార్కునుసైతం దాటేసింది. బిజెపి కేవలం 24 స్థానాలకే పరిమితం కాగా ఇతరులు ఒక్కస్థానంలో మాత్రమే గెలిచారు. ఎన్నికలకుముందు ఈడీకేసులతో అరెస్టు అయి తర్వాత బెయిల్‌పై వచ్చి మళ్లీ సీఎం పగ్గాలుచేపట్టిన జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ రాష్ట్రంపై తన పట్టును మరోసారి నిరూపించారు. ఈడీ కేసులు అరెస్టులు తిరుగుబాట్లు, ప్రత్యర్థుల వ్యూహాలు వంటి అనేక సవాళ్లు ఎదుర్కొన్న జెఎంఎం ఎగ్జిట్‌పోల్ అంచనాలను తల్లకిందులుచేసూనత సూపర్‌హిట్‌కొట్టింది. హేమంత్, కల్పనాల జోడీ అనూహ్య విజయం సాధించింది. భాగస్వామ్య ప్రధాన పార్టీ కాంగ్రెస్ ఆశించిన మద్దతు ఇవ్వకున్నా సంక్షేమపథకాలు, ఆదివాసి సెంటిమెంట్‌పైనే విశ్వాసం పెంచుకున్న సోరెన్‌ప్రభుత్వం అనుకూల ఫలితాలుసాధించింది. హేమంత్‌అరెస్టును రాజకీయ ప్రేరేపితచర్యగా ఆరోపించి విజయం సాధించింది. ఆదివాసి సెంటిమెంట్ తనవైపునకు తిప్పుకోవడంతోపాటు మహిళలకు నెలనెలా వెయ్యిరూపాయలు ఇచ్చే ముఖ్యమంత్రి మైయ్యాసమ్మాన్‌యోజన భారీ లాభం చేకూర్చింది. ఈ మొత్తం 2500కు పెంచుతామని సోరెన్‌ప్రకటించింది. సర్నాను ప్రత్యేక మతంగా గుర్తించాలని కేంద్రానికి లేఖరాయడం కూడా కలిసొచ్చింది. >>2

| జార్ఖండ్ | 81 |
|---|---|
| జెఎంఎం + కాంగ్రెస్ | 56 |
| బిజెపి కూటమి | 24 |
| ఇతరులు | 1 |

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

### • రాష్ట్రాన్ని పేదరిక రహితం చేస్తాం • సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం • కొత్త విజన్‌తో ప్రజలను ముందుకు నడిపిస్తాం • రైతు సంక్షేమమే లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్రప్రదేశ్-2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సిఎం చంద్రబాబు తెలిపారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సిఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితోపాటు అగ్రిటెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. "ఎక్స్" వేదికగా పేదరికం లేని రాష్ట్రం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. డీప్ టెక్, స్వచ్ఛ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సిఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలను దూరదృష్టితో ఆలోచిస్తుంది. ఇప్పటి వరకు 5 సార్లు ఈ విజన్ డాక్యుమెంట్‌పై పారిశ్రామిక వేత్తలు, ప్రజలతో మాట్లాడాం. త్వరలోనే దీన్ని ప్రారంభిస్తాం. 464 మండలాలు, 106 మున్సిపాలిటీలు, 1.18 కోట్ల మంది ప్రజలతోమాట్లాడి, 10,078 సమావేశాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, విద్యార్థులను అందరినీ భాగస్వాములను చేశాం. మొత్తంగా 17 లక్షల మంది విజన్‌కు వారి అభిప్రాయాలు తెలిపారు. అందులో 56 శాతం మంది మహిళలు స్పందించారు. 28 శాతం మంది విద్యార్థులు, యువత, 17 శాతం రైతులు, 5 శాతం సీనియర్ సిటిజన్స్ సూచనలు ఇచ్చారు. దేశంలో ఎన్నో విజన్లు తయారు చేశారు గానీ 17 లక్షల మంది భాగస్వాములు కావడం ఇదేప్రథమం. 10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. దీనిపైనే మన ఆర్థికవ్యవస్థ, భవిష్యత్ ఆధారపడి ఉంది. పేదరిక నిర్మూలన, ఉద్యోగాలు, స్కిల్స్ మానవ వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ, వ్యవసాయంలో టెక్నాలజీ, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, విద్యుత్‌ఇంధనాల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తిని పెంచడం, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్నాలజీ సూత్రాలతో ముందుకెళ్తున్నాం. పేదరిక నిర్మూలనకు ఏంచేయాలో ఆలోచిస్తున్నాం. 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ఈ విజన్ ప్రకారం బాధ్యత తీసుకుంటాం. మానవ వనరుల అభి వృద్ధి జరగాలి. అందరికీ తిండి పెట్టే రైతులు కష్టాల్లో ఉన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం తగ్గిస్తాం. అందరిలో గౌరవంగా ఉండేలా చేస్తాం. టెక్నాలజీ ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్‌లో మన దేశం చేసే వ్యయం 14 శాతంగా ఉంది. భవిష్యత్తులో పెట్రోల్, డీజల్ వాడకం తగ్గుతుంది. ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగం పెరుగుతుంది. మన ఉత్పత్తులకు బ్రాండ్ లేకపోవడం వల్ల అదనపు అదాయం రావడం లేదు. ఏపీలో తయారయ్యే ప్రతి వస్తువుకు బ్రాండ్ తీసుకొస్తాం. డిసెంబరు 1 నుంచి నేను కూడా గేర్ మార్చుతా. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని చరిత్ర సృష్టించాలి. మనం స్వర్ణాంధ్ర 2047 నినాదంతో ముందుకెళ్లాలని అన్నారు. ఎమ్మెల్యేలపై బాధ్యత ఉందని, నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలని తెలిపారు. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారని చంద్రబాబు తెలిపారు.

మాజీ సిఎం జగన్ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు చేయనన్ని తప్పులు చేసారని చంద్రబాబు మండిపడ్డారు. వ్యవస్థలన్నీ పూర్తిగా విధ్వంసం అయ్యాయన్నారు. గతంలోనే విజన్ 2020 అని



తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తుచేశారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికికూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామనిచెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు >>2

## ఘోర ప్రమాదం

## బస్సు, ఆటో ఢీకొని ఏడుగురు దుర్మరణం

### ఆరుగురికి తీవ్ర గాయాలు

### గార్లదిన్నె మండలంలో ఘటన

### మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

**గార్లదిన్నె, నవంబరు 23 ప్రభాతవార్త:** వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలిలో ఇద్దరు మృతి చెందగా హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగా మరో ఇద్దరు, చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసుపల్లె వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లాలోని కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వచ్చారు. పని ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.మృతులు తాతయ్య (55), చిననాగమ్మ (48), రామాంజనమ్మ (48), పెదనాగమ్మ (60), కొండమ్మ, జయరాముడు, చిననాగన్నగా గుర్తించారు. ఘటనాస్థలిని జిల్లా ఎస్పీ, డిఎస్పీ వెంకటేశ్వరులు పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు >>2

## 'సత్యసాయి' సేవా ప్రస్థానం మానవాళికి ఆదర్శం

### గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసలు



వేదికపై మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ పుట్టపర్తి సత్యసాయి మానవీయ సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. శనివారం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్య సాయి సమాధిని దర్శించుకున్నారు. అనంతరం సాయి కుల్వంత్ హాలులో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. తొలుత సత్యసాయి మహా సమాధిని రాష్ట్ర గవర్నర్ సందర్శించి, సాయి కుల్వంత్ హాలులో వైభవోపేతంగా నిర్వహించిన బాబా 99వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు మడకశిర ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవఅని సత్యసాయి ఉద్బోధించారని, మన దేశం బహుళ విశ్వాసాలు గల గొప్ప సాంస్కృతి, సాంప్రదాయాలను కలిగి ఉందన్నారు. మానవాళిని సన్మార్గంలో నడిపించిన ఎందరో ఋషులు, మునులు, సూఫీలు, ఆచార్యులు సాధువులు ఉన్నారని, మన కాలంలో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సుసంపన్నమైన భారతీయ సంస్కృతిని ప్రతిబింభిస్తూ, లక్షలాది మందిని సేవా మార్గంలో చైతన్యపరుస్తూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపిన ఒక అద్భుతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. బాబా ఎప్పుడూ ఆధ్యాత్మికతను బోధించినా, ఏ కొత్త మతాన్ని బోధించలేదని, కానీ మతాల శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహించారన్నారు. సత్యసాయి ప్రేమధారు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయినట్లు తెలిపారని, మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పుపై బాధ్యతాయుతమైన సంస్థగా సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్, సేవా ఆర్గనైజేషన్,'శ్రీ సత్య >>2

## మరాఠా గడ్డపై 'పవన్ తుఫాన్'!

### ప్రచారం చేసిన అన్ని సీట్లలో ఎన్డీయె అభ్యర్థులు గెలుపు

### మహారాష్ట్రలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన డిప్యూటీ సిఎం



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల్లోనూ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సత్తా చాటారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బిజెపి తరుపున 5 నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేశారు. పవన్ ప్రచారం చేసిన ప్రతి నియోజకవర్గంలోనూ బిజెపి విజయం సాధించింది. దీంతో పాటు రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల్లోనూ పవన్ భుజానికెత్తుకున్న సనాతన ధర్మ ప్రచారం ప్రభావం కనిపించింది. దీన్నిబట్టి ఆయన కేవలం తెలుగు ప్రజలకే పరిమితం కాదని తేలిపోయింది. పవన్ కళ్యాణ్ సనాతన వాదిగా యావత్భారతం ఆయన్ను గుండెల్లో పెట్టుకుందని చెప్పాలి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల ప్రభావాన్ని బట్టి నార్త్‌లోనూ పవన్ హవా నడుస్తోందని.. శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా జాతీయ మీడియా ఛానెళ్లల్లో చర్చించడం గమనార్హం. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం వేళ బిజెపి ఏఒక్క అవకాశం వదులుకోలేదు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో ప్రచారం చేయించింది. ఆయన ప్రచారం చేసిన పూణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్ లలో బీజేపీ మహాయుతి అభ్యర్థులు విజయం సాధించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించడంవెనుక పవన్ కల్యాణ్ ప్రభావం ఉన్నట్లు జాతీయ మీడియాలో శనివారం రోజంతా కథనాలు, చర్చలు, విశ్లేషణలు జరిగాయి. పవన్ కల్యాణ్ ప్రచారం చేయడం ద్వారా 70 శాతం కాంగ్రెస్ బలమైన స్థానాలను ఎన్డీఏ ఖాతాలో పడేట్లు చేసారని విశ్లేషకులు చెప్పుకొచ్చారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే దశ ఎన్నికల పోలింగ్ జరుగగా అధికార మహాయుతి కూటమి బీజేపీ, శివసేన, >>2

## రెవెన్యూ, దేవాదాయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరిక

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ, పంచాయతీ, దేవాదాయ శాఖల పరిదిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలతోపాటు బలవంతపు భూసేకరణ ఘటనలపై తనకు చాలా ఫిర్యాదులు అందుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. బాధితులు, సంబంధిత శాఖలనుంచి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ఎక్స్(ట్విటరు)లో ఓ పోస్ట్ చేశారు. తనకు వచ్చిన ఫిర్యాదుల్లో గణనీయమైన సంఖ్యలో కాకినాడతో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చాయని అన్నారు. అన్నిజిల్లాలకలెక్టర్లు, కాకినాడ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరారు. ఈ నివేదికలకు ప్రాధాన్యమిచ్చి కఠినచర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లు, ఎస్పీలను కోరారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలన నాలుగు దశాబ్దాల నాటి ఫ్రేమ్‌వర్క్‌ను సమగ్రంగా మార్చేలా ఉంటుందని పవన్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధం) చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. ఈ కొత్త చట్టంలో కఠినమైన జరిమానాలు, బాధితులకు పరిహారం, ప్రభుత్వ భూములరక్షణ, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు, నివారణ చర్యలు, మెరుగైన భూ రికార్డులు, టైటిల్ వెరిఫికేషన్, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ ఉంటాయని అన్నారు.

## వైఎస్సార్సీకి ఎమ్మెల్సీ వెంకట రమణ రాజీనామా

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీకి మరోషాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు ఆ పార్టీని వీడగా తాజాగా కైకలూరుకు చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవితో పాటు ఆ పార్టీక గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా లేఖను శాసన మండలి చైర్మన్ మోసేనురాజుకు పంపించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగిన జయమంగళ వెంకరమణ, ఎన్నికలకు కొద్దిరోజు ముందు వైకాపాలో చేరారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘోర పరాజయం తర్వాత పార్టీకి ఆయన అంటీ ముట్టనట్లు ఉన్నారు. ఈ క్రమంలో జయమంగళ వెంకటరమణ రాజీనామ చేశారు. గతంలో టిడిపి తరపున జయమంగళ వెంకటరమణ ఎంఎల్ఏగా గెలుపొందారు. ఈ ఏడాది సార్వత్రిన ఎన్నికలకు ముందు ఆయన వైకాంగ్రెస్‌పార్టీలో చేరి ఎంఎల్‌సీగా గెలిచారు.ఇప్పుడా పదవికి రాజీనామా చేసి.సొంత గూడి టిడిపిలో చేరారు.

24-11pg2exHMNWJQE.qxd:24-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:50 AM Page 1





బిజెపి కూటమి విజయానంతరం శనివారం థానేలో విజయకేతనం చూపుతున్న సిఎం ఏక్‌నాథ్ షిండే

# మళ్లీ 'మహా' పట్టం

>> మహాయుతి కూటమి 234 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసే మ్యాజిక్‌మార్కు 145 స్థానాలను దాటేసింది. వాటిలో 132 స్థానాల్లో బిజెపి గెలుపుసాధించింది. షిండే శివసేన 57 స్థానాల్లో గెలిస్తే అజిత్‌పవార్ ఎన్సీపీ 41స్థానాల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటుదిశగా కదిలాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి ఎంవిఎకు అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మరాఠా ప్రజలు ఈసారి ఆదరించలేదు. అదేవిధంగా శివసేన ఠాక్రేకు కూడా మొండిచెయ్యిచూపించారు. ఉద్ధవ్‌ఠాక్రే సేన కేవలం 20 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీకి 16 స్థానాలు మాత్రమే లభించాయి. శరద్‌పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీకి 10స్థానాలు లభించాయి. సమాజ్‌వాదిపార్టీకి రెండు,జనసురాజ్యశక్తిజెఎస్ఎస్ పార్టీకి రెండు, రాష్ట్రీయ యువ స్వాభిమాన్ పార్టీకి ఒకస్థానం చొప్పున లభించాయి. ఇవన్నీ కూడా బిజెపి మహాయుతికి మద్దతు పలికే పార్టీలుగానే గెలిచాయి. అలాగే మజ్లిస్ పార్టీ ఒకస్థానం, సిపిఐ ఒకస్థానం, రాజర్షి షాహువికాస్ అఘాడి ఒకస్థానంలో గెలిస్తే స్వతంత్రులు నాలుగుస్థానాలకే పరిమితం అయ్యారు. మొత్తం 288 స్థానాల్లో బిజెపి కూటమి 234 స్థానాలు సాధించింది. ఇక శివసేన ఠాక్రే అధ్వర్యంలోనిమహా వికాస్ అఘాడి 52 స్థానాలకే పరిమితం అయింది. రాజ్‌ఠాక్రే స్థాపించిన ఎంఎన్ఎస్ ఒక్కస్థానంలో కూడా గెలవలేకపోయింది. స్వతంత్రులు నలుగురు గెలిచారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంవిఎ కూటమికి అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మహారాష్ట్ర ఓటర్లు ఈసారి దేవేంద్రఫడ్నవిస్ అధ్వర్యంలోని మహాయుతికే పట్టం కట్టారు.
అయితే శివసేనను చీల్చి మరోసారి తన పట్టునునిరూపించుకున్న షిండే మెజార్టీస్థానాలు దక్కించుకోగలిగారు. అలాగే అజిత్‌పవార్‌సైతం తాను అనుకున్న లక్ష్యాలు సాధించడంతో ఇపుడు మహారాష్ట్ర సీఎం రేసులో ఈ ముగ్గురునేతలున్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ రానురాను పతనావస్థకు చేరుకుంటున్నది. రాష్ట్రం ఆవిర్భవించినప్పటినుంచి ఇప్పటివరకూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేకపోయింది. శరద్‌పవార్ సాయంతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తూ వచ్చింది. ఇపుడు పవార్ ప్రాభవం కూడా మహారాష్ట్రలోమసకబారుతోంది.

# గిరిజన కోట సోరెన్‌దే

>> సోరెన్ దంపతులిద్దరూ రాష్ట్రంలోసుమారు 200కిపైగా సభల్లో ప్రచారంచేసారు. బంటీ ఔర్ బబ్లీగా పేరుపొందిన వీరి జోడీ రాష్ట్రరాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. 81స్థానాల్లో 43 చోట్లపోటీ చేసిన జెఎంఎం 33 స్థానాల్లో విజయం సాధించింది. 30చోట్ల పోటీచేసిన కాంగ్రెస్ 16 స్థానా లకే పరిమితం అయింది. ఆర్జేడి,సిపిఐఎంఎల్ పార్టీలు అంతగానెగ్గుకు రాలేకపోయాయి. సోరెన్ అరెస్టు తర్వాత బెయిల్‌పై విడుదలయి వచ్చినతర్వాత సీఎంగా ఉన్న చంపయిసోరెన్ రాజీనామాచేయడంతో తీవ్ర అసంతృప్తికి లోనయి బిజెపిలో చేరారు. హేమంత్ వదిన సీతా సోరెన్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం జెఎంఎంకు ఎదురుదెబ్బగా మిగిలింది. ఆదివాసీ ప్రాంతాల్లో చంపయికి ఉన్న ప్రజాదరణ ఆవర్గం ఓట్లను చీలుస్తుందని జెఎంఎం కాంగ్రెస్‌కూటమికి విఘాతం కలుగుతుందని భావించినా ఫలితాలు ప్రతికూలంగా రావడం విశేషం. మొత్తం రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి రాజకీయ అస్థిరతకు కేరాఫ్‌గా నిలిచిన జార్ఖండ్‌లోమరోసారి స్పష్టమైన మెజార్టీసాధించి సుస్థిర పాలన అందించేది మేమే అని జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత ప్రజలకు చాటిచెప్పారు.

# ఏక్‌హైతో సేఫ్‌హై

>> గెలవాయని అబద్ధాలు మోసం ఘోరంగా ఓడిపోయాయన్నారు. మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్‌చేసిందన్న ప్రధానిమోదీ గత 50 ఏళ్లలో ఏపార్టీకానీ ఎన్నికల ముందు ఏర్పాటయిన కూటమిగాని ఇంతటిఘన విజయం సాధించలేదన్నారు. వరుసగామూడోసార్లు బిజెపి అధికారం అందించిన ఆరోరాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిందని తెలిపారు. హర్యానా ఎన్నికల తర్వాత మహారాష్ట్ర నుంచి వచ్చిన అతిపెద్ద సందేశం ఐక్యతేనని పేర్కొన్నారు. ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం అనేదే ఇపుడు దేశానికి మహామంత్రంగా పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాలుగా మారిందని, దాని రిమోట్ కంట్రోల్ దేశం వెలుపల ఉందని విమర్శించారు. అధికారం కోసం దురాశతో కులతత్వం అనే విషాన్ని వ్యాపింపచేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో అస్థిరతను సృష్టించేందుకు యత్నించిన ద్రోహానికి పాల్పడిన కొందరిని ఓటర్లే శిక్షించారని ప్రధాని అన్నారు. దేశానికి ప్రథమ స్థానం ఇవ్వడానికే తప్ప కుర్చీకి ప్రాధాన్యం ఇచ్చే వాళ్లతో ఓటర్లు ఉండరని గుర్తుచేశారు. దేశ ప్రజల ఆకాంక్షలు ఇండియా కూటమికి అర్థం కావట్లేదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం మాత్రమేజలులు ఆమోదనీయమైందని, ప్రపంచంలోని ఏశక్తి 370వ అధికరణం పునరుద్ధరించలేదని వక్కాణించారు. కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోతోందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేని స్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు వక్ఫ్‌బోర్డ్ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.

# అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

>> అప్రతిహతంగా కొనసాగింది. వాయనాడులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆమె తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64 లక్షల మెజార్టీనిసైతం అధిగమించి రికార్డుసాధించారు. వాయనాడు ఉప ఎన్నికల్లో ఎంతో ధృడవిశ్వాసంతోముందుకు దూసుకుపోయారు. తన నానమ్మ ఇందిరాగాంధీ లాగనే అట్టడుగు ప్రజలతో సంభాషిస్తూ వారితో మమేకం అయ్యారు. అందుకే వాయనాడుప్రజలు ఆమెకు అపూర్వ విజయం అందించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థి సత్యన్ మొకేరిపై 4,08,036 ఓట్ల ఆధిక్యంతో ఆమె భారీ విజయం సొంతంచేసుకున్నారు. అతిక్లిష్టమైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంలా వెలుగులు పంచారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యనేతగా నిలిచారు. తల్లిసోనియా సోదరుడు రాహుల్‌తోపాటు పార్టీ దిగ్గజాలకు అండగా నిలిచారు. భారత్‌జోడోయాత్ర, వివిధ రాష్ట్రాల పార్లమెంటు ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పాత్ర కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందనే చెప్పాలి. ఇపుడు ఇక పార్లమెంటులో వాయనాడు ప్రజల గొంతుకనే ఉంటానని ప్రియాంక ప్రకటించారు. తల్లి సోనియా గాంధీతోకలిసి తమిళనాడులోని ఎన్నికల ప్రచారంసందర్భంగా తన రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆనాడు తమిళంలో అందరూ కాంగ్రెస్‌కు ఓటేయండి అంటూ తమిళంలో చెప్పి అందరినీ ఆకర్షించారు.

# 'మహా'ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు హర్షం

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఘనవిజయం దిశగా దూసుకెళ్తున్న మహా యుతి కూటమికి ఆయన శుభాకాం క్షలు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మహా రాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయన ఫోన్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు అపూర్వవిజయం కట్టబెడు తున్నారంటూ శుభాకాంక్షలు చెప్పారు. మహాయుతి కూటమి అధికారంలోకి రావడం ఖాయం కావడంతో చంద్రబాబు శుభాకాం క్షలు తెలిపారు.

# భారీ వర్షసూచన

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ వర్షాలు పొంచి ఉన్నాయి, తాజాగా రాష్ట్రానికి మరోసారి వర్ష సూచన వెలువడింది. తూర్పు హిందూ మహాసము ద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇదిపశ్చిమవాయవ్య దిశగా పయనిస్తూ... దక్షిణ బంగాళా ఖాతంలోకి ప్రవేశించి ఈ నెల 25న వాయు గుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడిం చింది. అనంతరం.. వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు, శ్రీలంక తీరాలకు చేరువగా వెళుతుందని వివరించింది. దీని ప్రభావంతో ఈ నెల 27, 28, 29 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎపిఎస్డీఎంఎ వివరించింది.



శనివారం బాబా మహాసమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# ఘనంగా భగవాన్ సత్యసాయి 99వ జయంతి ఉత్సవాలు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికతను మానవీయత వైపు మళ్లించి.. సామాజిక సేవలతో అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా 99వ జయంతి ఉత్సవాలు సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలులో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు బాబా సమాధిని దర్శించుకున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులతో పుట్టపర్తి వీధులు కిక్కిరిసిపోయాయి. ప్రశాంతి నిలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలుతో పాటు సత్యసాయి విద్యాలయ భవనాలను, ప్రశాంతి నిలయంలోకి వెళ్లే రహదారులను రంగు రంగుల విద్యుత్ దీపాలు, రంగవల్లులతో అందంగా అలంకరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాదళ్ వాలంటీర్లు భక్తులకు వారం రోజులుగా అన్నదానం, ప్రసాద వితరణ మొదలైన సేవలు అందించారు.

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

>>చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు

**సిఎం చంద్రబాబు నేతృత్వంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం**

సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాత్రి చంద్రబాబు తన నివాసంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. అదానీలపై అమెరికా కోర్టులో కేసులు నమోదైన నేపథ్యంలో పార్లమెంటు సమావేశాల్లో టిడిపి వైఖరి ఎలా ఉండాలో వారికి ఆయన సూచనలు చేశారు. జగన్ అవినీతిని, ముడుపుల వ్యవహారాన్ని బలంగా ఎండగట్టాలి. అదే సమయంలో బిజెపి ఇబ్బంది పడకుండా చూడాలి. పార్లమెంటులో తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించండి అని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుపై ముస్లిం వర్గాల మనోభావాలను తాను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వివరించానని, వాళ్లు కూడా తొందరపడే ఉద్దేశంలో లేరనే అనుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. ఒకవేళ బిల్లు పార్లమెంటు ముందుకు వస్తే ఏం చేయాలో అప్పుడు ఆలోచించుకుందామని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో ఎంపీలు సమన్వయం చేసుకుని వెళ్లాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలని ఆయన ఎంపీలకు సూచించారు. కేంద్రం నుంచి నిధుల సాధనలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలను దృష్టిలో ఉంచుకోవాలని.. ప్రతి శాఖ పరిధిలో రాష్ట్రానికి తేగలిగే ప్రాజెక్టులపై అధ్యయనం చేసి పని చేయాలని చెప్పారు.

# ఏడుగురు దుర్మరణం

>>చేస్తున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ వినోద్ కుమార్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం ప్రకటించారు.

**సిఎం చంద్రబాబు విచారం**

ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుం టుందని భరోసా ఇచ్చిన సిఎం ఒక్కో మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 090835
2nd Prize Rs.7000/- 35400
3rd Prize Rs.3500/-
12997 24545 57738 59707 64916
82804 95331 95596 97541 97998
4th Prize Rs.200/-
1229 1346 2995 3144 4861
5809 7557 7583 8094 8303
5th Prize Rs.100/-
0612 0679 0789 3057 4347
5130 5378 9635 9689 9864
6th Prize Rs.50/-
0048 1685 3464 5036 6584 8542
0147 1710 3776 5041 6736 8620
0193 1736 3978 5079 6867 8700
0300 1775 4014 5251 6966 8963
0327 1829 4066 5282 7114 9000
0519 2064 4156 5385 7301 9089
0680 2354 4222 5454 7440 9113
0859 2374 4240 5496 7487 9160
0942 2457 4403 5698 7523 9332
0969 2565 4456 5735 7527 9393
1120 2673 4608 5757 7681 9489
1369 2682 4642 5872 8078 9522
1437 2916 4673 5999 8233 9593
1443 3026 4927 6156 8247 9734
1446 3042 4944 6339 8405 9947
1491 3099 4979 6360 8429
1652 3234 4987 6550 8535

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 705784
2nd Prize Rs.7000/- 33624
3rd Prize Rs.3500/-
05724 13265 14911 19998 29226
42737 45586 68776 69376 86438
4th Prize Rs.200/-
1160 2177 4582 4616 6004
7162 7649 9471 9607 9773
5th Prize Rs.100/-
0526 1560 2735 4236 4499
5896 6193 6473 9534 9860
6th Prize Rs.50/-
0081 1534 3330 4766 6960 8792
0110 1661 3464 4830 6982 8867
0327 1697 3474 5007 7188 8895
0362 1725 3570 5154 7388 8898
0440 1735 3781 5208 7566 9030
0471 1955 3817 5615 7567 9095
0473 2207 3857 5746 7712 9127
0530 2284 4059 5768 7839 9151
0823 2298 4117 5769 7875 9164
0838 2466 4150 5779 7906 9240
0850 2480 4206 5867 7983 9302
1005 2602 4344 5988 8106 9319
1021 2915 4349 6132 8115 9475
1110 2939 4363 6412 8251 9854
1282 3124 4566 6425 8376 9896
1366 3286 4653 6774 8551
1422 3308 4713 6811 8565

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 325992
2nd Prize Rs.7000/- 53345
3rd Prize Rs.3500/-
21745 21770 31355 34983 38166
44480 55891 65204 65368 68926
4th Prize Rs.200/-
0274 3522 3732 5172 5778
6058 8118 8584 8979 9620
5th Prize Rs.100/-
0438 2068 2993 3409 4323
5997 6925 7832 9514 9579
6th Prize Rs.50/-
0046 1710 3483 5664 7037 8518
0125 1800 4001 5722 7053 8613
0196 2146 4041 5737 7125 8620
0215 2221 4130 5777 7170 8772
0253 2409 4147 5839 7221 8809
0288 2520 4486 6167 7260 8917
0519 2561 4616 6240 7383 9144
0587 2620 4686 6303 7738 9179
0589 2683 4850 6429 7831 9250
0592 2954 4889 6437 7864 9332
0691 3148 4924 6544 8066 9575
0815 3243 4974 6578 8223 9621
0876 3279 5028 6626 8306 9748
0888 3297 5082 6688 8414 9822
0931 3306 5283 6869 8430 9998
1086 3329 5417 6953 8492
1255 3461 5613 7006 8506

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 253304
2nd Prize Rs.7000/- 37179
3rd Prize Rs.3500/-
00213 09156 26081 35471 37589
40943 59934 71072 87209 88742
4th Prize Rs.200/-
0317 0759 3124 3474 6016
6507 7623 7826 7955 9691
5th Prize Rs.100/-
0642 1803 2028 3734 4994
5005 5360 7615 9017 9109
6th Prize Rs.50/-
0080 1521 2957 4652 7262 8835
0120 1821 3003 5029 7377 8884
0130 1845 3158 5244 7384 9020
0260 1857 3309 5419 7518 9032
0314 1889 3500 5424 7526 9052
0330 1934 3518 5504 7560 9116
0355 1989 3703 5513 7664 9147
0397 2112 3841 5660 7856 9192
0400 2163 3863 5989 7935 9428
0420 2199 3910 6220 8191 9568
0441 2338 3911 6228 8209 9590
0501 2395 3924 7031 8489 9741
0585 2404 4039 7043 8553 9767
0971 2475 4297 7072 8561 9928
1121 2723 4331 7107 8579 9964
1129 2805 4338 7122 8635
1461 2933 4628 7135 8799

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 962409
2nd Prize Rs.7000/- 17277
3rd Prize Rs.3500/-
05440 06954 09873 31533 39042
40542 49839 55172 56741 85221
4th Prize Rs.200/-
0018 0508 2181 2338 3043
3184 4177 6586 7454 8405
5th Prize Rs.100/-
0524 0730 1214 1232 1419
2564 4527 5610 6067 8685
6th Prize Rs.50/-
0038 2252 4447 5722 6809 8342
0068 2303 4470 5754 6814 8506
0118 2304 4474 5823 6922 8531
0146 2389 4536 5930 6936 8555
0262 2525 4592 5943 6942 8878
0301 2701 4603 5953 6949 9221
0354 2819 4610 6153 7059 9285
0368 2876 4694 6163 7064 9473
0605 2922 4696 6164 7116 9654
0724 3303 4763 6191 7209 9739
0793 3472 4814 6298 7236 9786
1117 3568 4930 6318 7321 9815
1168 3612 4946 6347 7466 9821
1625 3627 5038 6379 7545 9916
1648 3698 5159 6721 7577 9940
2202 4168 5277 6769 7669
2240 4334 5387 6798 7995

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 374351
2nd Prize Rs.7000/- 65264
3rd Prize Rs.3500/-
23211 39528 41358 43056 54630
61389 70741 71142 87055 88010
4th Prize Rs.200/-
2982 2988 4436 5213 6981
7684 7799 8124 8942 9289
5th Prize Rs.100/-
0412 0854 4557 4851 7381
7621 7726 7746 8493 8845
6th Prize Rs.50/-
0279 2210 3807 4968 7012 8076
0280 2529 3868 5039 7043 8081
0329 2616 3873 5116 7223 8094
0431 2653 3879 5380 7330 8098
0472 2707 3971 5475 7555 8329
0534 2809 4000 5496 7620 8336
0538 2817 4096 5587 7685 8726
0760 2836 4104 5963 7751 8899
1243 2860 4130 6023 7844 9252
1359 3046 4132 6472 7850 9256
1610 3069 4361 6669 7853 9585
1685 3152 4439 6674 7899 9611
1816 3179 4542 6781 7920 9659
1856 3189 4634 6800 7974 9923
1894 3394 4698 6908 7975 9945
1969 3395 4780 6944 8048
2139 3703 4788 6999 8063

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 574663
2nd Prize Rs.7000/- 78973
3rd Prize Rs.3500/-
00619 02545 08073 21988 48094
48760 51135 71311 79056 90109
4th Prize Rs.200/-
0054 1450 2397 5331 6208
6418 7473 7671 9529 9891
5th Prize Rs.100/-
0778 0862 1226 1919 2336
2522 4389 5238 6316 6410
6th Prize Rs.50/-
0047 1442 3197 5337 7303 8550
0104 1625 3641 5629 7357 8592
0133 1662 3650 5711 7383 8708
0182 1809 3740 5816 7494 8775
0348 1869 3817 5827 7563 8837
0506 1907 3930 6080 7763 8870
0630 2022 4160 6110 7827 8958
0648 2475 4200 6164 7937 9204
0740 2705 4362 6372 7986 9399
0752 2735 4469 6476 8091 9419
0797 2768 4483 6493 8100 9558
0870 2828 4537 6504 8180 9612
1084 2836 4717 6541 8184 9703
1087 2888 4719 6589 8211 9780
1169 2902 4867 6660 8441 9867
1222 3055 4990 6798 8460
1429 3140 5068 6822 8518

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 738119
2nd Prize Rs.7000/- 92601
3rd Prize Rs.3500/-
01655 02178 12804 15181 20204
23023 29093 31459 36402 48789
4th Prize Rs.200/-
0146 0331 1075 1749 1798
1916 6177 7041 8567 9167
5th Prize Rs.100/-
0475 1119 1811 4036 4179
4474 5135 5798 5906 6800
6th Prize Rs.50/-
0046 1619 3469 5414 6557 8583
0167 1801 3556 5584 6649 8672
0327 1892 3563 5615 6654 8710
0494 1975 3564 5618 6714 8797
0685 2010 3580 5779 7104 9183
0897 2011 3581 5785 7240 9244
0933 2056 3706 5789 7315 9253
0934 2118 3735 5924 7399 9360
1111 2148 3816 6101 7446 9391
1116 2250 4229 6178 7548 9705
1188 2293 4271 6321 7639 9744
1250 2626 4465 6355 7906 9860
1335 2670 4821 6363 8043 9939
1416 2953 5081 6387 8230 9956
1429 3047 5224 6441 8353 9975
1438 3156 5282 6458 8471
1606 3267 5310 6492 8572

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 295247
2nd Prize Rs.7000/- 07205
3rd Prize Rs.3500/-
24491 32013 44132 46092 59766
77334 79425 86290 93115 98690
4th Prize Rs.200/-
0601 2116 2543 4071 4146
5229 5877 7086 8782 9803
5th Prize Rs.100/-
0825 4085 5917 6052 7967
8074 8110 8113 8988 9011
6th Prize Rs.50/-
0062 1715 3220 5351 6718 8370
0346 1726 3291 5374 6769 8407
0394 1850 3679 5529 6839 8547
0414 2040 3798 5639 6871 8820
0680 2118 3936 5738 6910 8892
0728 2126 4002 5785 6987 9140
0752 2260 4044 5837 7210 9145
0902 2289 4078 5854 7214 9189
0911 2300 4165 5866 7279 9245
0948 2340 4436 5882 7292 9370
1093 2594 4488 5949 7325 9395
1270 2652 4853 6064 7340 9411
1278 2681 4905 6225 7410 9560
1447 2832 4913 6265 7417 9923
1521 3051 5058 6315 7432 9980
1576 3081 5142 6425 7521
1594 3177 5332 6528 8149

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 854843
2nd Prize Rs.7000/- 68762
3rd Prize Rs.3500/-
06710 08394 15608 42714 49098
57806 72774 86589 90670 99138
4th Prize Rs.200/-
0142 0877 0943 2847 3699
3918 4649 7016 7270 8294
5th Prize Rs.100/-
0250 1038 1477 2142 2456
3126 7231 7536 8502 8712
6th Prize Rs.50/-
0020 1454 2867 5101 6336 8137
0049 1468 2907 5233 6363 8189
0131 1485 2999 5439 6524 8220
0224 1516 3080 5630 6544 8700
0281 1601 3222 5660 6547 8701
0304 1616 3595 5665 6683 8742
0314 1802 3696 5715 6853 8760
0396 1995 3736 5725 6987 8814
0403 2246 4028 5736 7305 9249
0489 2266 4054 5905 7326 9311
0499 2473 4219 5973 7409 9428
0723 2543 4322 6042 7601 9461
0735 2551 4337 6067 7662 9466
0836 2640 4564 6071 7725 9597
1026 2679 4695 6072 7882 9604
1134 2693 4958 6206 7981
1177 2778 4997 6300 8026

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 742942
2nd Prize Rs.7000/- 86131
3rd Prize Rs.3500/-
18513 29160 29766 31210 42216
53793 64512 75269 86604 97248
4th Prize Rs.200/-
0683 0873 1707 2151 7011
7418 7697 8960 8982 9392
5th Prize Rs.100/-
0247 0867 1460 2029 2938
3001 4178 4467 4542 5320
6th Prize Rs.50/-
0033 1454 2902 4278 5961 8420
0112 1559 2985 4555 6013 8433
0254 1625 3202 4592 6188 8434
0309 1653 3368 4626 6323 8521
0636 1885 3396 4649 6548 8525
0671 1891 3495 4680 6562 8620
0699 2271 3709 4779 6785 8656
0700 2292 3763 4917 7079 8908
0714 2406 3794 4932 7110 8919
0869 2449 3938 4988 7198 9167
1038 2486 4024 5046 7304 9187
1072 2518 4077 5406 7509 9285
1105 2534 4114 5606 7600 9376
1227 2562 4121 5627 7981 9405
1253 2573 4164 5706 8336 9973
1301 2789 4173 5716 8351
1347 2887 4190 5771 8371

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 139225
2nd Prize Rs.7000/- 41359
3rd Prize Rs.3500/-
17502 28333 39970 41999 52449
63221 74549 85298 85679 96409
4th Prize Rs.200/-
0155 1948 2593 3513 3745
3774 5028 6451 8702 9381
5th Prize Rs.100/-
0291 3204 3722 3814 4012
4301 4374 4650 9125 9717
6th Prize Rs.50/-
0087 2691 4071 5916 7154 8608
0158 2769 4141 5967 7210 8622
0464 2857 4147 6079 7233 8732
0580 2898 4305 6112 7249 8788
0993 2997 4315 6141 7330 9136
1249 3115 4380 6183 7451 9201
1380 3241 4383 6358 7480 9278
1704 3269 4993 6422 7501 9353
1789 3304 5021 6428 7513 9487
1896 3377 5051 6430 7581 9490
1927 3408 5071 6554 7589 9581
1961 3619 5263 6567 7633 9606
2205 3698 5308 6595 7996 9780
2234 3770 5464 6607 8157 9841
2307 3812 5619 6609 8184 9888
2508 3916 5793 6806 8342
2572 4019 5822 7131 8448

# మరాఠా గడ్డపై 'పవన్ తుఫాన్'!

>> ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) మధ్యాహ్నానికే మ్యాజిక్ ఫిగర్ దాటి 215 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (లీజుతి) కాంగ్రెస్, శివసేన(గేతీగి), విదిశ (శరద్ పవార్ వర్గం) కేవలం 58 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచి.. సాయంత్రానికి తుది ఫలితాల వెల్లడిలో ఎన్డీఏ కూటమి 224 స్థానాలతో అధికార పగ్గాలు చేజిక్కించుకుంది. కాగా 2019 ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు 105 విజయం సాధించగా ఇప్పుడు 2024లో ఆ సంఖ్య 224కి చేరింది. ఇది ఖచ్చితంగా పవన్ కల్యాణ్ ప్రభావం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సనాతనవాదిగా పవన్ అందరివాడని నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి విజయం తరువాత ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్కసారిగా సనాతన ధర్మాన్ని భుజానికెత్తుకున్నారు. సనాతనవాదిగా పవన్ కళ్యాణ్ తన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కూడా అవే అంశాలు వల్లెవేశారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు ఏం మాట్లాడాలనేది ఎవరూ సూచన చేయకుండానే.. ఆయన దేశంలోని పలు కీలక అంశాల్ని తన ఎన్నికల ప్రచారంలో వాడారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, సనాతన ధర్మం, అయోధ్య రామాలయం వంటి అంశాల్ని బీజేపీ నేతలు ప్రస్తావించకున్నా.. వాళ్ళకు మించి పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు. పవన్ కళ్యాణ్ తన ప్రచారంలో ప్రధానంగా మహారాష్ట్ర గడ్డ ఛత్రపతి శివాజీ నేలగా అభివర్ణించారు. మరాఠా ప్రజల భవిష్యత్ కావాలంటే బీజేపీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తనకు బాలా సాహెబ్ థాక్రే పైన ఉన్న అభిమానం చాటుకున్నారు. శివసేన, జనసేన మధ్య సారూప్యత వివరించారు. పోలీసులు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు తామేంటో చూపిస్తామని హైదరాబాద్‌లో కొందరు నేతలు అంటున్నారని ఎంఐఎం నేతలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అలాంటి ప్రభుత్వాలు వద్దని తెలిపారు. ఈ ఎన్నికల్లో విడిపోయి బలహీనపడదామా.. కలిసి బలంగా నిలబడదామా అని ప్రశ్నించారు. విడిపోయి హిందువుల అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టేద్దామా.. కలిసి బంగారు భవిష్యత్తు నిర్మించుకుందామా అంటూ పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఎన్నికల వాతావరణంలో సర్వత్రా చర్చకు తెరలేపాయి. మోదీ అన్నట్లుగా సూపర్ ఆంధీ పవన్ ప్రధానమంత్రి మోదీ అన్నట్లుగానే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూపర్ తుఫాన్ ప్రభంజనం మహారాష్ట్రలోనూ పనిచేసింది. ఈక్రమంలో పవన్ కళ్యాణ్ , మోదీ ఒకే ఎజెండాతో ముందుకెళ్లాల్సిన పరిస్థితుల్లో ఎన్డీఏ కూటమికి బ్రాండ్ అంబాసిడర్ లభించినట్టేనని..ఏపీ, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ పవన్ కళ్యాణ్‌ను కీలకస్థానంలో నిలబెడతారని జాతీతస్థాయిలో విశ్లేషకులు చర్చిస్తున్నారు.

# మానవాళికి ఆదర్శం

>>సాయి ప్రేమ తరు' పేరుతో చెట్ల పెంపకం ద్వారా సాయి భక్తులందరూ 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడానికి మరియు పెంచడానికి కట్టుబడి ఉన్నారని, రాబోయే రెండు సంవత్సరాలలో ఈ కార్యక్రమం అంతా విజయవంతం కావాలనికోరుకుంటున్నానన్నారు. సుమారు 44,000 పాఠశాలల్లో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారం సమృద్ధిగా ఉండే రాగి మాల్ట్‌ను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో ట్రస్ట్ భాగస్వామ్యం గురించి ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా భగవాన్ సత్యసాయి బాబా మార్గదర్శకత్వంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపట్టిన విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు ఇతర ఉచిత సేవలను ప్రపంచ వ్యాప్తంగా బాబా తన దూరదృష్టితో చేపట్టారని, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని దీర్ఘకాలిక కరువు పీడిత ప్రాంతాలలో కూడా ఏడాది పొడవునా వేలాది గ్రామాలకు ఉచిత తాగునీరు అందేలా చూశారు. 1600 గ్రామాలకు సురక్షితమైన తాగునీటిని అందించడం వల్ల మూడు మిలియన్ల జనాభాకు దాదాపు రూ. 550 కోట్లు. తమిళనాడు రాష్ట్రంలో, ట్రస్ట్ ద్వారా తెలుగు గంగ కాలువ ఆధునీకీకరణ రూ. 250 కోట్లతో చెన్నై నగరానికి తాగునీరు అందేలా చేసిందన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఒడిశా రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాల పునరావాసం కోసం 1000 ఇళ్లను కూడా నిర్మించిందని, ట్రస్ట్ అనేక విపత్తు సహాయక చర్యలను కూడా చేపట్టిందన్నారు. సత్యసాయి మిత్ర సోలార్ పవర్ ప్రాజెక్ట్ 6100 కెడబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్, సత్యసాయి అనుబంధ సంస్థల యొక్క విద్యుత్ అవసరాలను తీర్చడానికి భారతదేశంలో ఒక ఎన్‌జిఓ ద్వారా అటువంటి అతిపెద్ద ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరిగిందన్నారు. సత్యసాయి బాబా స్థాపించిన శ్రీ సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ 120 కంటే ఎక్కువ దేశాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని, "శ్రీ సత్యసాయి జిల్లా పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా భగవాన్ సత్యసాయి యొక్క గొప్ప కృషికి స్పష్టమైన గుర్తింపని,భగవాన్ సత్యసాయిబాబా జన్మ శతజయంతి ఉత్సవాలు ఏడాది పొడవునా ప్రారంభం కావడం మన జీవితంలో ఒక అరుదైన సందర్భమన్నారు. నవంబరు 2025 వరకు జరిగే గొప్ప ఉత్సవాలు విజయవంతం కావాలని బాబా భక్తులందరితో ప్రార్థిస్తున్నానన్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ 1990 చివరిలో తాను సత్య సాయి బాబా ఆశీస్సులు కోరుతూ ప్రశాంతి నిలయానికి వచ్చిన ఏకైక పర్యటనను గుర్తు చేసుకున్నారు. భగవాన్ సేవా సాధనా విధానాన్ని స్పృశిస్తూ, మంత్రి సత్య సాయి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి నాగానంద్, నిమిస్ పాండ్యా, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
నవమి రా.10.20
పుబ్బ రా.10.16
వర్జ్యం : లేదు
దు.సా.4.05-4.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. సహనానికి పరీక్షలు.

**వృషభం:** క్రయ విక్రయాలను సాగిస్తారు. స్థిరాస్తులను కొనుగోలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**మిథునం:** సోదర వర్గం వలన లబ్ధి పొందుతారు. ఎక్కువగా ఇతరుల నుండి సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం తీసుకోవడం రెండూ అనుకూలంగా పరిణమించవు. పనులు నిదానంగా పూర్తి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కన్య :** పనులలో పురోగతి ప్రయత్న కార్యసిద్ధి లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఋణబాధలు చాలా వరకు తీరుతాయి.

**వృశ్చికం:** కొత్త బాంధవ్యాలు ఏర్పడతాయి. శత్రువులు ప్రయోజనాలను ఆశించి మీతో తాత్కాలికంగా రాజీయత్నాలను సాగిస్తారు.

**ధనుస్సు:** వ్యాపారస్తులకు రొటేషన్లు బాగుంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి సహాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మీనం :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

24-11Pg3exHMNWJQE.qxd:24-11Pg3exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



## చంద్రబాబు పై రాళ్ల దాడి కేసు

### పోలీసుల అదుపులో ముగ్గురు

**విజయవాడ నవంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు పై ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన రాళ్ల దాడి కేసులో పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. 2022 నవంబర్ 5న చంద్రబాబు నందిగామలో పర్యటించారు. వాహనంపూ అభివాదం చేస్తూ చంద్రబాబు వస్తుండగా వీధి లైట్లు ఆర్పివేసి రాళ్ల దాడి చేశారు. స్థానిక రైతు బజార్ వద్ద చందర్లపాడు రోడ్డులో ఈ ఘటన జరిగింది. ఇందులో చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదనరావుకు గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదైనా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా పోలీసులు ఈ కేసులో పురోగతి సాధించారు. నందిగామకు చెందిన సజ్జన్ రావు, బెజవాడ కార్తీక్ పరిమి కిశోర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## నేటి నుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

**- ఎఎల్‌పి ఖాళీలు 1,863**
**- హాజరయ్యే అభ్యర్థులు 1,69,818**

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో ఖాళీగా ఉన్న రైల్వే ఏఎల్‌పి(సహాయ లోకో పైలట్) పోస్టుల భర్తీకి వ్రాత పరీక్షలు నిర్వహించేందుకు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు అన్ని ఏరా ్పట్లు పూర్తి చేసింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 1,863 పోస్టులు ఖాళీలు ఉండగా 1,69,818మంది అభ్యర్థులు వ్రాత పరీక్షలకు అర్హత పొందారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 27కేంద్రాలలో ఈ నెల 25నుంచి 29వ తేదీ వరకు రోజుకు మూడు షిఫ్టులలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఇప్పటికే మహారాష్ట్ర,కర్ణాటక,తెలంగాణ,ఏపి రాష్ట్రాలలో ఆర్ఆర్‌బి పరీక్షలు జరిగే కేంద్రాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే.

### ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతలు విరాళం

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబును కలసి దాతలు చెక్కులు అందించారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, సభ్యులు కలిసి రూ.75 లక్షలు, ఏపీ హోటల్స్ అసోసియేషన్ సభ్యులు రూ.25 లక్షలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.సీఎంకు చెక్కు అందిస్తున్న నరెడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, జనరల్ సెక్రటరీ సీతారామయ్య, కోశాధికారి చావా రమేష్ బాబు, పట్టాభిరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తిరుపతిలోనే 'సిబిఐ సిట్' అధికారులు కూపీ

### కార్యాలయంలో ఫైళ్లు పరిశీలన ముఖ్యసమాచారం సేకరణ

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి పవిత్రమైన లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలతో నియామకమైన సిబిఐ సిట్ అధికారులు తిరుపతికి చేరారు. శనివారం ఉదయం సిబిఐసిట్‌కోసం కేటాయించిన తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్ లో ఉన్న కార్యాలయంలోనే నలుగురు డిఎస్పీల బృందం పలు అంశాలపై కూపీ లాగింది. ఇదివరకు కల్తీనెయ్యి వివాదం, బాగోతంపై రాష్ట్రప్రభుత్వ సిట్ విచారణ, తిరుమల లడ్డూపోటు అధికారులు, మార్కెటింగ్ విభాగం అధికారులు ఇచ్చిన సమాచారం. టిటిడి మార్కెటింగ్ ప్రొక్యూర్‌మెంట్ జిఎం మురళీకృష్ణ ఈస్టు పోలీసులకుచేసిన ఫిర్యాదు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు. తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు గతంలో సిట్ బృందంలో సభ్యుడు కావడంతో ఆయన వద్ద కొంత సమాచారం ఉంది. అయినా సిబిఐ సిట్ అధికారుల బృందం పూర్తిస్థాయిలో ఏర్పాటు కావలసి ఉండటంతో శనివారం కేవలం అవగాహన కలిగించుకునే పనిలో ఉన్నారు. కల్తీనెయ్యి వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీనెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు మూడు నెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచికరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి ,నాసిరకం ముడి సరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవబ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. దీనిపై ఆవు నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేప నూనెతో బాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియజేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యాప్తంగానేగాక ప్రపంచంలోని హిందు భక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యి కల్తీ విషయం భక్తుల్లోనూ సంచలనంగా మారింది. భక్తుల విశ్వాసాలతో ముడిపడిన అంశం కావడంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా దర్యాప్తుచేయాలని ఆదేశించింది. సిబిఐ సిట్‌ఏర్పాటులోని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టి, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేకుమార్ ఉన్నారు. అయితే శనివారం వరకు నలుగురు డిఎస్పీలు మాత్రమే తిరుపతికి చేరారు. సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ప్రత్యేక కార్యాలయంలో లడ్డూల తయారీ, కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి కొనుగోలుకమిటీలో సభ్యులు సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా పరిశీలిస్తున్నారు. తమిళనాడులోని ఏఆర్ ఫుడ్స్ డైరీని తనిఖీ చేయనున్నారు.

## తిరుమల సమాచారం

### ఆధ్యాత్మికభావం నింపిన శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చన

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణ, ఆధ్యాత్మిక భావన ప్రజలకు ఎంతో అవసరమని, మానసిక దృఢత్వం కూడా ముఖ్యమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. భక్తితో కూడిన అఖండ పారాయణాలు, సహస్రగళార్చన వంటి సామూహిక పారాయణం వల్ల మానవులకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. కలియుగవైకుంఠం తిరుమలలో ఆస్థానమండపం వేదికగా శ్రీమన్నారాయణభక్తబృందం ఆధ్వర్యంలో తెలుగురాష్ట్రాల్లోనే తొలిసారిగా శ్రీమన్నారాయణీయం సహస్రగళార్చన నిర్వహించారు. గళార్చనతో సప్తగిరులు పులకించాయి. శనివారం ఉదయం 10.30గంటలకు మొదలైన ఈ కార్యక్రమం సాయంత్రం 6గంటలవరకు నిరాటంకంగా కొనసాగింది. 1,036 శ్లోకాలతో ఉన్న శ్రీమన్నారాయణీయం కేరళ రాష్ట్రంలో సుప్రభాత పారాయణంగా ప్రాచుర్యంలోఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తున్న భక్తులు అనేకమంది ఉన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో తెలుగురాష్ట్రాల్లోనే తొలిసారిగా ఈ పారాయణం ఏర్పాటు చేశారు. సుమారు 1,200మందికి పైగా సాధకులు స్తోత్రసమర్పణ చేశారు. అగ్రేపశ్యామి, సాంద్రాయనం బృందాలు గత రెండేళ్ళుగా పారాయణంపై సాధకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చాయి. శ్రీమన్నారాయణీయ పారాయణం అభ్యసించిన వారంతా తిరుమలక్షేత్రంలో గళార్చనలో పాల్గొని నృసింహ భజన, హనుమాన్‌ఛాలీసా,జయజనార్థన భజన గోవిందనామాలు ,రాధేభజన ,పంచరత్నస్తోత్రాలను పారాయణం చేశారు.ఈ కార్యక్రమానికి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చనలో పాల్గొనడం ఎంతో అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సాధారణమైన విషయం కాదని, ఇందుకు కృషి చేసిన అరుణ, టిటిడి డిఇ చంద్రశేఖర్‌లను ఆయన అభినందించారు.



### టిటిడి పథకాలకు రూ.2.02కోట్లు విరాళం

**తిరుమల,నవంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం విద్యవైద్య రంగాల్లో విశేషసేవలకు అవసరమైన పథకాలను నిర్వహిస్తోంది. ఈ పథకాలకు దాతలు విరాళాలను అందిస్తున్నారు. శనివారం ఉదయం చెన్నైకు చెందిన వర్ధమాన్‌జైన్ టిటిడి ఎస్వీ అన్నప్రసాదంకు 1.01కోట్లు, ప్రాణదానట్రస్ట్‌కు 1.01కోట్లు రూపాయలు డిడిలను విరాళాల రూపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి పాల్గొన్నారు.



### శ్రీవారి ఆశీస్సులతో ఆనందం: సినీ నిర్మాత

**తిరుమల,నవంబర్ 23ప్రభాత వార ప్రతినిధి:** కలియుగప్రత్య క్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని సినీనిర్మాత, ఆదిత్యరామ్‌గ్రూప్ ఛైర్మన్ ఆదిత్యారామ్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



### భగవన్నామస్మరణతోనే ముక్తి

**- వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి**

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రజలు భక్తిభావంతో భగవన్నామస్మరణతోనే మక్తికలుగుతుందని వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి హితవు చేశారు. కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే లోకక్షేమం ఉంటుందని విద్యాశ్రీశతీర్థస్వామి తెలిపారు. శనివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయసాంప్రదాయంగా పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. మహాద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విద్యాశ్రీశతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబచు23,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా ఇస్తామని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పవన్ కళా సమావేశమయ్యారు.మత్స్యకార ప్రతినిధులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రవన్ కళ్యాణ్ పలు అంశాలపై సమీక్షించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొంటూనే పారిశ్రామిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ క్రమంలో మత్స్యకారుల జీవనోపాధులకు ఇబ్బందులకు లేకుండా చూస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. సముద్ర తీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేసి, నిర్దేశిత ప్రాంతంలోనే వాటిని వదిలేలా చూడటం ద్వారా మత్స్య సంపదకు విఘాతం కలగకుండా చర్యలు చేపడతామన్నారు. శుక్రవారం సాయంత్రం . మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చమురు సంస్థలు సహజ వాయు నిక్షేపాల కోసం సాగిస్తున్న తవ్వకాల మూలంగా చేపల వేటకు ఇబ్బందులు వస్తున్నాయని, మత్స్య సంపద దెబ్బ తింటుందనీ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిహారం ఇచ్చారని... మరికొన్ని చోట్ల ఇవ్వలేదని ఉప ముఖ్య మంత్రివర్యుల దృష్టికి తీసుకు వచ్చారు. మత్స్యకారులకు గత ప్రభు త్వంలో సబ్సిడీలు కూడా సక్రమంగా అందలేదని తెలి పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మత్స్య కార ప్రతినిధులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేస్తుం దన్నారు. చమురు కం పెనీలు నుంచి ప్రభావిత ప్రాంతాలు అన్నింటా పరిహారం అందేలా చూస్తామని, అధికారులతో సమీక్ష చేపడతామని తెలిపారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని ఓషనోగ్రఫీ ప్రొఫెసర్లు, మత్స్యశాస్త్ర నిపుణులు, సంబంధిత అధికారులతో అధ్యయనం చేయించడంతోపాటు, ఫిషరీష్, ఇండస్ట్రీస్, పీసీబీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ శ్రీ బొమ్మిడి నాయకర్, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, దాట్ల బుచ్చిబాబు, పంతం నానాజీ, ఎమ్మెల్సీ పిడుగు హరిప్ర సాద్, మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు



ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులులతో పవన్ కళ్యాణ్

## కోటి మొక్కలు పెంపకం లక్ష్యం : అనుమతులు లేని క్వారీలపై ప్రత్యేక దృష్టి : సిసిఎఫ్ఒ బి.బి.ఎన్.మూర్తి



చెరుకుంపాలెంలో టేకుప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న సిసిఎఫ్ఓ

**రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త** కోటి మొక్కలు పెంపక లక్ష్యంగా పనులు జరుగుతున్నట్లు రాజమండ్రి (సర్కిల్) సిసిఎఫ్ఓ బి.బి. ఎన్.మూర్తి అన్నారు. శనివారం రాజ వొమ్మంగి అటవీశాఖ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ ఎనిమిది జిల్లాలపరిధిలో 35 అటవీ నర్సరీలు ఉన్నాయన్నారు. ఈఏడాది అన్ని ప్రభుత్వ సంస్థలు,రైతులకు కలిపి కోటి మొక్కలను అందించి పర్యావరణ అభివృద్ధికికృషి చేస్తున్నామన్నారు. అటవీశాఖ అనుమతులు లేకుండా కొనసాగుతున్న మూడు క్వారీలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఐదు క్వారీలు అనుమతులతో కొనసాగుతున్నాయని అన్నారు. 8జిల్లాలు పరిధిలో 21 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న అడవుల సంరక్షణకు సిబ్బంది కొరత వెంటాడు తోందన్నారు. 400 మంది ఫ్రంట్‌లైన్ వర్కర్ల భర్తీపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికను పంపామన్నారు. 350 హెక్టార్లలో అడవుల అభివృద్ధికి వనాలు పెంచుతున్నట్లుఆయన వివరించారు. అడవుల్లో భూసార పరిరక్షణకు చెక్‌డ్యామ్‌లు, నీటిగుంటలు వంటి పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు బారిన అడవులు గురికాకుండా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసామన్నారు. మండలంలో జరుగుతున్న 516 ఈజాతీయ రహదారి పనుల్లో అడవులకు ప్రత్యామ్నాయ అడవులను ఇవ్వని కారణంగా పనులు ఆగాయన్నారు. చెరుకుంపాలెం టేకు ప్లాంటేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో రంప చోడవరం డిఎఫ్ఓ రవీంద్రధామా, సబ్‌డిఎఫ్ఏ జె.వి.సుబ్బారెడ్డి, రాజవొమ్మంగి రేంజర్ జి.ఉషారాణి, అడ్డతీగల రేంజర్ షెహన్‌షా, సెక్షన్ ఆపీసర్లు రాము, సుబ్బయ్యమ్మ, అర్జున్, మధు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### వలస కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా - కూలీ మృతి.. 8 మందికి గాయాలు

**కోవూరు,(నెల్లూరు )నవంబం23 ప్రభాతవార్త :** సుదూర తీర ప్రాంతాల నుంచి పొట్ట కూటి కోసం బెంగాల్ నుంచి వచ్చిన వలస కూలీల్లో ఉపాధి కోసం వెళ్తూ అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఉత్తరప్రదేశ్‌లో పిలివి ప్రాంతానికి చెందిన సుసిన్ సర్దార్ (30) మృతిచెందగా.. ఆ ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 18 మంది కూలీల్లో మరో 8 మందికి గాయాలయ్యాయి. ఈ మేరకు ప్రమాద సంఘటనను తెలుసుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, కాన్పూర్, వెస్ట్ బెంగాల్, తదితర ప్రాంతాల నుంచి వలస కూలీలు కోవూరు ప్రాంతంలో వరినాట్లు వేసేందుకు వచ్చారు. ఈ ప్రాంతంలో ఓ రైతుకు చెందిన పొలంలో వరి నాట్లు వేసేందుకు శనివారం ఉదయం 18 కూలీలతో ట్రాక్టర్ కోవూరు నుంచి కొత్తూరు వైపుకు బయలుదేరింది. ఈ నేపథ్యంలో రహదారి టర్నింగ్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే ఉన్న కాలువలో ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో సుసిన్ సర్దార్ అక్కడికక్కడే మరణించగా.. ఉత్తరామ్ , తపస్‌డాలీ, రబియా, నారాయణ మెండల్, విక్రమ్ మెండల్, ఆసీ మెండల్, గురుదాస్, నేపాల్, దీపాంకర్‌లకు గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఉత్తరప్రదేశ్‌కు తరలించేందుకు ఏర్పాటు చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రదాయాలకు పెద్దపీట -30న స్వర్ణముఖి హారతుల సంబరాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాతన సంప్రదాయ పద్ధతులకు యువకులైన ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇఒ బాపిరెడ్డి సంస్కరణలతో పలు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక చింతన ధార్మికతకు పెద్ద పీట వేస్తున్నారు. దళారులకు చెక్ పెడుతూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కోరుకుంటున్న పరిపాలనలో మార్పులు చేర్పులకు శ్రీకారం చుడుతున్నారు.ఈ నెల 30న కార్తీక 'మాస శివరాత్రి' సందర్భంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆచార వ్యవహారాలకు సంబంధించి ఇఒ బాపిరెడ్డి స్థానికంగా అనుభవం ఉన్న డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఒ లోకేష్‌రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనంలతోచర్చించుకుంటూ నదీ హారతులకు ఏర్పాట్లు చేపట్టారు. పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని సన్నిధిలో ఎన్నో పురాతన సంప్రదాయాలక స్వస్తి చెప్పారని అందులో పూర్వ విజయయాత్రంలో భాగంగా రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు విచే ్చసినపుడు ఇక్కడి స్వర్ణముఖి నదిలో 'కార్తీక మాసంలో గంగమ్మ తల్లికి హారతులిచ్చారని' ప్రస్తుతం ఆ మహోన్నత కార్యక్రమాల్ని చేపట్టారు. ఇదో మహా ఉత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్వర్ణముఖి నదికి నీళ్ళు కూడా వస్తున్నాయి. ఈ నెల 30న స్వర్ణముఖి నదిలో నిర్వహించే 'హారతులకు' సంబంధించిన ఏర్పాట్లను పనులకు సంబందించి ఆలయ ఇఒ బాపిరెడ్డి ఆలయ అర్చకుతోనూ,అధికారులతో సమీక్షించారు. నదిలోకి దిగే మెట్లు ఏర్పాటు ను ఆయనే స్వయంగా పరిశీలించారు. అలాగే నదిలో శుభ్రం చేయటం వల్ల అక్కడక్కడా ముళ్ళ కంపలుండటంతో వాటిని తొలగించాలని ఆదేశించారు.

## ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా సంస్కరణలు

### ఆలయ పరిసరాల్లో పలు మార్పులు చేర్పులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** పురాణ ప్రసిద్ది చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. అలాంటి దివ్యక్షేత్రానికి వచ్చిన వారు 'ఇదేమి వ్యాపార రంగంగా ఉంది అనే భావం' లేకుండా ఆధ్యాత్మిక వాతావరణం కల్పించటమే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతున్నామని ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి వివరించారు.శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన వారు ఆధ్యాత్మిక చింతనతో తన్మయత్వం పొందేలా పరిసరాలను తీర్చి దిద్దటమే లక్ష్యంగా పరిసరాలను మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇవో వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన వారు మళ్ళీ మళ్ళీ వచ్చే విధంగా దళారి వ్యవస్త లేకుండా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఒ తెలిపారు.

**ఆక్రమణల తొలగింపుతో శ్రీకారం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి గతంలో మాస్టర్‌ప్లాన్ కోసం రూ.వంద కోట్లు వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే ఆల యానికి చుట్టు ఉన్న నివా సాలను కొనుగోలు చేసామని అయితే సన్నిధి వీధిలో కొందరు వ్యాపారులు రోడ్డును కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆలయ వాతావర ణానికి విఘాతం కల్పిస్తున్నారు. ఈ వాతావరణంలో మార్పు తీసుకురావటానికి మొదటి దశగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. జలవినాయక ఆలయం వరకు 56 అడుగుల రోడ్డు,మధ్యలో డివైడర్లు అందమైన లైటింగ్ ఉందన్నారు. అక్కడ నుంచి లోబావి వరకు ఆలయ 4వ గేటు వద్ద దుకాణ దారులు రోడ్డు మీదకు విస్తరించి వ్యాపార రంగంగా మారిందన్నారు.అందుకే మొదటి దశగా ఆక్రమణలను తొలగించామన్నారు. ఇక్కడ కనీసం 40 అడుగుల రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించామన్నారు. ప్రస్తుతం తొలగించిన రోడ్డు హద్దుల్లో ఇనుప రాడ్‌లు నాటుతున్నట్లు ఇఒ వివరించారు.

**నాల్గవ గేట్ నుంచి వాహనాలే రాకుండా చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే విఐపిల వాహనాలు కూడా నాల్గవ గేట్ నుంచి లోపలకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు.

pnb Housing
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్ www.pnbhousing.com
శాఖా కార్యాలయం : సవితా ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్డు, ఎలైట్ సోఫా షోరూమ్ పైన, విశాఖపట్నం-530003
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
HOU/VSKP/1221/942675 B.O.: విశాఖపట్నం | 06.09.24 | రూ. 37,10,631.62 (04-09-2024 నాటికి) | 18.11.24 సింబాలిక్
ప్రదేశము : విశాఖపట్నం, తేదీ: 23-11-2024
సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# సత్యసాయి సేవలు మానవాళికి స్ఫూర్తిదాయకం :మంత్రి సత్య కుమార్ యాదవ్



**పుట్టపర్తి టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త** సత్యసాయి బాబా సేవలు విశ్వ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్య సాయి బాబా తన ఆధ్యాత్మిక ప్రసంగాల ద్వారా ప్రపంచంలో అనేకమంది భక్తులను సంపాదించుకున్నారని, సత్య సాయి స్ఫూర్తితో సేవే మార్గంగా ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, కొన్ని సంవత్సరాల క్రితం భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో ప్రశాంతి నినానికి వచ్చి సత్యసాయి ఆశీస్సులు పొందానన్నారు. సత్య సాయి బాబా తన 24వ ఏటని ప్రశాంతి నిలయాన్ని స్థాపించి 70 ఏళ్ల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా విద్య, వైద్యము, త్రాగునీరు ప్రజలకు అందించారన్నారు. సత్యసాయి సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రేమే లక్ష్యం సేవే మార్గంగా సత్య సాయి బాబా చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్య సాయి సెంటర్ ట్రస్ట్ చేపట్టిన కలప తరువు ప్రాజెక్టులో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్, వయనాడ్‌లో కాంగ్రెస్ గెలుపు విమర్శకులకు గుణపాఠం

## - తిరుపతిలో నేతల సంబరాలు

**తిరుపతి,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్నరోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతుపలికి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కల్పించేదిశగా ఆలోచన చేస్తున్నారని, తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో, వయనాడ్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం నిదర్శనమని తిరుపతిలో ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులేదని విమర్శించే రాజకీయపార్టీల విమర్శకులకు ఈ ఎన్నికల ఫలితాలు గుణపాఠం అన్నారు. వయనాడ్‌లో ప్రజలు రాజీవ్‌గాంధీ కుటుంబానికి మద్దతుగా నిలవడం, గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీని గెలిపించడం, ఇప్పుడు ప్రియాంకగాంధీని గెలిపించి కాంగ్రెస్‌కు ప్రజలు విజయం చేకూర్చిపెట్టారని తిరుపతి సిటీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో తిరుపతిలో ఆ పార్టీ నేతలు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, పిసిసి ప్రధాన కార్యదర్శులు వెంకటనరసింహులు, లోకేష్‌రెడ్డి, సుప్రజ. తలారి గోపి తదితరులు తిరుపతిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద బాణా సంచాల పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్ కాంగ్రెస్‌పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చే తీర్పును, ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.



# మండవల్లిలో దారుణం

## - తల్లి, కుమారుడి దారుణ హత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. తల్లి, కుమారుడిని గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా హత్య చేసి పరారయ్యారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మృతులు మండవల్లి మండలంలోని గన్నవరానికి చెందిన రొయ్యూరు భ్రమరాంబ (60), సురేష్ (21)లు శనివారం వేకువజామున తమ నివాసం వద్ద విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై రామచంద్రరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఏలూరు డీఎస్పి శ్రావణ్‌కుమార్ , సిఐ రవికుమార్‌లు క్లూస్ టీం సహాయంతో పరిశీలన అనంతరం వారు మాట్లాడారు. గురువారం అర్ధరాత్రి మెడపై కత్తితో కోసి దుండగులు అతి కిరాతకంగా హత్య చేసినట్లు గుర్తించామన్నారు. మృతుల కుటుంబ నేపథ్యంలో ఆస్తి తగాదాలే హత్యకు కారణమని అనుమానిస్తున్నట్లు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. పంచనామా అనంతరం మృతదేహాలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంట హత్యలతో గన్నవరం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. పోలీసులు, పోలీస్ జాగిలాలు ఊరంతా కలయతిరిగి క్లూస్ సేకరించినట్లు తెలిపారు.

# రాష్ట్రం నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** శబరిమల వెళ్ళే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ నుంచి మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. శ్రీకాకుళం-కొల్లాం-శ్రీకాకుళం ప్రత్యేక రైళ్లు : శ్రీకాకుళం నుంచి కొల్లాం వెళ్ళే నెంబర్ 08553ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 1 నుంచి 2025జనవరి 26వరకు ప్రతి ఆదివారం ఉదయం 6గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 08554ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 27నుంచి 2025జనవరి 27వరకు సోమవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 4.30గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో పొందూరు, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి,దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్, కొట్టయాం, చెంగనస్సేరి, తిరువళ్ళ, చెంగనూరు, మవెళికర, కణ్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖ-కొల్లాం-విశాఖ ప్రత్యేక రైళ్లు : విశాఖపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబరు 4 నుంచి 2025ఫిబ్రవరి 26వరకు ప్రతి బుధవారం ఉదయం 8.20గంటలకు విశాఖ పట్నం నుంచి బయలుదేరి గురువారం మధ్యాహ్నం 12.55గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 08540ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 5నుంచి ఫిబ్రవరి 27వరకు కొల్లాం నుంచి గురువారాల్లో రాత్రి 7.35గంటలకు బయలుదేరి విశాఖపట్నంకు శుక్రవారం రాత్రి 11.20గంటలకు చేరు కుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, సామర్లకోట,రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తెనాలి,ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ,ఎర్నాకులం, కొట్టయాం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు, మావేళికర, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి నృత్య నీరాజనం:** దుర్గమ్మ వారికి శనివారం విజయవాడలోని నందకుమార్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన నాట్యాచార్యులు కె చైతన్య శిష్యబృందం లాలస, లలన, హేతిక, నాగభవాని, రిషిక, సుదీక్ష, దీక్ష, లిఖిత, తనిష్క, ధన్యశ్రీ, జాను లు మూషికవాహన, అంబాపరాకు, సౌభాగ్యలక్ష్మి, కృష్ణకృష్ణ, అయిగిరి నందిని, రామ రామ, గరుడ గమన, పరమపురుష, అయ్యప్ప కీర్తనలు, అన్నమాచార్య కీర్తన ఇటి ముద్దులాడే వంటి కీర్తనలకు నృత్యరీతులను అద్భుతంగా పలికించిభక్తుల మన్ననలందుకున్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి రు.1,00,116ల విరాళాన్ని ఏలూరుకు చెందిన ఏ వేంకటపతిరావు దంపతులు విరాళంగా శనివారం అందించారు. అలాగే తమిళనాడు లోని తిరుచ్చికి చెందిన రాధ కన్నన్ దంపతులు రు.1లక్ష విరాళంగా అందించారు.

వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# గంజాయిని తరలిస్తున్న నలుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద దేవరపల్లి ఎస్సై వి.సుబ్రహ్మణ్యంకు అందిన ముందస్తు సమాచారం మేరకు శనివారం ఉదయం ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారిపై స్థానిక డైమండ్ జంక్షన్ వద్ద తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే రెండు మోటార్ సైకిళ్ళపై కొవ్వూరు వైపు నుండి నల్లజర్ల వెళుతున్న నలుగురి వ్యక్తుల వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ బి.నాగేశ్వర నాయక్ ఎస్సై వి.సుబ్రహ్మణ్యం దేవరపల్లి సిఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. కేరళ రాష్ట్రానికి చెందిన యువకులు అమల్ కృష్ణ (25), మహ్మద్ సాహుల్ (20), సాహుల్ మోన్ పాడేరు, ఒరిస్సా నుండి కోయంబత్తూర్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపారు.

# జనసేన ఎంపిలతో పవన్ కళ్యాణ్ భేటీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ విధానాలకు అనుగుణంగా పార్లమెంటులో వ్యవహరిస్తూ, రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకుని రావాలన్నారు.ఈ నెల 25వ తేదీ నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన విషయాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టుల ప్రస్తావన తదితర అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంపీలు బాలశౌరి గారు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాలకు అనుగుణంగా పార్లమెంటులో మన వాణి విన్పించాలన్నారు. రాష్ట్రాభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న కృషి.వివిధ సంక్షేమ పథకాలకు నిధులు రాబట్టడం వంటి అంశాలపై పవన్ జనసేన ఎంపీలకు వివరించారు. పవన్‌ను కలుసుకున్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ శ్రీ కె. పట్టాభిరామ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు.తనకు అన్ని విధాలుగా సహకారం అందివ్వాలని కోరారు.నిజాయితీకి నిర్వచనం లాంటి పట్టాబి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్‌గా తన బాధ్యతలను అందరు మెచ్చుకునే దిశలో కృషి చేయాలన్నారు.

రాష్ట్రాన్ని పరిపూర్ణ ప్రజారోగ్యకేంద్రంగా కలిసికట్టుగా అందరం కృషి చెద్దామని పవన్ కల్యాణ్ అన్నారు.పవన్‌ను పట్టాబి ఘనంగా సత్కరించారు.



పవన్ కల్యాణ్‌తో పట్టాబి

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు,

## రూ.861 కోట్లతో పనులు ప్రారంభించాం: మంత్రి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్లకు సరికొత్త రూపు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఇందు కోసం దశల వారీగా రోడ్ల పనులు పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు గ్రామంలో గత ప్రభుత్వంలో నిలిచిపోయిన మంగళగిరి నిడమర్రు విదీతీ రోడ్డుకు సంబంధించిన పనులను నేడు మంత్రి పున: ప్రారంభించారు. అదే సమయంలో అక్కడి రోడ్ల పనులను పరిశీలించిన మంత్రి, అక్కడ పనుల తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు...ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మా యువనేత, సహచర మంత్రి వర్యులు నారా లోకేష్ గారి నియోజకవర్గమైన మంగళగిరి నుంచే విదీతీ రోడ్లు పనులు తిరిగి ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందన్నారు.. గత 5 ఏళ్ల పాలనలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు.. దీంతో నేడు ఆయా వ్యవస్థలను సరిదిద్ది, పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం విదీతీ రోడ్లకు సంబంధించిన నిధులను కూడా పక్కదారి పట్టించడంతో ఆయా రోడ్ల పనులు ఎక్కడికక్కడ అర్థాంతరంగా నిలిచిపోయే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.. దీంతో దిక్కుతోచని స్థితిలో కాంట్రాక్టర్లు కూడా విదీతీ రోడ్ల పనులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి గత ప్రభుత్వంలో దాపురించిందన్నారు..దీంతో నూతనంగా అధికారం చేపట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రోడ్ల నిర్మాణంపై దృష్టిపెట్టడంతో, గ్రామగ్రామాన నేడు రోడ్ల పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ముఖ్యంగా గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో ప్రజలు గుంతలు, గతుకులు రోడ్లతో పడ్డ కష్టాలు నేపథ్యంలో నేడు తొలి దశలో రోడ్ల మరమ్మతులు ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా ఈ ప్రభుత్వం రూ. 861 కోట్లతో ఇప్పటికే పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.. అదే సమయంలో వివిధ కారణాలతో గతంలో నిలిచిపోయిన పలు రోడ్లను కూడా పట్టాలెక్కించేందుకు ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగా గతంలో నిలిచిపోయిన విదీతీ రోడ్లను తిరిగి ప్రారంభించేందుకు ఆయా పనులు చేస్తోన్న కాంట్రాక్టర్లతో స్వయంగా తానే చర్చలు జరపడం జరిగిందన్నారు.. కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో, వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా ఇవ్వడం కారణంగానే నేడు ఆయా కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు.. నేడు జిల్లాలో రూ. 120 కోట్లతో రోడ్ల పనులు సాగుతున్నాయని, మంగళగిరి నియోజకవర్గంలో 51.06 కోట్లతో పనులు సాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రితో పాటు తామంతా రోడ్ల పనులకు సంబంధించి వారం వారం సమీక్షలు నిర్వహిస్తూ, పనులను పర్యవేక్షిస్తున్నామన్నారు.



# రేపు డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు

## ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి డా.గౌరీ లక్ష్మీబాయికి డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం: పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్

**విశాఖపట్నం, నవంబర్ 23:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు ఘనంగా మాన్సాస్ ట్రస్ట్ తో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ , మాన్సాస్ కార్యదర్శి డా.కె.వి.లక్ష్మీపతి రాజు లు తెలిపారు. సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం గల డా.వై.ఎస్.ఆర్.మూర్తి ఆడిటోరియం లో ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి , పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీ బాయి , డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం చేయనున్నట్లు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వారాణసి, శ్రీ కాశీ విశ్వనాథ్ దేవాలయ ట్రస్టీ డా. బ్రిజ్ భూషణ్ ఓఝా, గౌరవ అతిథులుగా పూర్వ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయ మూర్తులు జస్టిస్.డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు,

సభాధ్యక్షులుగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ లు పాల్గొంటారని ఆంధ్ర సారస్వత పరిషత్ మూడవ ప్రపంచ తెలుగు మహా సభల ముఖ్య సంచాలకులు పి.రామచంద్రరాజు, పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజి తెలిపారు.

# రాహుల్ కి రాజ్యాంగమంటే అర్థం కూడా తెలియదు

## - మోడీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారు :మంత్రి సత్య కుమార్ యాదవ్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యాంగం అనే పదానికి రాహుల్ గాంధీకి అర్థం కూడా తెలియదని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారని ఆయన పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బిజెపి మూల సిద్ధాంతమైన అంత్యోదయకు పట్టం కట్టారన్నారు. విశ్వ నాయకుడిగా ఎదిగిన నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల అక్కడి ప్రజలు విశ్వాసం ప్రకటించారన్నారు. మహారాష్ట్రలో వరుసగా మూడోసారి విజయం సాధించడం సంచలనమేనన్నారు. గత లోక్ సభ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని చేసిన అసత్య ప్రచారం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో కొంత ప్రభావం చూపిందన్నారు. రాజ్యాంగం అంటే ఏమిటో అర్థం కూడా తెలియని వ్యక్తి రాహుల్ అని, ప్రియాంబుల్ కూడా ఏనాడు చదవలేదన్నారు. రాజ్యాంగాన్ని అవమానించి నందుకు రాహుల్ గాంధీ జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలోని అనేక పెద్ద రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవు తోందన్నారు. ఐదేళ్ల క్రితం 151 సీట్లతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైందని, ప్రజలు పార్టీ పట్ల నమ్మకాన్ని ప్రదర్శించడంతో అనేక రాష్ట్రాలలో బిజెపి వరుసగా గెలుస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అవినీతికి పాల్పడడంలో సిద్ధహస్తుడనుకున్న జగన్మోహన్ రెడ్డి అమెరికా లాంటి దేశంలో కూడా అవినీతికి పాల్పడవచ్చని రుజువు చేశాడన్నారు. కేంద్రంలో ఉన్న మంత్రి గడ్కరి వల్ల శ్రీ సత్య సాయి జిల్లాలో జాతీయస్థాయి రహదారుల నిర్మాణం జరుగు తోందని, జిల్లాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని ఒక ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద సంఖ్యలో భూములు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల రవాణా సౌకర్యాలు సైతం ఇక్కడ ఉన్నాయన్నారు. పుట్టపర్తి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

# జగన్‌కు అదాని ముడుపుల వ్యవహారంలో సంచలన విషయాలు చెప్పిన బాలినేని

**ఒంగోలు, ప్రభాతవార్త** పెను సంచలనంగా మారిన అదాని ముడుపుల వ్యవహారం అమెరికాలో కేసులు నమోదు కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ అటు తిరిగి ఇటు తిరిగి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడకు చుట్టుకుంటున్న వైనం తెలిసిందే. ఈ మొత్తం ఏపిసోడ్ ఇంధన రంగానికి చెందడంతో పాటు సౌర విద్యుత్ కొనుగోలు, ఒప్పందం చుట్టూనే ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో అప్పట్లో జగన్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందించారు. పలు ఆసక్తికర అంశాలను బయటపెట్టారు. ఇవన్నీ ఇప్పుడు బాంబుల మాదిరి మారాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సెకీతో ఒప్పందం వెనుక జరిగిన కథ తనకు తెలియదని, అప్పట్లో ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ అర్ధరాత్రి ఒంటిగంట వేళ తనను నిద్రలేపి సంతకం చేయాలని చెప్పారన్నారు. అంత పెద్ద ఒప్పందం గురించి తనతో చర్చించకుండా సంతకం చేయమన్నారంటే ఏదో మతలబు ఉందనే తాను సంతకం చేయలేదని అన్నారు. ఒప్పందం వివరాలు పూర్తిగా తెలియకుండా సంతకం ఎలా చేస్తారని తన పీఎస్ అంతకముందే అప్రమత్తం చేశారని చెప్పారు. కాసేపటి తరువాత ఇంధన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ తన అదనపు పీఎస్‌కు ఫోన్ చేసి సంతకం పెట్టకుంటే దస్త్రాన్ని కేబినెట్ సమావేశానికి పంపాలని చెప్పారని, ఆ తరువాత ఆ రోజు ఆ ఒప్పందాన్ని కేబినెట్ ముందు పెట్టి ఆమోదించుకున్నారని బాలినేని తెలిపారు. సెకీ ఒప్పందంపై అంత గూడుపుఠాని ఉందని తనకు తెలియదని వ్యాఖ్యానించారు. శ్రీకాంత్ చెప్పినట్లే కేబినెట్ ముందుకు ఆ ఒప్పంద పత్రాలను తీసుకెళ్లారని, మంత్రి మండలిలో దానిని ఆమోదింపచేసుకున్నారని వివరించారు. ఒప్పందంపై ఎక్కడా తాను ఒక్క సంతకం కూడా చేయలేదన్న బాలినేని అంతా ఒక పెద్ద మంత్రి నడిపించారని ఆయన పేర్కొన్నారు. అడపా దడపా శ్రీకాంత్ వచ్చి సెకీతో ఒప్పందం అని చర్చించే వారని, పూర్తి వివరాలు ఎప్పుడు తనకు చెప్పలేదన్నారు. అలాంటి ఒప్పందం గురించి ప్రభుత్వ పెద్దలు తనకెందుకు చెప్తారని బాలినేని పెదవి విరిచారు. గత ప్రభుత్వం 25 సంవత్సరాల పాటు 1.05, 825 కోట్ల విలువైన 7వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రానికి వచ్చే లాభ నష్టాలు బేరీజు వేయకుండానే స్వలాభం కోసం ఈ ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సెకీతో ఒప్పందానికి ముందు జగన్ సర్కారు ఎవరితోనూ ఏమి చర్చించలేదని, ఎలాంటి కసరత్తు చేయలేదని దీనిని బట్టి స్పష్టమవుతుంది. జగన్ కోసం జగన్ వల్ల జగన్ చేత అన్నట్టుగా పూర్తిగా ఆయన కనుసన్నల్లో మంత్రి మండలిలో నెంబరు 2 గా వ్యవహరించిన పెద్దమంత్రి మార్గదర్శకత్వంలో ఒప్పందం జరిగినట్లు సమాచారం. సెకీతో కరెంటు కొనుగోలు ఒప్పందంపై 2021నవంబర్ 7న అప్పటి ఇంధన కార్యదర్శి శ్రీకాంత్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సెకీతో ఒప్పందంతో అప్పటికే వెల్లువెత్తుతున్న తీవ్ర విమర్శలపై వివరణ ఇస్తూ ఒప్పందాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. సెకీ నుండి విద్యుత్ తీసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వానిదేనన్న ఆయన సర్కారు ఆదేశాలే అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్‌టీపీసీ నుంచి యూనిట్ కరెంటు రూ. 1.99పైసలు కొనేందుకు గుజరాత్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తనకు తెలియదన్నారు. సెకీ ప్రతిపాదించిన ధర ఆధారంగా నిర్ణయం తీసుకున్నామన్నారు.

# 15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హావా

## బెంగాల్‌లో టిఎంసి అభ్యర్థుల గెలుపు - పంజాబ్‌లో మెజార్టీ ఆప్‌దే

**న్యూఢిల్లీ,నవంబరు 23:** మహారాష్ట్ర,ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీయే మెజార్టీస్థానాలు దక్కించుకుంది. అస్సాం, బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో మెజార్టీస్థానాలు ఎన్డీయే గెలుచుకోగా బెంగాఇల్‌లోమాత్రం ఆరుస్థానాలను టిఎంసి సాధించింది. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల తీరునుచూస్తే అస్సాంలో ఐదు స్థానాలకు ఐదింటినీ ఎన్డీయేక ఐవసంచేసుకుంది. సమగరిలో పోటీ ఇచ్చినాకాంగ్రెస్ ఓటమి తప్పలేదు. బీహార్‌లో నాలుగుస్థానాలను ఎన్డీయే గెలుచు కుంది. రెండుస్థానాల్లో బిజెపి అభ్యర్థులు, హిందూస్థానీ ఆవామి మోర్చా, జెడియులు ఒక్కో స్థానం గెలిచాయి. ప్రశాంత్‌కిశోర్‌తరపున అభ్యర్థులను పోటీకి దించినా ఒక్కరు కూడా విజయం సాధించలేదు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో ఒకస్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సునీల్ కుమార్‌సోనీ విజయం సాధించారు. గుజరాత్‌లో వావ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన పోలింగ్‌లో బిజెపి అభ్యర్థిఠాకూర్ స్వరూప్‌జీ సర్దార్జీ గెలిచారు. కర్ణాటకలో మొత్తం కాంగ్రెస్‌కైవసం చేసుకుంది. చెన్నపట్నలో జెడిఎస్‌నేత కేంద్రమంత్రి కుమార స్వామి తనయుడు నిఖిల్ ఓటమి చవిచూసారు.

# 26న 'మహా' సీఎం ప్రమాణం




## రేసులో ఫడ్నవిస్‌కు అగ్రస్థానం

## కేంద్ర మంత్రిగా షిండేకు అవకాశం!

## అజిత్‌పవార్‌కు మళ్లీ డిప్యూటీ సీఎం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రమాణ స్వీకారం తేదీని కూడా ఖరారుచేసారు. ఈనెల 26వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని కూటమి నేతలు వెల్లడించారు. కూటమి మూడుపార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారనిఈ సందర్భంగా షిండే చెపుతున్న సంగతి తెలిసిందే. బిజెపిశాసనసభా పక్ష సమావేశం ఈనెల 25వ తేదీ నిర్వహించాలనినిర్ణయించారు. అలాగే ఎన్సీపీ, శివసేన షిండేనేతలు కూడా అజిత్ పవార్, షిండేలను ముఖ్యమంత్రిగా ప్రకటించాలంటూ ఎవరికి వారు నినాదాలుచేస్తుండటంతో ఇపుడు సీఎం ఎవరన్న ఉత్కంఠపెరిగింది. బిజెపి వర్గాల కథనం ప్రకారం బిజెపి హైకమాండ్ దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక అనివార్యం అని చెపుతున్నారు. అలాగే పార్టీకి ఇతోధికంగా తోడ్పాటునందించిన ఏక్‌నాథ్ షిండేను రాజీనామాచేయించి కేంద్రమంత్రిగా కేబినెట్‌లోకి తీసుకోవాలని బిజెపి అధిష్టానం యోచిస్తున్నట్లు కూడా సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అజిత్‌పవార్, ఏక్‌నాథ్ షిండే లతోఫోన్‌లో మాట్లాడారు. దేవేంద్రఫడ్నవిస్‌తో కూడా మాట్లాడి ప్రభుత్వ ఏర్పాటు ప్రణాళికపై చర్చలుజరిపినట్లు నేతలు చెపుతున్నారు. అంతకుముందే ఫడ్నవిస్ కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కలుసుకున్నారు. ఇతర బిజెపి నేతలతో కలిసి కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నాయకుడు భూపేంద్రయాదవ్‌ను కూడా కలిసి చర్చలుజరిపారు.

ఏక్‌హైతో సేఫ్‌హై,మోడీ హైతో ముమ్‌కిన్ హై అంటూ ఫడ్నవిస్ తన ఎక్స్‌లో పోస్టుచేసారు. ఇప్పటికే రెండుపర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవిస్ హైకమాండ్ పట్ల అంకిత భావంతో కొనసాగుతూ వచ్చారు. అమిత్‌షా ఆదేశాలతో గత ప్రభుత్వంలో షిండే ముఖ్యమంత్రిగా కొనసాగితే ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా కొనసాగేందుకు ఎలాంటి అయిష్టతను చూపించలేదు. అలాగే ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ నేతృత్వంలో వచ్చిన ఎమ్మెల్యేల కూటమినికూడా తనలో చేర్చుకుని డిప్యూటీగా అజిత్‌కు అప్పగించడాన్ని కూడా తనే సిఫారసుచేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తలపండినేతగా వెలుగొందుతున్న ఫడ్నవిస్‌కే సీఎం పదవిమళ్లీ దక్కుతుందన్న భావన సర్వత్రా నెలకొంది. ఇక ఎన్సీపీ చీలికవర్గం నేత అజిత్‌పవార్‌కు యధావిధిగా మళ్లీ డిప్యూటి సిఎం పదవిని అప్పగిస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఫడ్నవిస్ మళ్లీ సిఎంగావస్తే హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సాధించినవారవుతారు.



# పార్లమెంటులో వయనాడ్ గొంతుకనవుతా!

## ఎన్నికల ఫలితాలపై ప్రియాంక గాంధీ

**వయనాడ్, నవంబరు 23:** ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసి తొలిసారి భారీ మెజార్టీతో గెలిచిన ప్రియాంక వయనాడ్ ప్రజల అభిమానానికి రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిపిఐ నేతపై 4.08 లక్షల మెజార్టీతో గెలిచిన ప్రియాంక ఫలితాలపై స్పందించారు.

మీరునాపై ఉంచిన నమ్మకానికి ఉప్పొంగిపోతున్నానని హర్షం వ్యక్తంచేసారు. పార్లమెంటులో వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురు చూస్తున్నానని ఆమె అన్నారు. ఇది మీ విజయం అనిభావించేలా మీ కలలు, ఆశలను అర్థంచేసుకున్న వ్యక్తిగా పార్లమెంటులో నా గళం వినిపిస్తాను. ఈ గౌరవాన్ని అందించి నాపై అపారమైన ప్రేమ చూపించినందుకు ధన్యవాదాలని యుడిఎఫ్‌లోని సహచరులు, కేరళ వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు వలంటీర్లు నాకోసం ఎంతగానో కష్టపడిపనిచేసిన కార్యాలయ ఉద్యోగులకు ధన్యవాదాలన్నారు. మీరంతా రోజుకు 12 గంటలు అవిశ్రాంతంగా నాతోకలిసి ప్రయాణించి మనమంతా నమ్మే ఆశయాలకోసం నిజమైన సైనికుల్లాపనిచేసారని, నా తల్లి, భర్త పిల్లలు అందించిన ప్రేమ, ధైర్యానికి ఈకృతజ్ఞతలు ఎంతమాత్రం సరిపోవన్నారు. రాహుల్ నువ్వు అందరికంటే ధైర్యవంతుడివి. నాకు వెన్నంటి నిలిచినందుకు థాంక్యూ అని ప్రియాంక తన సోషల్‌మీడియా పోస్టులో వెల్లడించారు.



## మసకబారుతున్న మరాఠా యోధుని ప్రతిష్ఠ

### శరద్‌పవార్‌ను ఆదరించని మరాఠా ఓటర్లు

**ముంబయి, నవంబరు 23:** రాజకీయ కురువృద్ధుడు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్ ప్రాభవం మహారాష్ట్రలో మసకబారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఆయన ఎన్సీపీని స్థాపించి రాష్ట్ర రాజకీయాలనుకూడా శాసించారు. అయితే ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ గత ఏడాది పార్టీని చీల్చి బిజెపి కూటమిలోచేరాడు. దీనితో తాను ప్రారంభించిన పార్టీ తనకు కాకుండాపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన మార్కురాజకీయాలు నడిపించాలనిచూసిన ఆయన్ను మరాఠా ప్రజలు ఆదరించలేదు. ఎంవిఎకూటమిలోభాగంగా 86 స్థానాల్లో పోటీచేసిన శరద్‌పవార్ ఎన్సీపీ విభాగంకేవలం 13 సీట్లకే పరిమితం అయింది. బారామతినుంచి పోటీచేసిన అజిత్ తన సోదరుడి కుమారుడు ఎన్సీపీ ఎస్పీ అభ్యర్థి యుగేంద్ర పవార్‌పై ఘన విజయం సాధించారు. బిజెపి అజిత్‌ను తట్టుకుని ఆయన కూతురు ఎంపి సుప్రియా సూలే పార్టీని నిలబెట్టగలుగు తారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## బీరూట్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

**బీరూట్,నవంబరు 23:** లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో ఒక భవనం నేలమట్టం అయింది. దీనితో ఆ భవనంలో ఉన్న 11 మంది మృతిచెందగా మరో 20 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌జరిపిన దాడిలో ఎనిమిది అంతస్తులభవనం పూర్తిగా ధ్వంసం అయింది. అధిక జనాభా సాంద్రత కలిగిన బస్తాజిల్లాపై ఐదు క్షిపణులతో దాడి జరిగింది. ఇజ్రాయెల్ దాడితో నగరంలోపేలుళు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనపట్ల ఇజ్రాయెల్ మిలిటరీ ఎలాంటిప్రకటనచేయలేదు. బస్తాకు ఎమర్జెన్సీ దళాలు చేరుకున్నాయి.శిథిలాలను తొలగించేందుకుప్రయత్నాలుప్రారంభించారు. ఈ వారంలో నాలుగోసారి బీరూట్‌పై ఇజ్రాయెల్ దాడులుచేసింది.

## అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 'మహా' పతనం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో శతాధికవసంతాల పార్టీకాంగ్రెస్ ఘోరంగా దెబ్బతిన్నది. మహారాష్ట్ర ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంతగా బలహీనపడింది. క్రమంగా తగ్గుతూ వస్తున్న సంఖ్యాబలం ఈ ఎ న్నికల్లో పాతిక సీట్లకు లోపే పరిమితం అయింది. సుమారు 34 ఏళ్లుగా పార్టీ ఏనాడూ సొంత మెజార్టీతోప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయింది. 1990లో శరద్‌పవార్ నేతృత్వంలో 49 శాతం ఓట్లతో 141స్థానాలు సాధించింది. ఆ తర్వాత ఏ ఎన్నికల్లోను మూడంకెల సీట్లు సాధించలేదు. శరద్‌పవార్ పార్టీనుంచి బయటకు వెళ్లి సొంతకుంపటి పెట్టుకోవడంతో 1995లో హస్తం పార్టీ 80 సీట్లకే పరిమితం అయి రెండోసారి అధికారానికి దూరం అయింది. హస్తం గుర్తుకు అండగా నిలిచిన మరాఠా ఓట్లను ఎన్సీపీతోకలిసి పంచుకోవాల్సి న దుస్థితి వచ్చింది. వెనువెంటనే విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్ సారథ్యంలో పార్టీ బలం పుంజుకోలేకపోయినా ఎన్సీపీ పొత్తుతో అధికారంలోకి వచ్చింది. 2004నుంచి 2009 వరకూ విలాస్‌రావ్ సీఎంగా కొనసాగారు. చివరిలో 2008 ముంబయి దాడుల అనంతరపరిణామాలతో పదవి కోల్పోగా అశోక్‌చవాన్ నేతృత్వంలో 2009లో ఎన్నికలకు వచ్చారు. కొంతమెరుగయి 82 సీట్లు సాధించింది. అవినీతి ఆరోపణల వెల్లువ, మోడీ హవాతోమహారాష్ట్రలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బతిన్నది.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సిఎం హర్షం



**బెంగళూరు, నవంబరు 23:** మహారాష్ట్రలో ఘోర పరాభవం ఎదుర్కొన్న కాంగ్రెస్ కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయంసాధించింది. శిగ్గావ్, సండూరు, చెన్నపట్నంలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సిఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు ఎక్స్‌వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించి ఈ విజయం ఓ అద్భుతంలా కనపడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి, మాజీ సిఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై శిగ్గావ్, సండురు స్థానాల్లో బిజెపి అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో బిజెపి అభ్యర్థి బసవరాజ్‌బొమ్మై, చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి కుమారస్వామి, సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. అయితే తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండుస్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. మహారాష్ట్రలో ఘోర పరాజయంతో కాంగ్రెస్ గట్టి దెబ్బ తగినప్పటికీ, ఝార్ఖండ్‌లో జెఎంఎం,కాంగ్రెస్ కూటమి గెలుపు స్వల్ప ఊరట కలిగిస్తోంది.

# ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో హింస

## 24 గంటల్లోనే 18 మంది మృతి




**పెషావర్, నవంబరు 23:** పాకిస్థాన్‌లోని ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోజరిగిన హింసలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. వాహనాల కాన్వాయ్‌పై దాడి అనంతరం ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులోని కుర్రం జిల్లా అలీజాయ్, బగన్ తెగలమధ్య ఈ ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో 47 మందివరకూ హత్యకు గురయ్యారు. మరోవైపు బలిషెల్, ఖార్‌కాలీ, కుంజ్ అలీజాయ్, మక్బాల్‌లో సైతం కాల్పులు కొనసాగుతున్నాయి. భారీ ఆయుధాలతో ఒకరిపై ఒకరు దాడులుచేసుకుంటున్నారు. ఈఘర్షణల్లో ఇప్పటివరకూ 18 మంది చనిపోగా 30 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణల్లో 30 మంది చనిపోయినట్లు ప్రైవేటు కథనాలు వస్తున్నాయి. ఈ అల్లర్లలో ఇండ్లతోపాటు దుకాణాలుసైతం ధ్వంసం అయ్యాయి. ఘర్షణల కారణంగా సురక్షిత ప్రాంతాలకు ప్రజలందరూ పరారయ్యారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతోశనివారం విద్యాసంస్థలను మూసివేసారు. బగన్, మండూరి, ఓచాట్‌లో 50 మందికిపైగా ప్రయాణికుల వాహనాలపై దాడులుచేసారు.ఈ క్రమంలో ఆరువాహనాలు ధీకొనడంతో మహిళలు, పిల్లలుసహా 47 మంది ప్రాణాలు కోల్పోయారు. వాహనాలు పరాచినార్‌నుంచి ఖైబర్ ఫక్తూన్‌ఖ్వారాజధాని పెషావర్‌కు వెళుతుండగా ఈఘటన చోటుచేసుకుంది. బాధితుల్లో ఎక్కువ మంది షియా వర్గంముస్లింలే ఉన్నారు.

# దశ లవారీగా తుంగభద్ర డ్యాం గేట్ల మార్పు

## గేట్ల మార్పిడిపై సుదీర్ఘ చర్చ

### ప్రాజెక్టుపై చర్చ లో అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రతినిధి

**అనంతపురం, నవంబరు 23, ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్ట్ అయిన తుంగభద్ర జలాశయం గేట్లను మార్చాలన్న తుంగభద్ర బోర్డు ప్రతిపాదనకు దశలివారీగా మార్పునకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ అధికారులు అంగీకరించారు.. గేట్ల మార్పిడిపై నిపుణుడు బజాజ్ ఇచ్చిన నివేదిక పై సభ్యులు పూర్తిస్థాయిలో చర్చించారు. టీబి బోర్డు చైర్మన్ ఎస్ఎన్ పాండే అధ్యక్షతన శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో తుంగభద్ర జలాశయం 33 గేట్లు మార్చాలని ప్రతిపాదించారు. కేంద్ర జలవనుల శాఖ సంయుక్త కార్యదర్శి రిచా మిశ్రా, తెలంగాణ ప్రతినిధి అనిల్ కుమార్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గేట్ల మార్పిడిపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. కర్ణాటక ప్రతినిధిగా జలవనురుల శాఖ కార్యదర్శి కృష్ణ మూర్తి కులకర్ణి, ఆంధ్ర ప్రతినిధిగా చీఫ్ ఇంజనీర్ నాగరాజు తదితర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గేట్లు దశలవారీగా మార్చాలని ఏకాభిప్రాయంతో వచ్చారు ఇదే సమయంలో జాతీయ జలాశయ భద్రతా సంస్థకు లేఖ రాసి గేట్ల మార్పుడిపై తమ అభిప్రాయాలు తెలుసుకోవాలని కొందరు సభ్యులు కోరినట్లు తెలిసింది. ఇప్పుడు నిపుణుడు ఇచ్చిన నివేదికతో పాటు రెండో అభిప్రాయాన్ని కూడా తీసుకుంటే బాగుంటుందని, అందుకు లేఖ రాయాలని సభ్యులు కోరారు.కొత్త గేట్లు అమర్చాలని నిపుణుల కమిటీ నివేదికను బోర్డు సమావేశంలో సభ్య కార్యదర్శి ఓఆర్కే రెడ్డి ప్రవేశ పెట్టారు. దీనిని మూడు రాష్ట్రాల అధికారులు ఆమోదించారు. దశలవారీగా గేట్లనుమార్చాలని అధికారులు నిర్ణయించారు.. ఇదే సమయంలో తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో కర్ణాటక ప్రభుత్వం తమ అవసరాల కోసం నిర్మిస్తున్న నలిని ప్రాజెక్టుకు టీబీ బోర్డు అనుమతి ఇవ్వాలని కర్ణాటకప్రతినిధి సమావేశంలోకోరగా తెలంగాణ ప్రతినిధి వ్యతిరేకించినట్లు తెలియ వచ్చింది..

# రైల్వే పార్సిల్ కార్యాలయాల్లో నగదు చెల్లింపులకు స్వస్తి!

## డిజిటల్ పద్ధతికి శ్రీకారం



**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని రైల్వేలో గల 35ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే జోన్‌వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయడానికి రైల్వే వినియోగదారుల వాణిజ్య,వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు దక్షిణ మధ్య రైల్వే మరిన్ని మార్గాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి డిజిటల్ చెల్లింపులను పెంచడానికి జోన్లలోని ఆరు డివిజన్లలోని రైల్వే స్టేషన్లలోని 35 ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా చార్జీల చెల్లింపు విధానాన్ని ప్రవేశ పెట్టింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లిలతో పాటు హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ,నిజామాబాద్,విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సా పూర్‌లలో,గుంతకల్లు డివిజన్‌లో కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్లు, రేణిగుంట, డోన్, చిత్తూరు, గుంటూరు డివిజన్‌లో గుంటూరు, నంద్యాల, నాందేడ్ డివిజన్‌లో నాందేడ్, పర్బాని, ఔరంగాబాద్,అదిలాబాద్, పూర్ణ తదితర పార్సిల్ కార్యాలయాలు/స్టేషన్లలో క్యూఆర్‌కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా యూ.పి.ఐ ద్వారా చెల్లింపు చేసే సదుపాయం కల్పించడానికి పార్సిల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పి.ఎం.ఎస్)లో ఐ.టి అప్లికేషన్‌ను తగిన విధంగా మార్పు చేసి ప్రారంభించబడింది. దీని ప్రకారం క్యూఆర్‌కోడ్ డిస్ప్లే పరికరాలు పార్సిల్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయ బడ్డాయి. పి.ఎం.ఎస్ విధానంతో అనుసంధా నించబడ్డాయి. సంబంధిత లావాదేవీ యొక్క నిర్దిష్ట క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వినియోగదారుల ప్రయోజనం కోసం మరొక డిజిటల్ చెల్లింపు ఎంపికను రూపకల్పన చేసి ప్రవేశపెట్టినందుకు కమర్షియల్ టెక్నికల్ ప్రయత్నాలను యంత్రాంగాన్ని ప్రయత్నాలను అభినందించారు. ఈ సదుపాయం పార్సిల్ బుకింగ్ లావాదేవీని పూర్తి చేయడానికి తీసుకునే మొత్తం సమయాన్ని ఆదాచేస్తోందని నగదు చెల్లింపులకు సంబంధించిన సమస్యలను నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన, మెరుగైన సదుపాయమైన చెల్లింపు విధానం అని ఆయన అన్నారు.

# ఒకే పార్టీ ఒకదేశం దిశగా వెళుతున్నాం!

## మహారాష్ట్ర ఫలితాలపై శివసేన థాకరే వెల్లడి

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో దేశం ఒకే పార్టీ ఒకదేశం దిశగా ముందుకు సాగుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం ఆయన ఫలితాలను విశ్లేషించుకుని ప్రజలకుమరింత చేరువ అయ్యేందుకు కృషిచేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా విజయాలు సాధించిన నాలుగు నెలలకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి ఘోరపరాజయానికి గల కారణాలను విశ్లేషిస్తామన్నారు. ఎంవిఎ ర్యాలీలకు ప్రజలు భారీగానే తరలివచ్చారని, అధికార మహాయుతికంటే మెండుగా హాజరయ్యారని, ప్రజలు మా ప్రసంగాలు ఓర్పుతో విన్నారన్నారు. ఒక ఖాళీ కుర్చీ ఎలా ఓట్లను సాధించుకోగలదో అంతుబట్టకుండా ఉందన్నారు. ఈసందర్భంగా జెపినడ్డాచేసిన వ్యాఖ్యలను థాకరే గుర్తుచేసారు. భవిష్యత్తులో ఒక్క పార్టీమాత్రమే ఉంటుందని, ఇపుడు అదే దిశగా వెళుతున్నామని, ఒకేపార్టీ ఒకదేశం దిశగా ముందుకువెళుతున్నామని అన్నారు. అయితే తమపార్టీ ఆశలు సజీవంగా ఉన్నాయని, తల్లకిందులయిన ఫలితాలను మళ్లీ మెరుగు పరుచుకోగలమని అన్నారు.

# మహారాష్ట్రలో బిజెపికి సీట్ల సునామీ: ఫడ్నవిస్




**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై బిజెపి సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్రమోడీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల చక్రవ్యూహంను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని, తదుపరి సిఎం ఎవరనే విషయంపై మహాయుతి నేతలు నిర్ణయిస్తారని ఫడ్నవిస్ స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మూడుపార్టీలకుచెందిన నేతలు కూర్చుని నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈనిర్ణయం అందరికి ఆమోదయోగ్యంగానే ఉంటుందన్నారు. సిఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది బిజెపి విజయమన్న ఫడ్నవీస్ ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనన్నారు.

## మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రాధాన్యత ఇచ్చింది,

# అందుకే ప్రజలు పట్టం కట్టారు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి దూసుకుపోతోంది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ ఎలాంటి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ నేపథ్యంలో బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. మహాయుతి కూటమి నేతలందరికీ అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, అందుకే మహారాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కడుతున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి చరిత్రాత్మక విజయం కట్టబెడుతున్న ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రజల ఆకాంక్షలకు కట్టుబడి, మహారాష్ట్ర సమగ్ర పురోగతికి ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని గడ్కరీ పేర్కొన్నారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి మరింత ఉన్న స్థాయికి చేరుతుందని అన్నారు. ఇంతటి ఘనవిజయం కోసం శ్రమించిన ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్, ఎన్సీపి అధినేత అజిత్ పవార్, బిజెపి, మహాయుతి నేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# కేదార్‌నాథ్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గెలుపు

**డెహ్రాడూన్, నవంబరు 23:** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఆ అసెంబ్లీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి ఆశా నౌటియాల్ గెలుపొందారు. 5622 ఓట్ల తేడాతో ఆమె విజయం సాధించారు. ఆశాకు 23814 ఓట్లు పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ రావత్‌కు 18192 ఓట్లు పడ్డాయి. జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్‌లో బిజెపి అభ్యర్థి గెలవడం పట్ల సిఎం పుష్కర్‌సింగ్ ధామీ సంతోషం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై కేదార్‌నాథ్ ప్రజలు విశ్వాసం చూపినట్లు సిఎం తన ట్వీట్‌లో వెల్లడించారు. పవిత్ర భూమి కేదార్‌నాథ్ గురించి తప్పుడు ప్రచారం చేసే వారికి ఇది గట్టి కౌంటర్ అని ఆయన పేర్కొన్నారు. కేదార్‌నాథ్ అసెంబ్లీ సీటు నుంచి ఇప్పటి వరకు అయిదుసార్లు మహిళలు ఎమ్మెల్యేగా గెలిచారు. 2002 విధాన సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఆశానౌటియాల్ విజయం సాధించారు. ఆ తర్వాత 2007లో కూడా ఆమే విక్టరీ కొట్టారు. ఇక 2012లో కాంగ్రెస్ అభ్యర్థి శైలారాణి రావత్ ఆ స్థానం నుంచి గెలుపొందారు. అయితే 2022లో శైలారాణి బిజెపి సీటుపై పోటీ చేసి విజయం సాధించారు. ఆమె మృతి చెందడంతో శైలారాణి స్థానం ఆశానౌటియాల్ పోటీ చేసి గెలుపొందారు. దీంతో అయిదోసారి ఆ స్థానం నుంచి మహిళా అభ్యర్థే విజయం సాధించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

ఆనందపురం, నవంబర్, 23, ప్రభాతవార్త



మండలంలోని రెండు పంచాయితీలలో చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం పనులను శనివారం కేంద్ర బృందం వరిశీలించింది. సొంట్యాం, కణమాం పంచాయితీలో ఉపాధి హామీ పథకం పరిశీలన విభాగం డిప్యూటీ సెక్రటరీ ఆశిస్ గుప్తా, డైరెక్టర్ వై.వి.కె షణ్ముఖ కుమార్ ఇతర అధికారులు శనివారం పర్యటించారు. ఆ గ్రామాలలో అభివృద్ధి పరచిన చిట్టడవిలు, అమృత్ సరోవర్ చెరువులు, ఊట కుంటల పనులను పరిశీలించి స్థానికులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టిన పనులు వలన భూగర్భ జలాలు పెరగడంతో పాటు భూమి ఉపరితలం పై ఉన్న తేమ శాతం తగ్గకుండా కాపడతాయన్నారు. దీని వలన నీటి ఎద్దడి నుంచి బయట పడ వచ్చని చెప్పారు. నిధులను దుర్వినియోగం చేయకుండా పనులు చేపట్టాలని సూచించారు. పనులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారా. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడి పూర్ణిమాదేవి, అసిస్టెంట్ పీడి ఆంజనేయులు, ఎంపీడీవో డాక్టర్ వి.జానకి , ఈవో పి ఆర్ డి సత్యనారాయణ, ఈసీ తిరుమలరావు, కనామాం సర్పంచ్ ఆబోతు అప్పలరాము పాల్గొన్నారు.

## బోనిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

### ఈనెల 26న ఎమ్మెల్యే గంటా చే ప్రారంభం

ఆనందపురం, నవంబర్, 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి బోని రైతు సేవా కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 26న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు చే కేంద్రాన్ని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని 32 రెవెన్యూ గ్రామాలలో 651 హెక్టార్లలో వరి పంటను రైతులు వేశారు. ఆయా గ్రామాలలో పండిన వరి ధాన్యాన్ని బోనిలో ఏర్పాటు చేస్తున్న కేంద్రం ద్వారా జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆనందపురం సహకార సంఘం సిబ్బంది కొనుగోలు చేస్తారు. సాధారణ వరి రకం క్వింటాకు (100 కిలోలు) రూ .2,300 గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2320 చొప్పున చెల్లిస్తారు. ఆ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేస్తారు. మధ్య వర్తులను ఆశ్రయించ కుండానే ధాన్యాన్ని రైతులు నేరుగా విక్రయించుకోవచ్చు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, వ్యవసాయశాఖ ఏడి బి. విజయ ప్రసాద్ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రం వివరాలను అందజేశారు.

## గిడిజాల హైస్కూల్‌లో పని వేళలు పెంపు

### ప్రయోగాత్మకంగా అమలు

ఆనందపురం, నవంబర్, 23, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనివేళలు పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు మండలంలోని గిడిజాల ఉన్నత పాఠశాలలో ఆ మేరకు ప్రయోగాత్మకంగా అమలు జరుపుతున్నారు. ఇంత వరకు పాఠశాల ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు మాత్రమే నడుస్తోంది. కాగా విద్య ప్రమాణాలను మరింత మెరుగు పరచడానికి విద్యార్థులకు ఎక్కువ సమయం బోధించడానికి అనుగుణంగా మరొక గంట పాఠశాల సమయాన్ని పెంచాలని నిర్ణయించారు. ఆ మేరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గిడిజాల ఉన్నత పాఠశాల ప్రస్తుతం పనిచేస్తోంది. ఈ నెలాఖరు వరకు పెంచిన సమయాన్ని అమలు పరిచి అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారుల వద్ద నుంచి అభిప్రాయాలను తీసుకొని ప్రభుత్వానికి అందజేయనున్నారు.

## ఘనంగా భగవాన్ సత్యసాయిబాబా జయంతి వేడుకలు

### పేదలకు చీరలు దుప్పట్లు నిత్యావసర సరుకులు పంపిణీ

గాజువాక, నవంబర్, 23, ప్రభాతవార్త




భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జయంతి సందర్భంగా వడ్లపూడి ఆలయంలో కమిటీ పెద్దలు రాంబాబు,శ్రీరామమూర్తి ఆద్వర్యంలో శనివారం పూజలు ఘణంగా జరిగాయి. ముఖ్య అతిధులు బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు. కేఎన్ఆర్ చేతులమీదుగా హారతి ఇచ్చారు. అనంతరం పేదలకు దుప్పట్లు చీరలు నిత్యవసరకులు పంపిణీ చేసారు. భక్తులకు అన్న ప్రసాధం పంపిణి చేసారు. కార్యక్రమంలో నాయకులు బొండా యల్లాజిరావు,బొత్స.దిలీప్,నాగేశ్వరావు,శ్రీదేవి,లావణ్య,రంగనాయకులు, కరణం వెంకటరావు, బాబూరావు, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బిజెపి కూటమి విజయం చారిత్రాత్మకం



గాజువాక, నవంబర్, 23, ప్రభాతవార్త

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూటమి సాధించిన ఘణ విజయంపై గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు హర్షం వ్యక్తం చేశారు. గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన విజయోత్సవ సభ లో కేక్ కోసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మహారాష్ట్రలో విజయం సాధించిన శాసన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, మహారాష్ట్ర ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచదేశాల్లో భారతదేశాన్ని ముందువరుసలో నిలిపిన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఈ విజయమనే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో పాల్గొని గెలుపులో కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్,బీజేపీ ముఖ్యనేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోంబాబు, బాటా. శ్రీను, గరికిన పైడిరాజు, వి.రోహిణి, నాగేశ్వరావు, బొత్స దిలీప్ పాల్గొన్నారు.

## విశాఖ రేంజ్ నుండి నలుగురు ఎస్ఐలకు పోస్టింగులు

విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త




విశాఖ రేంజ్ నుండి నలుగురు ఎస్ఐలకు పోస్టింగ్లు కనిపిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేంజ్ లో ఉన్న ఎస్ కాంతారావును 2 టౌన్ లా అండ్ ఆర్డర్ కు, సిహెచ్ నారాయణరావును కంచరపాలెం క్రైమ్ కు, లక్ష్మినాయుడు ను 4 టౌన్ లా అండ్ ఆర్డర్ కు , అప్పలరాజును ఎంవిపి క్రైమ్ కు బదిలీ చేశారు.

## మాధవధార జంక్షన్‌లో మద్యం దుకాణం తక్షణమే తరలించాలి

### భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షులు నూకరాజు డిమాండ్

మాధవదార, నవంబర్, 23, ప్రభాతవార్త



విశాఖ నగరంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన గ్రామాలలో మాధవధార గ్రామం ఒకటి అని భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షులు నూకరాజు అన్నారు. మాధవధార మెయిన్ రోడ్డు నాలుగు రోడ్ల జంక్షన్ లో గత వారంలో ఎస్ వి ఆర్ వైన్ షాపును ప్రారంభించారు. ఈ వైన్ షాపునకు వ్యతిరేకంగా స్థానిక మహిళలు విద్యార్థులు వైన్ షాపును తొలగించాలని ఆందోళన చేసినప్పటికీ తలలించకపోవడం దారుణం. మాధవదారలో వైన్ షాప్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో బస్ స్టాప్ ఉన్నది.ఆ ప్రాంతంలో నిత్యం విద్యార్థులు,ఉద్యోగులు,మహిళలు బస్సులు ఇతర వాహనాలతో రద్దీగా ఉంటుంది. వైన్ షాప్ లో మద్యం కొనుక్కొని పక్కనే ఉన్న బస్ స్టాప్ ను బార్ లాగా కొంతమంది ఉపయోగించుకుంటున్నారు. కొంతమంది మద్యం మత్తులో రోడ్లపై గొడవలు పడుతున్నారు.బస్సుల కోసం,ఆటోల కోసం ఎదురుచూసేవారు ఇబ్బంది పడుతున్న దృష్యా తక్షణమే మాధవధార జంక్షన్ లో ఉన్న ఎస్ వి ఆర్ వైన్ షాప్ ను తొలగించాలని ఎక్సైజ్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు తక్షణమే మద్యం దుకాణం తరలింపునకు చర్యలు తీసుకోవాలని భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షులు నూకరాజు డిమాండ్ చేసారు.

## ఐఎన్‌సీ మజ్దూర్ సంఘ్ గౌరవాధ్యక్షుడిగా దేముడు నాయుడు

### అధ్యక్ష, కార్యదర్శులుగా విద్యాసాగర్, రాజేష్

జగదాంబ, నవంబర్, 23, ప్రభాతవార్త



భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన ఇండియన్ నేవీ సివిలియన్ (ఐఎన్‌సీ) మజ్దూర్ సంఘ్ విశాఖ కార్యవర్గాన్ని ఆ సంఘం ప్రకటించింది. రెండేళ్ల పాటు పని చేసే ఆ సంఘానికి గౌరవాధ్యక్షులుగా పి. దేముడు నాయుడు, అధ్యక్ష, కార్యదర్శులుగా విద్యాసాగర్, రాజేష్‌లను సభ్యులు ఎన్నుకున్నారు. అదే విధంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.సత్యశ్రీనివాసరావుతో పాటు ఐదుగురు ఉపాధ్యక్షులు కూడా కొలువుదీరారు. మొత్తం 27మంది కార్యవర్గం ఉండేలా ఆఫీస్ బ్యారెర్లను ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. సంఘం వార్షికోత్సవ సర్వసభ్య సమావేశాన్ని ఇక్కడి ఓ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22న నిర్వహించగా, సుమారు 200మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఐఎన్‌సీఎంఎస్ అధ్యక్షులు, బీపీఎంఎస్ కార్యదర్శి పి.విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఎంఎస్ రాష్ట్ర కోశాధికారి లాలం ప్రసాద్, బీఎంఎస్ జిల్లా ఇన్‌చార్జిలు ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

## గగుర్పాటు కలిగించిన విద్యార్థుల విన్యాసాలు




ఆనందపురం, నవంబర్, 23, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని గుడిలోవ శ్రీ సరస్వతి విద్యా విహార వార్షికోత్సవ సందర్భంగా శనివారం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల విన్యాసాలు ఆహుతులకు గుగుర్పాటు కలిగించాయి. మోటార్ సైకిల్ తో అగ్ని గోళంలో నుంచి దూకడం, నల్లకంబ పై అగ్ని దివిటీలతో చేసిన విన్యాసాలు, సుమారు 30 మంది పిరమిడ్ ఆకారంలో చేసిన విన్యాసం, ఒకే మోటార్ బైక్ పై నలుగురు ప్రయాణించడం వంటి అంశాలు ఆహుతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆనందపురం సిఐ చింతా వాసునాయుడు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే విద్యార్దులు చేసిన విన్యాసాలు సైనిక విన్యాసాలను తల పించాయని కొనియాడారు. ఇక్కడ విద్యతో పాటు, దేశ భక్తి, శారీరక శ్రమ, మనో ధైర్యం, ఆత్మ విశ్వాసాన్ని పెంచే విద్యను అందించడం అభినందించ దగ్గ విషయమన్నారు. విద్యార్థులలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన విహార చైర్మన్ పి.వి నారాయణరావు, చిట్టివలస అగ్నిమాపక అధికారి జి.వి శ్రీనివాసరాజులు, విద్యార్దులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఏయూ అథ్లెటిక్స్ పోటీల విజేత

## అరకు గవర్నమెంట్ కాలేజ్

- మహిళల కేటగిరిలో విజేతగా నిలిచిన ప్రగతి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్

- విజేతలకు బహుమతులు అందజేసిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు




విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు శనివారం ముగిశాయి. ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానం వేదికగా ఇటీవల ఏయూ వీసీ ఆచార్య శశిభూషణరావు ఈ పోటీలను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పోటీల్లో పురుషుల భాగంలో తొలి స్థానాన్ని కైవసం చేసుకుని అరకు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఛాంపియన్గా నిలిచింది. పురుషుల విభాగంలో ద్వితీయ స్థానంలో ప్రగతి ఫిజికల్ ఎడ్యుకేషన్, తృతీయ స్థానంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సాలూరు నిలిచి సత్తా చాటాయి. మహిళల విభాగంలో ప్రగతి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తొలి స్థానం కైవసం చేసుకుని ఛాంపియన్గా నిలిచింది. ద్వితీయ స్థానంలో ఎంఆర్ కళాశాల ( అటానమస్ ), తృతీయ స్థానంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విజయనగరం నిలిచి సత్తా చాటాయి. 44 ఈవెంట్స్ లో పురుషులు, మహిళలు విభాగాల్లో ఈ క్రీడా పోటీలు నిర్వహించగా 33 కళాశాలలకు చెందిన 620 మంది క్రీడాకారులు హోరాహోరీగా పోటీ పడ్డారు. 100 మీటర్స్, లాంగ్ జంప్, జావలిన్, 400 మీటర్స్ హడ్డిల్స్, క్రాస్ కంట్రీ క్రీడల్లో ఉత్కంఠ భరిత పోరు జరిగింది. శనివారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడా జట్టులను అభినందించారు. అనంతరం ఏయూ స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయ మోహన్ తో కలిసి విజేతలుగా నిలిచిన ఆయా జట్ల క్రీడాకారులకు ట్రోఫీలు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి, వర్సిటీ, వర్సిటీ అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, రీసెర్చ్ స్కాలర్స్, ఎంపీఈడి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి క్రీడలలో మెరిసిన

## మాలతాంబ విద్యానికేతన్ విద్యార్థులు

మధురవాడ, నవంబర్, 23, ప్రభాతవార్త




నేటి విద్యుర్థులు విద్యతో పాటు, క్రీడలు వంటి వాటిలో తమనైపుణ్యత చాటి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని జిల్లా బాస్కెట్ బాల్ అద్యక్షులు ఎన్ ఐ ఎఫ్ ఎస్ విద్యాసంస్థల సీఈఓ సునీల్ మహంతి అన్నారు. జీవీఎంసీ 6వ వార్డు పరిధి కార్ షెడ్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం చేరువలో మాలతాంబ విద్యానికేతన్ లో శనివారం రాష్ట్ర స్దాయి జిల్లా స్ధాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచ ప్రతిభా పురస్కారాలు మెడల్స ను అందుకున్న విద్యార్ధిని విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు క్రీడలు ఫైన్ ఆర్ట్సులో కూడా తర్ఫీదు ఇచ్చి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నట్లు తెలిపారు. విశాఖ బాలోత్సవం లో 120 పాఠశాలలో 8వేల మంది విద్యార్థులు ఎగ్జిబిషన్ చెత్తతో సంపద సృష్టి మెమురీ క్విజ్ జానపద కళలు నృత్యాలు ఏకపాత్రాభినయం పద్యాలు వాటి భావాలు లఘు నాటికలు వంటి పోటీలలో పాల్గొనగా మాలతాంబ విద్యార్థులు 32అంశాలలో 28 బహుమతులు పొందారని తెలియజేశారు. గతవారం జిల్లా స్దాయిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలలో 30మంది 6రాష్ట్ర స్ధాయి 24జిల్లా స్ధాయి ఉత్తమ అవార్డు లు అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికలు సాధించారని వక్తృత్వపోటీలో మూడనమ్మకాలు ఆధునిక విజ్ఞానం అనే అంశంపై జిల్లా ప్రధమ స్దానం మాస్టర్ ఆర్ట్స్ లో ఇద్దరు విద్యార్థులు జాతీయ స్దాయిలో తమ ప్రతిభను ప్రదర్శించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్ డా.జి పి ఆర్ కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ ఏ ఆదిమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ బి శ్రీదేవి ఫిజికల్ డ్కెరెక్టర్ బి హరీష్ పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూ గాజువాక పరిధిలో

## తాగునీటి సరఫరా పైపులు లీకేజ్‌లపై పరిశీలన

మధురవాడ, నవంబర్, 23, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు న్యూ గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో సాయరాంనగర్ పెదగంట్యాడ 5 సచివాలయం నందు జీవీఎంసీ త్రాగునీటి సరఫరా పైపులు లీకేజ్ కారణం గా త్రాగునీరు కలుషితమై 29డయేరియా కేసులు నమెఆదనవి, వీరిలో 24మంది ఇంటివద్దనే చికిత్స అందించడం జరిగింది. ఏరియా ఆసుపత్రి అగనంపూడి నందు 2కేసులు ప్రైవేటు ఆసుపత్రి 1 కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి 1 నందు 3కేసలు చికిత్స పొందుతున్నారు. సాయారాం నగర్‌ను సందర్శించి లీకేజ్ పైపులను గుర్తించి జివిఎంసీ కమీషనర్ వారితో చర్చించి లీకేజ్ లను మరమ్మత్తులు చేయంచడం జరిగింది. నీటి సరఫరా ను ఆపివేయాలని ఆదేశించమైనది నీటి ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కలుగ చేయడమైనది వీరిని పర్యవేక్షించుటకు సమీప ఆరోగ్య కేంద్రము లోని మెడికల్ సూపర్ వైజర్స్ ను నియమించడమైనది గాజువాక పిహెచ్‌సి వైద్యాధికారి పర్యవేక్షణలో చివరి కేసు వరకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోనుచున్నారు. జివిఎంసీ కమిషనర్ సిబ్బంది తో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. మంచి నీరు సరఫరా చేయుచున్నారు. నీటి శాంపిల్‌సను లాబరేటరీ కి పరీక్షల నిమిత్తం పంపడం జరిగింది. ఈసందర్భనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు డా. బి ఉమాపతి, డిపిఎంఒ వారు ఆరోగ్య సిబ్బంది జివిఎంసీ సిబ్బంది నాగభూషణం పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

మధురవాడ, నవంబర్, 23, ప్రభాతవార్త



బెస్ట్ ఫ్రెండ్స్ మెడికల్ సెంటర్ అండ్ బెస్ట్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కెనరా బ్యాంక్ బ్రాంచ్ 119 వ్యవస్థాపక దినం సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సామాజిక ప్రజా వైద్యులు డా. కుప్పిలి సురేష్‌బాబు అక్కడికి వచ్చిన వారిని వివిద పరీక్షలు చేసి తగు జాగ్రత్తలు సూచనలు తెలిపారు.చలికాలంలో వచ్చే వ్యాధుల్కెన మలేరియా, డెంగ్యూ జ్వరం పచ్చకామెర్లు ఆస్తమా దగ్గు బ్రోంకైటీస్ జలుబు, ఆయాసము తలనొప్పి ఒళ్ళు నొప్పులు చర్మం వ్యాధులు ప్రాధమిక దశలో గుర్తించి వైద్యుని సంప్రదించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ మెడికల్ సెంటర్ డ్కెరెక్టర్ చ్కెర్మన్ పల్లా సూరిబాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కె సురేష్‌బాబు లక్ష్మణరావు, పురుసోత్తం ఆకాశ, పార్ధశారథి, టాటా జనరల్ మేనేజర్ ఇన్సూరెన్స్ రిలేషన్షిప్ మేనేజర్ పి శివకుమార్, కెనరా బ్యాంక్ ఏజీఎం కే వినోద్ డా. సురేష్ సేవలను గుర్తించి సాలువ జ్ఞాపికతో సత్కరించారు. కంటి వ్యాధులను పుష్పగిరి ఐ హాస్పిటల్ చూశారు.

## సత్యసాయి బాబా జయంతి వేడుకలు : పోర్టు స్టేడియం వాకర్స్

### సత్యసాయి బాబా వేషధారణలో అధ్యక్షులు ప్రసాదరావు



విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా జయింతి వేడుకలు నిర్వహించారు ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రసాదరావు సత్యసాయి బాబా వేషధారణ ధరించి ందరిని ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా వాకర్స్ సత్యసాయి కీర్తనలు ఆలాపించి సత్యసాయి బోధనలు వినిపించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ విటల్ , పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## అవంతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ సైన్స్‌స్‌లో ప్రాంగణ ఎంపికలు

విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త



ఆవంతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌ఫార్మసూటికల్ సూన్సస్‌లో ఏ.సి.ఎన్ ఇన్నోటెక్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు జరిపింది. దీనిలో భాగంగా వంద మంది విద్యార్ధి విద్యార్థులు హాజరవ్వగా 25మంది ని ఎంపిక అయి నందుకు ప్రిన్సిపాల్‌డా. ఎం బి వి రాజు, హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్ర మంలో హెచ్ ఓ డి లు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.రణదీప్ పాల్గొన్నారు.

## (ఎస్ఆర్ఐ-నోయిడా) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబేతో అవగాహన ఒప్పందం

విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త

సామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇన్టిట్యూట్ నోయిడా (ఎస్ఆర్ఐ–నోయిడా) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే తో అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా పరిశ్రమ విద్యాపరమైన సహకారం కోసం తన నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం ఎస&ఆర్ఐ నోయిడా ఐఐటీ బాంబే కృత్రిమ మేధస్సు డిజిటల్ ఆరోగ్యం ఇతర క్లిష్టమైన రంగాలలో పురుగతిని అన్వేషిస్తాయి. ఐదేళ్లభాగస్వామ్యం ఉమ్మడి పరిశోధన ప్రాజక్టులను సులభతరం చేస్తుంది. ఐఐటీబాంబే విద్యార్థులు అద్యాపకులకు సామ్‌సంగ్ ఇంజనీర్లతో కలిసి పనిచేసే అవకాశాన్ని అందిస్తుంది. ఈ విదానం విద్యార్థుల కోసం కొత్త మార్గాలను తెరవడమే కాకుండా వారి పరిశ్రమ సంసిద్ధతను పెంచుతుంది. అంతేగాకుండా ఇది డిజిటల్ హెల్త్ ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో ఐఐటీబాంబే నుంచిప్రత్యేక శిక్షణ ధ్రువీకరణ కార్యక్రమాలతో సామ్‌సంగ్ ఇంజనీర్లను సన్నద్ధం చేస్తుంది. ఎంఒయుపై అధికారికంగా ఎస్ఆర్ఐ నోయిడా మేనేజింగ్ డ్కెరెక్టర్ క్యుంగ్యున్ రూ, ఐఐటీ బాంబే పరిశోధన అభివృద్ధి అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఉపేంద్ర వి బందార్కర్ సంతకం చేశారు. కెసిడిహెచ్ హెడ్ ప్రొఫెసర్ రంజిత్ పాడిన్ హాటేరి ప్రొఫెపర్ నిర్మల్ పంజాబీ డా. రఘువేంద్రన్ లక్ష్మీనారాయణను పాల్గొన్నారు.



క్రిప్టోగ్రఫీపై గీతంలో ఎఫ్‌డిపి

వివరాలు 8లో..



వైభవ్ విశేష జ్యూయలరీ కలెక్షన్ ప్రదర్శన, అమ్మకం

వివరాలు 8లో..




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

ఆదివారం 24 నవంబర్ 2024






## ఇంత బాధ్యతా రాహిత్యమా?

ఘాట్ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంపై గంటా అసంతృప్తి

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకూడదని ఆదేశం

వివరాలు 8వ పేజీలో

### కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరకూ

# తెలిసేలా ప్రచారం చేయాలి

**కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలులో జిల్లా రాష్టానికి ఆదర్శం కావాలి**

**స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం రమేష్**

**సమీక్ష సమావేశంకు హాజరైన ఎంపీ, ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు**

అనకాపల్లి, నవంబర్, 23, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసి జిల్లా రాష్టానికే ఆదర్శంగా నిలవాలని పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ తెలిపారు.హొ కేంద్ర ప్రభుత్వం 58 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటి వివరాలు ప్రజలకు తెలిసేలా, వినియోగించుకొనేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ తెలిపారు.హొ అనకాపల్లిహొ జిల్లా డెవలప్మెంట్ కో ఆర్డినేషన్ మరియు మోనిటరింగ్ కమిటీ (దిశా) సమీక్షాహొ సమావేశం



పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ అద్యక్షతన నిర్వహించారు.హొహొ ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు



ముఖ్య అతిదిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షులు హాజరై కేంద్ర పభుత్వ పథకాలు అమలుపైహొ అధికారులతో సమీక్ష నిర్వహించారు.హొహొ ఈ సమావేశంలో డుమా, గ్రామీణాభివృద్ధి, హౌసింగు, ఆరోగ్య, స్కిల్ డెవలప్మెంటు, లీడ్ బ్యాంకు, విద్య, జాతీయ రహదారులు తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరెట్కన శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పదకాలు వివరాలు తెలియక, ఎలా ధరఖాస్తుచేసుకోవాలో తెలియకహొ ప్రజలు లబ్ది పొందలేక పోతున్నారన్నారు. పధకాలను ప్రచారం చేయడంలో అధికారులు విఫలమయ్యారని, కావున అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పధకాలను గ్రామస్థాయిలో ప్రచారం కల్పించాలని తెలిపారు.హొ చాలా పథకాలకు ఆన్ లైన్ లో ధరఖాస్తుచేసుకోమంటున్నారని, ప్రజలకు అవగాహన ఉండటంలేదని, కావున ప్రతి మండలానికి పథకాలు అమలుకు ఒక

వివరాలు 8లో..

మహారాష్ట్రలో బిజెపి చారిత్రాత్మక విజయం పట్ల

## మాజీ ఎమ్మెల్సీ మాధవ్ హర్షం..

మహారాష్ట్ర బీజేపీ కూటమి నాయకులకు అభినందనలు



4 లో..



## ఆగ్నేయ బంగాళాఖాతంలో నేడు ఏర్పడనున్న అల్పపీడనం

పశ్చిమ వాయవ్యంగా ప్రయాణించి సోమవారం నాటికి వాయుగుండంగా బలపడనుందని ఐఎండీ హెచ్చరించింది. ఆపై తుఫానుగా మారి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని చెప్పింది. ఫలితంగా దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశముంది. మరోవైపు, ఉత్తరం నుంచి వీచే గాలుల ప్రభావంతో కోస్తాంధ్రలో చలి తీవ్రత పెరగనుంది.



ప్రముఖ రసాయన శాస్త్రవేత్త ప్రదీప్

## గీతం సందర్శన

8 లో..



పిల్లల్లో సృజనాత్మకత పెరగడానికి పుస్తక పఠనం

## ఎంతో అవసరం

ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నంలో 5వ వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్ ను ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నంలో పాఠకులకు సాహిత్య సంస్కృతిని అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ఫెస్ట్ ను నిర్వహించిన నిర్వాహకులను అభినందించిన ఎంపీ శ్రీభరత్.

- మిగతా 8 లో..



పోలీసు కమిషనర్‌కి

## వినతిపత్రం అందజేసిన ఏపీ టూరిజం

8 లో..



మహిళలు స్వయం

## సమృద్ధి సాధించాలి

ఎంపీ సీఎం రమేష్

8 లో..



## సౌర విద్యుత్‌పై అవగాహన పెంచుకోవాలి

- మిగతా 8 లో..



గిరిజన తెగల హక్కులు, చట్టాల అంశంపై

సీఐడీ ఆధ్వర్యంలో

## వర్క్‌షాప్

ముఖ్య అతిథిగా హాజరైన శంఖబ్రత బాగ్చీ

- మిగతా 8 లో..

# క్రిప్టోగ్రఫీపై గీతంలో ఎఫ్‌డిపి

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

క్రిప్టోగ్రఫి ప్రయోజనాలు మరియు నెట్‌వర్క్ సెక్యూరిటి పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, గణిత శాస్త్ర విభాగం సంయుక్తంగా అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం తేది :23%-11-%2024 నిర్వహించాయి. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, సిఎస్‌ఇ విభాగం డీన్ ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ విభాగం అధిపతి డాక్టర్ జి.లక్ష్మీశ్వరి తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వై.వి.సుబ్బారావు హాజరై క్రిప్టోగ్రఫి ప్రయోజనాలు మరియు నెట్‌వర్క్ సెక్యూరిటి నూతన అంశాలను వివరించారు. సిఎస్‌ఇ విభాగం డీన్ ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ తన ప్రసంగంలో క్రిప్టోగ్రఫి నైపుణ్యం వివిధ రంగాలలో ఉపయోగపడుతుందని దీనిపై అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా క్రిప్టోగ్రఫి మరియు నెట్ వర్క్ సెక్యూరిటి అంశాలను ఏ విధంగా అధ్యయనం చేయవచ్చో నిపుణులు వివరించారు. కార్యక్రమానికి డాక్టర్ పి.చంద్రశేఖర్ సంధానకర్తగా వ్యవహరించారు.

## మహారాష్ట్రలో బిజెపి చారిత్రాత్మక విజయం పట్ల

# మాజీ ఎమ్మెల్సీ మాధవ్ హర్షం...

### ..మహారాష్ట్ర బీజేపీ కూటమి నాయకులకు అభినందనలు

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంపట్ల ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ సి పివిఎన్ మాధవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయం సాధించిన శాసన సభ్యులకు శుభాకాంక్షలు, ప్రజలు చూపిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తాను ఎన్నికల ఇంచార్జ్ గా వ్యవహరించిన అల్గే ప్రాంతంలో గల లాతూర్,బీడ్ జిల్లాల్లో గల అన్ని నియోజకవర్గాల్లో కూడా నూరు శాతం బిజెపి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పట్ల మాధవ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తనకు బాధ్యతలు అప్పగించిన బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు విశ్వాసంతో ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు భారతదేశం అభివృద్ధి పథంలో ముందంజ వేస్తుందనే నమ్మకానికి సంకేతమని మాధవ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచదేశాల్లో భారతదేశాన్ని ముందువరుసలో నిలిపిన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ఎన్నికల ప్రచారంలో తనతో కలిసి కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ మరియు బీజేపీ ముఖ్యనేతలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇంత బాధ్యతారాహిత్యమా?

### ఘాట్ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంపై గంటా అసంతృప్తి

### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకూడదని ఆదేశం

**పద్మనాభం, నవంబర్, 23, ప్రభాతవార్త**

అనంత పద్మనాభస్వామి దీపోత్సవ సమయానికి ఘాట్ రోడ్డు, కలశ ప్రతిష్ఠ పనులు పూర్తి చేయలేకపోవడం పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష మందికి పైగా భక్తులు వచ్చే ఉత్సవం పట్ల ఇంత బాధ్యతారాహిత్యంగా ఉంటే ఎలా అని నిలదీశారు. "తమాషాలు చేస్తున్నారా? చాతకాకపోతే మానేసి వెళ్లిపోండి. దీపోత్సవానికి నెలరోజులు ముందే ఘాట్ రోడ్డు పనులు పూర్తి చేస్తామని పుడింగుల్లాగా చెప్పారు. ఇప్పటికిప్పుడు తారు రోడ్డు వేస్తే బాగుంటుందా?" అని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. కాంట్రాక్టర్, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో అనుకున్న సమయానికి పనులు పూర్తి కాలేదని, వచ్చే నెలలో ఘాట్ రోడ్డు, కలశ ప్రతిష్ఠ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అతి పెద్ద పండుగకు వచ్చే ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకూడదన్నారు. వేలాది గా వచ్చే వాహనాలకు ఇబ్బంది కలుగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. దీపాలు వెలిగించే తొలిమెట్టు దగ్గర ఎక్కువ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆ ప్రాంతంలో సాధ్యమైనంత ఎక్కువ ఖాళీ ప్రదేశాన్ని వదలాలని తెలిపారు. భరతనాట్యం, కోలాటం వంటి ప్రదర్శనలు ఏర్పాటు చేసి స్థానిక కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ప్రాథమిక వైద్యం సహా అత్యవసరం కోసం అంబులెన్స్ లను సిద్ధం చేసుకోవాలని, భక్తులకు సేవలందించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని గంటా శ్రీనివాసరావు చెప్పారు. మహిళలు ఎక్కువగా పాల్గొనే ఉత్సవం కావడంతో మహిళా పోలీసులను ఎక్కువ సంఖ్యలో ఉంచాలని, మహిళలకు టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్టమైన పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం, హెల్ప్ లైన్లు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా దీపోత్సవం పోస్టర్ ను గంటా విడుదల చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాథుర్, నార్త్ ఏసీపీ అప్పలరాజు, ఈపీడీసీఎల్ డీఈ పోలాకి శ్రీనివాస్, ఎం.పి.డి.ఓ. ఎం.విజయ్ కుమార్, సింహాచలం దేవస్థానం ఏఈఓ రాజేంద్రకుమార్, ఏఈ రాంబాబు, పద్మనాభస్వామి దేవస్థానం ఈఓ నానాజీ, కూటమి నాయకులు కోరాడ రమణ, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, లీలావతి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అనంత పద్మనాభస్వామి వారిని దర్శించుకున్నారు.

## పిల్లల్లో సృజనాత్మకత పెరగడానికి

# పుస్తక పఠనం ఎంతో అవసరం

## ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నంలో 5వ వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్ ను ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్**

**విశాఖపట్నంలో పాఠకులకు సాహిత్య సంస్కృతిని అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ఫెస్ట్ ను నిర్వహించిన నిర్వాహకులను అభినందించిన ఎంపీ శ్రీభరత్.**

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

రచయితలు, కథా వేదికల సమక్షంలో 5వ వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్ ను ఈ రోజు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ ఘనంగా ప్రారంభించారు. ఈ రెండు రోజుల ఉత్సవంలో సుమారు 80కి పైగా ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. వీటిలో క్రియేటివ్ రైటింగ్ వర్క్‌షాప్‌లు, కథా విన్యాసాలు, నాటక ప్రదర్శనలు, ఇలస్ట్రేటర్ వర్క్‌షాప్‌లు, రచయితలతో పుస్తక సంతకాలు వంటి అనేక విశేషాలు ఉన్నాయి. ఈ సందర్భంగా శ్రీభరత్ గారు తన వ్యక్తిగత పుస్తక ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. "నేను 12వ ఏట "హ్యారీ పోటర్ అండ్ ది ఛాంబర్ ఆఫ్ సీక్రెట్స్" పుస్తకం ద్వారా పుస్తకాల ప్రపంచంలోకి అడుగుపెట్టాను. అది కథలపై నాకు మరింత ఆసక్తి ని పెంచింది. కొత్త ప్రపంచాలను ఊహించేందుకు తోడ్పడింది, ఒంటరిగా ఉన్నప్పుడు తోడుగా నిలిచింది, అలాగే నా భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడింది," అని అన్నారు. పుస్తక పఠనం ప్రాముఖ్యతను గురించి ఫెస్ట్ లో పాల్గొన్న పిల్లలకు, వారి తల్లిదండ్రులకు శ్రీభరత్ సూచించారు. "పుస్తకాలు మన ఊహాశక్తిని పెంపొందిస్తాయి, మనసు ఏకాగ్రతగా ఉండేందుకు సహాయపడతాయి. అలాగే, తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య నాణ్యమైన సమయాన్ని గడపడానికి అద్భుతమైన మార్గంగా నిలుస్తాయి. ఇవి స్క్రీన్ టైమ్‌ను తగ్గించడంలోనూ సహాయపడతాయి," అని ఆయన అన్నారు. విశాఖపట్నంలో పాఠకులకు సాహిత్య సంస్కృతిని అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ఫెస్ట్ ను నిర్వహించిన నిర్వాహకులను ఎంపీ శ్రీభరత్ అభినందించారు. పిల్లలు, రచయితలతో ఆయన సంభాషించి, కథల ప్రపంచాన్ని అన్వేషించమని ప్రోత్సహించారు.

## కత్తి పూడి వద్దకు చేరుకున్న

# కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పాదయాత్ర

### మేళతాళాలు నడుమ స్వాగతం పలికిన టి ఎన్ టి యు సి నాయకులు

**గాజువాక, నవంబర్, 23, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేలు కోరి విశాఖపట్నం నుండి భద్రాచలం వరకు చేపట్టిన జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పాదయాత్ర 4వ రోజుకు చేరుకుంది. శనివారం ఉదయం 5గం లకు తిరిగి అన్నవరం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర కత్తిపూడి మీదుగా పత్తిపాడు వద్ద సాయంత్రం ముగిసింది. తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి లో పాదయాత్రకు సంఘీభావం తెలుపుతు మంగళవాయిద్యాల మధ్య ఎమ్మెల్యే సత్యప్రభరాజా ఆధ్వర్యంలో కాకి గోవిందరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మేలు కోరి చేపట్టిన ఈ పాదయాత్ర నేటితో కిలోమీటర్లు పూర్తి అయ్యిందని అన్నారు. పాదయాత్ర కు తెదేపా శ్రేణులు, టి ఎన్ టి యు సి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు మద్దతు తెలుపుతూ ఆశీర్వచనాలు అందిస్తున్నారని,ఇది చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి భద్రాద్రి రాముని చెంతకు చేరుకొని చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రావాలని కోరుతూ మ్రొ క్కు కున్న మ్రొ క్కు తీర్చుకుంటానని తెలిపారు. టిఎన్టియుసి రాష్ట్ర ఉపాఅధ్యక్షులు వెన్నాశివ, తోకాడ తెదేపా మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఏ వి వి సత్యనారాయణ, ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను,కెలంగి జనార్దన్,లక్ష్మీబాబు,కీర్తి కుమార్ గొల్లపల్లి సుబ్రహ్మణ్యం,గ్రామ పెద్దలు తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ప్రముఖ రసాయన శాస్త్రవేత్త ప్రదీప్ గీతం సందర్శన

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, పద్మశ్రీ మరియు శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ కెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్ టి. ప్రదీప్‌ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని శనివారం తేది.23.11.2024 న సందర్శించారు.ప్రొఫెసర్ ప్రదీప్ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర రంగంలో తన అవగాహన, నైపుణ్యాలను గీతం అధ్యాపకులతో పంచుకున్నారు. విద్యార్థులు, ఫ్యాకల్టీ, పరిశోధకులందరికీ ప్రేరణగా నిలిచారు. గీతం లోని అధునాతన మూర్తి ప్రయోగశాలలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, గీతం ఫ్యాకల్టీ డవలప్ మెంట్ విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ, గీతం విశిష్ట ప్రొఫెసర్ లు డాక్టర్ టాటా, డాక్టర్ రవికుమార్, డాక్టర్ జగదీష్ పాల్గొన్నారు. గీతంలో జరుగుతున్న పరిశోధనలను వివరించారు.

## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి : ఎంపీ సీఎం రమేష్

**అనకాపల్లి, నవంబర్, 23, ప్రభాతవార్త**

మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా స్వయం సమృద్ధి సాధించాలని అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీ.ఎం రమేశ్ సూచించారు. శిక్షణ పొందిన 54 మంది మహిళలకు శనివారం అనకాపల్లిలో ఓఎన్జీసీ వారు సి ఎస్ ఆర్ నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీ.ఎం రమేష్ పంపిణీ అనంతరం మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షేక్ నూర్ భాషా షరీఫ్ అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ సొసైటీ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఓఎన్జిసి ప్రతినిధులు చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్ఎస్ రామారావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్యాంనాథ్, కార్పొరేషన్ చైర్మన్లు పీల గోవింద సత్యనారాయణ, మల్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, టీడీపీ సీనియర్ నాయకులు దాడి రత్నాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, శ్రీరామ్ మూర్తి, పీవీఎస్ఎన్ రాజు స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తెగల హక్కులు , చట్టాల అంశంపై

## సీఐడీ ఆధ్వర్యంలో వర్క్ షాప్

### ముఖ్య అతిథిగా హాజరైన శంఖబ్రత బాగ్చీ

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

గిరిజన తెగల హక్కులు, చట్టాల పై అందరికీ అవగాహన ఉండాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. చట్టాల పై అవగాహన లేకపోవడం వల్ల తమ హక్కులను సాధించుకోవడంలో చాలామంది వెనుకబడి ఉన్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేరపరిశోధన విభాగం (సీఐడీ) అధిపతి అడిషనల్ డిజిపి రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాల మేరకు విశాఖ పట్నం సీఐడీ రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో శనివారం ఏయూ కన్వెన్షన్ హాల్ సమీపంలో సాగరిక ఫంక్షన్ హాలులో గిరిజన తెగల హక్కులు , చట్టాలు అనే అంశం పై ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చాలామంది కి చట్టాల పై అవగాహన లేకపోవడంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం వారి హక్కులను సాధించుకోవడంలో కూడా విఫలమవుతున్నారని చెప్పారు. సరైన సమయంలో ఈ వర్క్ షాప్ నిర్వహించడం గర్వనీయమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో చాలామంది అతిథులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారని పేర్కొన్నారు. ఎవరికోసం అయితే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందో వారు తమ హక్కుల సాధన కోసం చట్టాల పై అవగాహన కోసం మరింతగా తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. సీఐడీ రీజనల్ అధికారి, అడిషనల్ ఎస్పీ డాక్టర్ ప్రేమ్ కాజల్,ఆధ్వర్యంలో సీఐడీ డిఎస్పీ కె.కుమార స్వామి పర్యవేక్షణ లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈకార్యక్రమంలో ఇతర వక్తలు ఎస్సీ అండ్ ఎస్టీ పి.ఓ.ఏ యాక్ట్ గూర్చి, ట్రైబ్స్ కేసుల రిజిస్ట్రేషన్ గూర్చి, ఇన్వెస్టిగేషన్లో, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, హక్కుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు-సిఐడి , రీజినల్ ఆఫీసు , విశాఖపట్నం, వారు కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు పరీక్ష నిర్వహించి వారికి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ క్రైమ్స్ ఎడిసిపి ఎం. మోహనరావు, విశాఖపట్నం సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్,డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు, ఏయూ లా కాలేజ్ హెడ్ ఎన్. బి చంద్ర కళ ,ఏయూ సైన్స్ అండ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సెల్ మెంబెర్స్ అండ్ ఎన్.జీవోస్ ఆర్.మాధవీ, పి.మల్లేశ్వరావు, ఏ.రాజబాబు డి.శామ్యూల్, సీఐడీ మాజీ స్పెషల్ పిపి నమ్మి శ్రీనివాస రావు,శ్రీ పాక సత్యనారాయణ అలాగే పలువురు సీఐలు ఎస్సైలు సీఐడీ స్టాఫ్ ఏయూ లా కాలేజ్,ఏయూ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్, ఏయూ ఇంజినీరింగ్ కాలేజ్ ల విద్యార్థులు,వివిధ ఎన్జీవోస్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్‌పై అవగాహన పెంచుకోవాలి

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

పర్యావరణ హిత సౌరవిద్యుత్ పై అందరూ అవగాహన పెంచుకోవాలని రాజ్యసబ సభ్యులు రెన్యూవబుల్ ఎనర్జీ పార్లమెంట్ కమిటీ సభ్యుడు గొల్ల బాబురావు పిలుపునిచ్చారు. ఏపీ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏయూ గ్రౌండ్స్ లో రీ నెక్స్ట్ సోలార్ రెన్యూవబుల్ ఎనర్జీ ఎక్స్‌పో 2024 కార్యక్రమాన్ని ఈపీడీసీఎల్ సీఎండి పృధ్వీ తేజ్‌తో కలిసి ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీపై పెద్ద మెఉత్తంలో కేటాయింపులు చేస్తున్నాయన్నారు. సోలార్ ఎనర్జీపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సోలార్ ఎనర్జీలో విశాఖను మెఆడల్ జిల్లాగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. పృధ్వీ తేజ్ మాట్లాడుతూ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు కోసం ప్రధాన మంత్రి సూర్యఘర్ యెఆజన పదకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకానికి మంచి ఆదరణ లభిస్తోందని ప్రభుత్వం కూడా పెద్ద మెత్తంలో సబ్సిడీ ఇస్తోందని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ వ్యవస్థ పెట్టుకునే వారి సంఖ్య పెరుగుతోందని ఈపీడీసీఎల్ పరిధిలో 4లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఎక్స్‌పోలో విశాఖ ప్రజలు పాల్గొని ఆవగాహన పెంచుకోవాలని కోరారు. సుమారు 40 ప్రముఖ సౌర విద్యుత్ తయారీదారులు వ్యాపారులు సరఫరాదారులు ఎక్స్‌పో లో స్టాళ్లను ఏర్పాటు చేశాయన్నారు. విద్యుత్ పై సలహాలు సందేహాలు తీర్చిడానికి నిపుణులు కూడా అందుబాటులో ఉన్నారన్నారు. తెలంగాణా సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ బాబు మాట్లాడుతూ దేశంలో కోటి ఇళ్లకు సబ్సిడీతో కూడిన రుణాలతో సౌర విద్యుత్ ఏర్పాటు కు సూర్యఘర్ పదకం ప్రకటించిన ప్రధాని మెఆడీకి కృతజ్ఞతలన్నారు. సంగం ఏపీ ఉపాధ్యక్షులు నాగరాజు, కోశాధికారి జయబాబు సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు అతిధులుగా స్వాగతం పలికారు. నిర్వాహకుల్ని అక్కడి వారంతా అభినందించారు.

## వైభవ్ విశేష జ్యూయలరీ

# కలెక్షన్ ప్రదర్శన, అమ్మకం

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

వైభవ్ జ్యూయలర్స్ నవంబర్ 23, 24 తేదీలలో లార్డ్స్ హాల్ వెల్‌కమ్ హెూటల్ డీవీ గ్రాండ్ బే, విశాఖలో విశేష ప్రైవేట్ ప్రదర్శన , అమ్మకం జరుగునని తెలిపారు. ఈకార్యక్రమానికి విశేష అతిథులుగా ఎ.అలేఖ్య , కె స్నేహా , సిఎండి భారతమల్లిక రత్నకుమారి గ్రంధి , డైరెక్టర్ శనివారం ప్రారంభించారు. ఈప్రదర్శనలో 5లక్షలలోపు ఇన్‌స్పైర్డ్ , హ్యాండ్ క్రాఫ్టెడ్ క్యూరేటెడ్ కలెక్షన్‌ను మునుపెన్నడూ చూడని శ్రేణిని ప్రదర్శించారు. ఈప్రదర్శన ఆదివారం రాత్రి 9గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. వినియెఆగదారులు ఈ ప్రదర్శన వీక్షించి ఈ అవకాశాన్ని వినియెఆగించుకోవలసిందింగా వైభవ్ సంస్థ చైర్‌పర్సన్ గ్రంధి మల్లికా మనోజ్ కోరారు.

## పోలీసు కమిషనర్‌కి

# వినతిపత్రం అందజేసిన ఏపీ టూరిజం

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఏపీ టూరిజం ఫోరమ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిదులు విశాఖ పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చి ని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఛాంబర్స్ టూరిజం కమిటీ చైర్మన్ ఏపిటిఎఫ్ టిటిఏఏ ప్రెసిడెంట్ కె విజయ్‌మెఆహన్ త్వరగా డబ్బు సంపాదించే ఫ్లై బ్కైనైట్ ట్రావెల్ ఏజెంట్ గురించి మాట్లాడుతున్నారు. తక్కువ అమ్మకం ప్రధాన కారకాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఈ ఏజెంట్లు త్వరలో అదృశ్యమవుతారని మేము గుర్తించగలమన్నారు. పదివేల సంవత్సరాల పురాతనమైన జియెఆ హెరిటేజ్ సైట్ నేచురల్ ఆర్క్ రక్షణ అనేక ఇతర భారతదేశ జియెఆ హెరిటేజ&సైట్‌ల మాదిరిగానే మంగమారిపేట బీచ్‌లో సహజంగా ఏర్పాడిన ఆర్చ్‌లు అనూహ్యమైన కారణం అని అన్నారు. తీరం వెంబడి వేల సంవత్సరాల గాలి ఇసుక చర్య ఫలితంగా ఏర్పడిన తోరణం నేడు ప్రమాదకర స్దితిలో ఉంది ప్రజలు అక్కడికి చేరుకోవడం పెళుసుగా ఉండే నిర్మాణాలపై ఎక్కడం ఒకప్పుడు ఏకాంతంగా ఉన్న బీచ్ సందర్శకులతో కిటకిటలాడిరది. కొందరు భౌగోళిక ప్రాముఖ్యత లేదా పెళుసైన సహజ వంపు ఫెన్సింగ్ స్పష్టమైన సంకేతాలు లేకపోవడంతో సందర్శకులు పెద్ద సంఖ్యలో అక్కడ గుమిగూడారు ఇటీవల అక్కడ రద్దీ హెరిటేజ్ పరిరక్షకులు భూవిజ్ఞన శాస్త్రవేత్తల లో ఒక హెచ్చరికను పెంచింది. ఫోటోగ్రాఫర్‌లు సైట్‌లో అద్దెకు అందుబాటులో ఉన్నారు. తొట్లకొండ ఒక 2బిసి సైట్ 2000 సంవత్సరాల పురుతన ప్రదేశం అని చారిత్రక స్మారక ,పురావస్తు ప్రదేశాలు అవశేషాల చట్టం 1960ప్రకారం రోఇత స్మారక చిహ్నం పోలీసు అవుట్‌పోస్టులు నిఘా కెమెరాలు లేకపోవడం నేరాల రేటును పెంచింది.తొట్లకండభౌద్ధమతంలో జంటలను రాజీపడే స్దితిలో చిత్రీకరించి, వారిని బెదిరించి డబ్బులు దండుకున్న ఘటనలు ఉన్నాయి. నేడు ఈ వారసత్వ ప్రదేశం ప్రేమికులకు మద్యపాన ప్రియలకు చోటుగా మారింది. ఇటీవల కొండపై జరిగిన అత్యాచార ఘటన ఈ వారసత్వ సంపదను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులను భయాందోళనకు గురిచేస్తోంది. గత ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల నేడు మనం టూరిజం 50శాతం నష్టపోయాం, దసరా పండుగ సమయంలో వంద శాతం ఆక్యుపెన్సీ ఉన్న పర్యాటక ఈ ఏడాది 35శాతం నుంచి 60శాతం కి పడిపోయింది. పూరీ వంటి ఇతర ప్రదేశాలకు మార్చారు ఇది బీచ్‌లో పర్యాటకులను కూర్చోవడానికి వీలు కల్పిస్తుంది. రాత్రి అంతా విశాఖ వచ్చే పర్యాటకులందరూ అరుకు వెళ్లి అర్ధరాత్రి తిరిగి వచ్చి బీచ్ లో విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారు. పవన్‌కార్తీక్, ధీరజ్, శ్రీనివాస్ కుమార్, విమల జైన్ లాల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## నిఫ్ట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### క్యాంపస్ అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం అన్నాజీ శర్మ

**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**




హైదరాబాదుకు చెందిన నిఫట జూల్కె 2025 నుంచి ప్రారంభించనున్న విద్యాసంవత్సరాలనిక అడ్మిషన్లును విద్యార్థులు సద్వినియెఆగం చేసుకోవాలని క్యాంపస్ అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం అన్నాజీశర్మ కోరారు. ఈమేరకు శనివారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ టెక్నాలజీ భారత ప్రభుత్వ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఐఐటీలు ఐఐఎంల వంటి కోర్సులు కోసం భారత పార్లమెంట్ చట్టం ప్రకారం ఏర్పాటు చేయబడిన ప్రధాన సంస్థ అని తెలిపారు.నిఫ్ట్ సంస్థ డిగ్రీలను ప్రధానం చేస్తుందన్నారు. డిజైన్, మేనేజ్మెట్ టెక్నాలజీ ప్రీమియర్ ఇన్స్టిట్యూట్‌గా ఉద్భవించిందని అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాలలో ఫ్యాషన్ వ్యాపారంలో నాయ కత్వ స్థానాలను చేపట్టడానికి నిపుణుల ను తయారు చేస్తుందని వివరించారు. నిఫ్ట్ దేశవ్యాప్తంగా 19వృత్తిపరంగా నిర్వహించబడే కేంద్రాల నెట్వర్క్ ఉందన్నారు.రూ. నుంచి 10లక్షల వేతనాలతో ఉద్యోగాలు ప్రపంచ దేశాల్లో నిఫ్ట్ లో చదువుకున్న వారు పని చేస్తున్నారన్నారు. చేనేత హస్త కళా వస్తువులు క్రాఫ్ట్ బజార్ వుంటుందని ప్రపంచ దేశాల్లో పదో ర్యాంక్ వున్న సంస్థ నిఫ్ట్ అని తెలిపారు. ఈసమావేశంలో జాయింట్ డైరెక్టర్ అవినాష్, అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్ పాల్గొన్నారు.

# ఒక్రిడ్జ్ 16వ వార్షిక క్రీడా పురస్కార దినోత్సవం



**విశాఖపట్నం, నవంబర్, 23, ప్రభాతవార్త**

ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విశాఖ 16వవార్షిక క్రీడా పురస్కార దినోత్సవ ముగింపు కార్యక్రమాన్ని అత్యంత శోభాయానంగా జరుపుకుంది. ఈసందర్భంగా విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే కాన్వాస్ పెయింటింగ్‌లతో ప్రత్యేక దృష్టి ఆకర్శించిన విజువల్ ఆర్ట్ ప్రదర్శన ఏర్పాటు చేశారు టెక్వాండో శిక్షణ డ్రిల్ ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలతో నిండినదిగా సాగింది. ఈకార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్కైలా భమిడిపాటి ప్రారంభించారు. రెసిలియన్స్ అనే సంవత్సరానికి సంబంధించిన థీమ్ ను ప్రతిభింబిస్తూ ప్రసంగం చేశారు. ఈకార్యక్రమానికి ప్రధాన అతిదిగా ఈస్టర్న్ నేవల్ కమాండ్‌లోని ఎలక్ట్రికల్ ట్రయల్స్ అండ్ మెఆడిఫికేషన్ యూనిట్ అధికారి కెప్టెన్ దివాకర్ శంకర్ హాజరైయ్యారు. క్రీడా ఉత్సవాలు ఒక వారం ముందుగానే వివిద వయసు గ్రూపులకు అనుగుణంగా పోటీలతో ప్రారంభమయ్యాయి. ఆరంభ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక ప్రతిభను ప్రతిబింబించే నృత్యాలు సంగీతం, కళాత్మక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈప్రదర్శనలో విద్యార్థుల కృషి పట్టుదలను స్పష్టంగా చూపించాయి. చివర్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన హౌస్‌కు రోలింగ్ ట్రోఫీ అందజేశారు విజతలను ప్రతిభను సమర్పణను గుర్తిస్తూ మెడల్స్ పురస్కారాలను పంపిణీ చేయడం ద్వారా ఈకార్యక్రమం ముగిసింది. ప్రిన్సిపాల్ శ్కైలా భమిడిపాటి మాట్లాడుతూ మా విద్యార్థులు చూపించిన క్రమశిక్షణ పట్టుదల పట్ల మేము ఎంతో గర్విస్తున్నాము అని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరకూ తెలిసేలా ప్రచారం చేయాలి

అధికారిని నియమించాలని తెలిపారు.హొ మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి పథకాన్ని లబ్దిదారులకు అందించాలని తెలిపారు.హొ పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 38 శాఖల ద్వారా 58 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పథకాలు పూర్తిగా అమలు చేసి, ఎక్కువ మంది లబ్దిదారులకు అందించి అనకాపల్లి జిల్లాను ఆదర్శజిల్లాగా నిలపాలని అధికారులకు తెలిపారు. పారిశ్రామికంగా అనకాపల్లి జిల్లా ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు.హొ పథకాలు గూర్చి అధికారులు ముందుగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పథకాలు అమలు, నిధులు మంజూరు గూర్చి ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు తెలిపారు.హొ ప్రతిపాదనలు అందజేస్తే మంజూరుకు చర్యలుతీసుకుంటానని తెలిపారు.హొ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, ప్రతి పథకాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. సమావేశంలో సభ్యులుహొ వివిధ అంశాల గూర్చి చర్చిస్తూ రోడ్డు సదుపాయం లేని ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు. నాన్ షెడ్యూలు ఏరియాలోహొ గిరిజనులకు కూడా షెడ్యూలు ఏరియాలో వారికి అందజేసే పథకాలు, ప్రయోజనాలు అందేజేసేలా చర్యలకు ప్రతిపాదనలు చేయాలని తెలిపారు. 20 సంవత్సరాల క్రితం వేసిన సిమెంటు రోడ్లు పాడయినాయని, వాటి స్థానంలో కొత్త రోడ్లు మంజూరుకు ప్రతిపాదనలు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలిహొ అందుకుగానుహొ మండలం నుండి ప్రతి గ్రామంలో కావలసిన మౌలిక సదుపాయాలు ప్రతి పాదనలు పార్లమెంటు సభ్యులకు అందించాలి. అన్ని గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలు నిర్మాణం చేపట్టాలి. ప్రతి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి. స్కిల్ డెవలప్మెంటు కు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు వివరాలు శాసనసభ్యులకు తెలియజేయాలి. ప్రతి నియోజకవర్గంనుండి 200 మందికి శిక్షణ యివ్వాలి. పట్టణ, గ్రామీణంలో మంజూరైన గృహాలు, హౌసింగుకాలనీలలో విచారణ చేపట్టాలి. అనర్హులను తొలగించి,హొహొ అర్హులకు మంజూరు చేయాలి.

**ఆయుష్మాన్ భారత్ పథకం పై ప్రచారం చేయాలి. ఆరోగ్యకార్డులు ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలి**

అనకాపల్లిలో మార్చినాటికి డయాలసిస్ సెంటరు ఏర్పాటుకు చర్యలు. కిడ్నీ వ్యాదిగ్రస్తులు గల గ్రామాలలో అందుకు గల కారణాలను తెలుసుకోవాలి. నీటి పరీక్షలు నిర్వహించాలి.హొ అవసరమైన ప్రతి గ్రామంలో మంచినీటిశుద్ధి పథకం ఏర్పాటుకు పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ హామీ ఇచ్చారు.హొ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర, ఎన్ ఎన్ ఎం పథకాల ద్వారా వ్యాపారాలు చేసుకొనుటకు,హొ యూనిట్ల ఏర్పాటుకు లక్ష మంది లబ్దిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి నియోజకవర్గంలో యూనిట్ల ఏర్పాటుకు లీడ్ బ్యాంగు ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహణ. జిల్లాలో పాడయిన 182 స్కూలు భవనాల స్థానంలోహొ కొత్త భవనాలు నిర్మించాలి. స్కూలు భవనాల రిపేర్లకు ప్రతిపాదనలుహొ అందించాలి. అనకాపల్లి- అగనంపూడి రోడ్లు పనులు వెంటనే పూర్తిచేయాలని పార్లమెంటు సభ్యులు తెలిపారు. ఫ్లై ఓవర్ల నిర్మాణానికి డిపిఆర్ లు సమర్పించాలి. అవసరం ఉన్న ప్రతి దివ్యాంగునికి ఉపరకణాలు అందించాలి. దివ్యాంగుల లబ్దిదారులు ఎంపిక, ఉపకరణాల పంపిణీపై పరిమితిలేదు. దొంగ సర్టిఫికెట్లపై దివ్యాంగుల పెన్షను తీసుకుంటున్న వారిపైన, సర్టిఫికెట్లు మంజూరు చేసిన డాక్టర్లపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ జె. సుభద్ర, చోడవరం శాసనసభ్యులుహొ కె.ఎస్.ఎన్.రాజు, యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి శాసనసభ్యులుహొ పంచకర్లహొ రమేష్ బాబు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ లు ప్రగడ నాగేశ్వరరావు, పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక రూరల్, అక్కిరెడ్డిపాలెం, స్టీల్‌ప్లాంట్, లంకెలపాలెం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 27-11-2024 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

వీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట విశాఖపట్నం, ఫోన్ నెం. 98483 06312

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మేలుకోట జీయర్ స్వామి



నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారిని కర్ణాటక రాష్ట్రం మేల్కోటకు చెందిన శ్రీ త్రిదండి శఠగోప ముని చిన్న రామానుజ జీయర్ స్వామి వారు శనివారం ఉదయం సందర్శించారు. మేల్కోటలో ప్రసిద్ధ ఆశ్రమానికి ఉత్తరాధికారిగా ఇటీవల సన్యాసాశ్రమం స్వీకరించిన శ్రీ త్రిదండి శఠగోపముని చిన్న రామానుజ జీయర్ స్వామి వారికి పూర్వాశ్రమంలో ఉపమాక శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం తో ఉన్న అనుబంధం కారణంగా శనివారం ప్రత్యేకంగా స్వామివారిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు పల్లకిలో భగవద్ రామానుజుల వారిని, మనవాళ్ళ మహామునులను, శఠారిలను పల్లకీలో వేంచేపు చేసి సాంప్రదాయ మర్యాదలతో ప్రత్యేకంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులు ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద ప్రత్యేక అర్చనది కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద స్వామివారి శేష వస్త్రములు తీర్థప్రసాదములను ప్రధాన అర్చకుడు వరప్రసాద్ ఆచార్యులు వీరికి అందజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారి విశేషాలను భగవంతుని భక్తులు ఎలా దర్శించాలనే విషయంపై జియ్యర్ స్వామి అనుగ్రహాభాషణం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు, శ్రీవైష్ణవ భక్త బృందానికి చెందిన నందూరి వెంకట రాజగోపాల్ ఆచార్యులు, నున్న సుభాష్, ఉపమాక పవన్ కుమార్ ఆచార్యులు, పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వైభవ వెంకటేశ్వరుని కళ్యాణం..

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండల కేంద్రంలో కొలువై యున్న కలియుగ అవతార పురుషుడు శ్రీ వైభవ వెంకటేశ్వరుడు గోదాదేవిల కళ్యాణం శుక్రవారం కనుల పండుగగా జరిగిందని ఆలయ ధర్మ కర్త బొలిశెట్టి గోవిందరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్వామి వారి తొమ్మిదవ సంవత్సర తిరు కళ్యాణోత్సవాల్లో భాగంగా ఎదురు సన్నాహం. తిరువీది, సేవలో భాగంగా భారీ ఊరేగింపు జరిగింది. దివ్య కల్యాణ మహోత్సవం కనులారా జరిగింది. భక్తుల జయజయ ద్యానాల మధ్య కోలాటాలు, తాడుపెద్ది, సంబరాలు మధ్య స్వామి వారి ఊరేగింపు గోవింద నామస్మరణతో గ్రామ పుర వీదులు మార్మోగాయి. స్వామి వారి కళ్యాణం వేద పండితుల వేదమంత్రోచ్చరణ మధ్య కమణీయంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం కు భక్తులు తండోపా తండాలుగా తరలి వచ్చారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా విశేష అలంకరణ చూసిన భక్తులు పరవశించి పోయారు. కల్యాణ శోభ ఉట్టి పడేలా స్వామి వారిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలల నుండి అనేక మంది భక్తులు తరలి వచ్చారు. కొణతాల శ్రీనువాసరావు. ప్రజాప్రతి నిధులు, అధికారులు. స్వామి వారిని దర్శించు కున్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలంలోని గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పేరిచర్ల శ్రీరామ్మూర్తి రాజు సహకారంతో 20 మందికి క్రీడా కారులకు క్రీడా ఏకరూప దుస్తులను శ్రీపతి రాజు చేతులు మీదుగా శనివారం పాఠశాల ఆవరణలో అందజేశారు. వ్యాయామ ఉపాద్యాయుడు కుందూరు రాజు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగన్న దొర అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏకరూప దుస్తులతో పాటు పాఠశాలకు అవసరమగు కంప్యూటర్, ప్రింటర్, బీరువాను జిజ్జూరి సతీష్ తండ్రి నారాయణ రాజు పాఠశాలకు సంయుక్తంగా అందజేశారు. గ్రామ పెద్దలు రాము రాజు. అచ్యుత రామరాజు, రామకృష్ణ రాజు,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొట్టా బాలాజీ, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరుని దర్శించుకున్న కంబాల జోగులు

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఇన్చార్జ్ కంబాల జోగులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త బొలిశెట్టి గోవిందు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయనతోపాటు మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామరావు, నక్కపల్లి వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు శీరం నరసింహామూర్తి, మధు రాజు, కొణతాల శ్రీను, జిల్లా ఐటీ పబ్లిక్ వింగ్ అధ్యక్షులు పోతంశెట్టి రాజేష్, వైస్ ఎంపీపీలు చోడిపిల్లి అప్పన్న, వివిధ గ్రామ సర్పంచ్లు ముఖ్య నాయకులు దర్శించుకున్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష దాతలకు సత్కారం..



నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని అయ్యప్ప సేవా సంఘం తిమ్మాపురం ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా అయ్యప్ప స్వాములకు ప్రత్యేక బిక్షను దాతలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు శనివారం సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఉప్పలం గ్రామానికి చెందిన పీఠం స్వాములు బిక్ష ఏర్పాటు చేయగా వారిని సేవా సంఘం ఘనంగా సత్కరించారు.

## జగన్ అవినీతి సప్త సముద్రాలు దాటింది : మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ

అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త



అన్యాయం, ఆశ్రిత పక్షపాతం, అవకాశవాదం, అధికార దాహం, అహంకారం,జగన్ రెడ్డికి పంచప్రాణాలతే అవినీతి ఆయన ఆరో ప్రాణం అని, ఆయన అవినీతి ఇపుడు సప్త సముద్రాలు దాటిందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారం పెరిగిందని, రాష్ట్రం పరువు మర్యాదలు, సప్త సముద్రాలు దాటిపోయిందని, జనం పొట్ట కొట్టి తన కడుపు నింపుకోవడంలో ఆరితేరిన జగన్ అంతు పంతులేని అక్రమార్జన తో యావత్ భారతదేశానికి తలవంపులు తీసుకొచ్చారని అన్నారు. విద్యుత్ ఒప్పందాల మధ్య 1750 కోట్లు మేసిన జగన్ లంచావతారం విశ్వరూపాన్ని అమెరికా దర్యాప్తు సంస్థ వెలుగులోకి తెచ్చిందని, అవినీతి గడ్డిమేసి అధిక ధరలకు ఆదాని కరెంటు కొనుగోలుకు సై అన్న జగన్ రెడ్డి మూలంగా ప్రజలపై పడిన అదనపు భారం అక్షరాల లక్ష పదివేల కోట్లు అని అన్నారు. ఇప్పటికే జగన్ రెడ్డి అవినీతి వల్ల విద్యుత్ వినియోగదారులపై తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచారని అన్నారు. ఆర్థిక నేరాలకు బ్రాండ్ అంబాసిడర్ గా పేరు మోసిన జగన్ రెడ్డి మీద 11 సిబిఐ కేసులు 9 ఈడీ కేసులు ఉన్నాయని మరో 31 కేసులు కోర్టులో ఉన్నాయని, 43 వేల కోట్లు అక్రమార్జన పోగేసారని, దర్యాప్తు సంస్థలే నిగ్గు తేల్చేయని అన్నారు. ప్రస్తుత పరిణామాలు దృష్ట్యా వైసీపీకి భవిష్యత్తు లేదని, వైసీపీకి సానుభూతిపరులుగా ఉన్న కొద్దిమంది కూడా ఎఫ్ బి ఐ కేసుతో ఆశలు వదులుకుంటున్నారని అన్నారు.

## అక్రమంగా గోవుల తరలింపు.. స్వాధీన పరుచుకున్న పోలీసులు

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



గుట్టు చప్పుడు కాకుండా జాతీయ రహదారి పై అక్రమంగా మూగజీవాలను తరలిస్తుండగా నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాలకు చెందిన పోలీసులు ఆయా జాతీయ రహదారి పరిధిలో శుక్రవారం శనివారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా పెద్ద ఎత్తున గోవులు లారీలు పట్టుబడ్డాయి. సీఐలు కే. కుమార్ స్వామి, ఎల్. రామకృష్ణ నేతృత్వంలో ఎస్సైలు విభీషణరావు, సన్నిబాబులు తోటి సిబ్బందితో కలిసి ఈ గోవులు వాహనాలను పట్టుకున్నారు. ఈ మేరకు సీఐలు మాట్లాడుతూ విజయనగరం జిల్లా అలమండ ప్రాంతం నుంచి తుని ప్రాంతానికి 46 ఆవులను తరలిస్తుండగా వాహనాలు పట్టుబడ్డాయని, ఇదే కాకుండా రెండు కంటైనర్లతో 44 ఎద్దులు 111 ఆవులు హనుమాన్ జంక్షన్ వైపు తరలిస్తుండగా పట్టుపడ్డాయని, ఆ వాహనాలను పరిశీలించగా 19 మూగజీవాలు చనిపోయి ఉన్నాయని గుర్తించామని తెలిపారు. కేసులు నమోదు చేసిన అనంతరం మెడికల్ సిబ్బంది పర్యవేక్షణ మేరకు గోసాలకు ఆవులను తరలించామని వారు తెలిపారు. ఈ తనిఖీల్లో పలువురు సిబ్బంది ఉన్నారు.

## పెదగుమ్ములూరు ఉన్నత పాఠశాలను ఉప విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు ఉన్నత పాఠశాలలో ఉపవిద్యశాఖాధికారి పెన్నాడ అప్పారావు శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయించి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 సాధించి అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఆకాక్షించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు విలువలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినపుడు మాత్రమే మంచి సమాజాన్ని నిర్మించగలమని తెలియజేశారు.

## టీడీపీ సభ్యత్వంలో దూసుకుపోతున్న రాజయ్యపేట

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం రాజయ్యపేట పంచాయతీ పరిధిలో బోయపాడు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి గంగరాజు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వాలు నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున కొనసాగుతుంది. ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, రాజయ్యపేట, రాజయ్యపేట పేట టిడిపి నాయకులు ఉన్నారు.

## ఆకట్టుకున్న ఎన్డిఆర్ఎఫ్ అవగాహన కార్యక్రమం

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



ప్రకృతి విపత్తులు, ప్రమాదాల సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలపై కెపాసిటీ బిల్డింగ్ అనే కార్యక్రమంపై స్థానిక జూనియర్ కళాశాలలో ఎన్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగత్తలపై ప్రజలను అప్రమత్తం చేయుటకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్.డి.ఆర్.ఎఫ్) 10వ బెటాలియన్ టీం కమాండరు వై.సత్యనారాయణ శనివారం తెలిపారు. పదవ ఎన్డిఆర్ఎఫ్ బెటాలియన్ కమాండెంట్ వివిఎన్ ప్రసన్నకుమార్ లు కలసి జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నవంబరు 11వ తేదీ నుండి 27వ తేదీ వరకు షెడ్యూలు ప్రకారం కోస్తా తీర మండలాలలో గల గ్రామాలు, పాఠశాలలు పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కమ్యూనిటీ అవేర్నెస్ కార్యక్రమం ద్వారా ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు నివారణ నిర్వహణపై చేయకూడనివి, ఉరుములు, మెరుపు, దుమ్ము, వడగండ్ల వాన, కుంభవృష్టి బలమైన గాలులు వీచునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ శిక్షణ ద్వారా పలు ప్రయోగాలను ఇచ్చారు.ఈ మేరకు ఆర్డిఓ వివి రమణ, ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి, ఉపతాహసిల్దార్ అన్నాజీరావు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వో కామరాజు పర్యవేక్షణలో ఈఎన్డిఆర్ఎఫ్ బృందాలు పలు లోతైన విషయాలు విపత్కరమైన పరిస్థితులు జరిగినప్పుడు ఈ విధంగా వాటిని జయించవచ్చు మన చుట్టూ ఉన్న వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అనేది పూర్తిస్థాయిలో ప్రయోగం ద్వారా చేస్తూ వివరించారు. ఈ మాక్ డ్రిల్ ప్రత్యేకంగా విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి , హేమలత, స్కూల్ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్ ,అడ్డూరి లోవరాజు, కొప్పిశెట్టి జగదీష్, నగిరెడ్డి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## అర్హత కలిగిన రైతులకు అన్యాయం జరగదు : ఆర్డీవో వివి రమణ

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా అర్హత కలిగిన రైతులకు భూసేకరణ జరుగుతున్న గ్రామాల పరిధిలో పరిహారం విషయంలో ఎటువంటి అన్యాయం జరగదని ఆర్డిఓ వివి రమణ చెప్పారు. నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయనను స్థానిక విలేకరులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ భూములకు సంబంధించిన పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రైతులకు సంబంధించిన పూర్తి అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని ఆ మేరకే పరిహారం విషయంలో నిర్ణయాలు ఉంటాయని ఎవరు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని చెప్పారు. ఆయనతోపాటు తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి, ఉప తాసిల్దార్ అన్నాజీ రావులు ఉన్నారు.

## కలెక్టర్ విజయకృష్ణన్ని కలిసిన మల్ల సురేంద్ర

అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త



నేడు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్, డెవల ప్మెంట్, కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర కలెక్టర్ విజయకృష్ణన్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర కలెక్టర్తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త పెన్షన్లు ప్రక్రియ మొదలవుతున్నందున పెన్షన్ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, గత ప్రభుత్వంలో చిన్నచిన్న కారణాలు చెప్పి, నిజమైన లబ్ధిదారుల్ని పెన్షన్ నుంచి తొలగించారని, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నీ అందేలా మా వంతు కృషి చేస్తామని, అధికారులందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, కలెక్టర్ గారికి సురేంద్ర వివరించారు, అనంతరం గవర కార్పొరేషన్ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మల్ల సురేంద్రను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా సత్యసాయిబాబా 99వ జయంతి ఉత్సవాలు

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



భగవాన్ సత్యసాయిబాబా వారి 99వ జయంతి ఉత్సవములు నక్కపల్లిలో భగవాన్ సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు.నక్కపల్లి భజన మండలి తోపాటు మండలంలోని వేంపాడు, నెల్లిపూడి తదితర గ్రామాల్లో ఉన్న ఆయా భజన మండలి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈనెల 19న ప్రారంభమైన కార్యక్రమాలలో ముందుగా మహిళాదినోత్సవం నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణం, నారాయణ సేవ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. బాలలదినోత్సవం,సత్యసాయి యువజన దినోత్సవం, సత్యసాయి సేవా దినోత్సవం, గార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా శనివారం బాబా జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం పెద్దఎత్తున నక్కపల్లితో పాటు అన్ని ప్రాంతాల్లో నిర్వహించారు. శని వారం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా ముందుగా భజనమండలినందు సత్యసాయి వ్రతాలను,, అన్నప్రసాద వితరణ వంటివి చేశారు.నగర సంకీర్తన నక్కపల్లి పురవీధుల్లో నిర్వహించిన అనంతరం ఊంజల్ సేవ, మహాహారతితో పాటు వేలాది మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వ హించి ప్రసాదవితరణ చేశారు. సాయంత్రం పురవీధుల్లో చిన్న పలకలు స్వామివారిని ఊరేగించారు. స్థానిక భజనమండలి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతీరోజు, ఓంకారం, సుప్రభాతం,నగరసం కీర్తన, వంటి కార్యక్రమాలను చేశారు.సత్యసాయి భక్తులుదూరప్రాంతాలనుండి పాల్గొని బాబావారి ఆశీస్సులు ను అందుకున్నారు. భజనమండల సభ్యులతోపాటు హాలో ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు : సబ్ డిఎఫ్ఓ సునీల్ కుమార్

గొలుగొండ నవంబర్ 23, ప్రభాతవార్త



నర్సీపట్నం డివిజన్ పరిధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేస్తున్నట్లు సబ్ డి ఎఫ్ ఓ సునీల్ కుమార్ తెలిపారు. కృష్ణదేవిపేట రేంజ్ పరిధిలో 70000 మొక్కలు పెంచే విధంగా రెండు నర్సరీలు అటవీశాఖ నిర్వహణలో మరొక నర్సరీ ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఏర్పాటు చేసేందుకు అన్ని సిద్ధం చేశామన్నారు. కృష్ణాదేవిపేటలో ఏర్పాటుచేసే నర్సరీ 20000, గొలుగొండలో ఏర్పాటు చేసే శ్రీ లో 25000 మొక్కలు పెంచేందుకు స్థలాన్ని పరిశీలించారు. కలపేతర మొక్కలు, పండ్ల మొక్కలు, సరుగుడు, టేక్ బెడ్లు నర్సరీలో పెంపకం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలను పెంచేందుకు ప్రధాని తీస్తున్నామని, అలాగే అటవీ భూమిలో పెంచే విలువైన గన్నరి, మద్ది రోజ్ వుడ్, టేక్, నల్ల మద్ది, తెల్ల మద్ది మొక్కలు కూడా వీటితోపాటు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటి ఉద్దేశం రైతుల భూముల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను ఎరుగుదనాటి పెంచాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎందుకు తగిన ప్రణాళిక కూడా సిద్ధం చేశామని ఆమోదం వచ్చిన వెంటనే నర్సరీలు ఏర్పాటు చేస్తామన్నారు. రేంజ్ అధికారి శ్రీనివాసరావు, డిఆర్ఓ సత్యనారాయణ, బిఓఎఫ్బి ఓ ఏరుకులమ్మ ఎరుకులమ్మ పాల్గొన్నారు.




## అంబరాన్ని తాకిన అంబలం పూజ..

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త



నక్కపల్లి ఎన్టీఆర్ కాలనీలో ఉన్న బొడ్డ మహేష్ ఇంటి వద్ద శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున నిర్వహించిన అంబలం పూజ అంబ రాన్ని తాకింది మండలంలోని చుట్టుపక్క గ్రామా ల నుంచి వేలాదిమంది మాల ధారణ ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలివ చ్చి శరణం అయ్యప్ప అంటూ మారుమోగించారు. ఈ అమ్మను పూజలో పట్టణానికి చెందిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణతో పాటు అల్లాడ కుటుంబీకులు, పలువురు పాల్గొన్నారు. పేద పండితులు ఈ పూజా కార్యక్రమాన్ని కన్నులువైపుగా నిర్వహించారు.



## సమస్య పరిష్కారానికి ఆర్డిఓకి వినతి

నక్కపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో బద్ది వీధిలో రోడ్డుపై డ్రైనేజీ నీరు ఉన్న సంఘటనపై చర్య తీసుకోవాలని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్తో పాటు పలువురు గ్రామస్తులు ఆర్డీవో వివి రమణకు వినతి పత్రం అందజేశారు. ఎన్నో రోజుల నుంచి ఈ బద్దివీధి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం జరగలేదని తక్షణమే స్పందించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఆర్డీవో తక్షణమే సర్వే చేయమని ఆదేశించారు తాసిల్దార్ ఆర్ నరసింహామూర్తి ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన..

ఎలమంచిలి నవంబర్ 23 ప్రభాతవార్త



పట్టణములో శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులచే ట్రాఫిక్ ఎవేర్నెస్ నినాదాలుతో ఎల మంచిలి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎల మంచిలి ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ పాల్గొని, పట్టణ ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి తెలియజేశారు. ఈ సందర్భం గా విద్యార్థులు హెల్మెట్ ఉన్న వాహనదారులకు స్మైలింగ్ బ్యాడ్జ్ ఇచ్చారు. హెల్మెట్ లేని వాళ్ళకి రోజ్ ఫ్లవర్ ఇచ్చి హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రిషికేశ్ దాస్ మాట్లాడుతూ చాలా రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా ట్రాఫిక్ నిబం ధనలు పాటించకుండా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల్ని పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఐ రమణ ,ఏ సి ఓ పట్నాయక్, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాస్, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, ఏవో ప్రకాష్ , ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ఏటికొప్పాకలో బండిమాంబ జాతర..



ఎలమంచిలి నవంబర్ 23 ప్రభాతవార్త:

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏటికొప్పాక బండిమాంబ జాతరకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఉత్సవ కమిటీ సభ్యులు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వేలాదిగా భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని ప్రముఖులు అమ్మవారిని దర్శించినందుకు వస్తున్న నేపథ్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై ఉపేంద్ర భద్రతా చర్యలు చేపట్టారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## ఘనంగా సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు..

ఎలమంచిలి నవంబర్ 23 ప్రభాతవార్త



భగవాన్ పుట్టపర్తి సత్య సాయిబాబా 99 వ జన్మదిన వేడుకలు పట్టణంలోని కోర్టు పేట సత్యసాయి మందిర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సత్సంగాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు స్థానిక న్యాయవాదులు కె.శ్రీనివాస్, శ్రీనివాస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు

## బాలుర వసతి గృహంలో స్వచ్ఛత హీ సేవ..



గొలుగొండ నవంబర్ 23, ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం గొలుగొండ బీసీ బాలుర వసతి గృహంలో నిర్వహిం చారు. వసతి గృహంలో పరిసరాల పరి శుభ్రత, పిచ్చి మొక్కలు తొలగింపు వ్యర్థా లను ఏరువేత కార్యక్రమం చేపట్టి చెత్తను మొత్తం డంపింగ్ యార్డ్కు తరలించారు. అలాగే హాస్టల్కి వెళ్లే రోడ్డు మురుకు కాలువ శుభ్రపరచి వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేశారు. ప్రతి శనివారం నిర్వహించే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో మండలంలో వారానికి ఒక గ్రామాన్ని శుభ్ర పరిచే కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని మండల పరిపాలన అధికారి బి వెంకట సత్యనారాయణ మూర్తి, వెలుగు ఏపీఎం కరుణానిధి, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ,పిఓపిఆర్డి శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి టీవీ రమణతో పాటు వివిధ పంచాయతీల కార్యదర్శిలు, పారిశుద్ధ్య కార్మికులు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ కార్యక్రమానికి కదిలిన గ్రామాలు..

నక్కపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త




మండలం లోని వుద్దండపురం నక్కపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని శుభ్రపరచుకునేందుకు ఆ గ్రామ ప్రజలు ఒక్కసారిగా కదిలారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ఈవో పిఆర్ డి మజ్జి శ్రీనివాసరావు నేతృత్వంలో సర్పంచులు పొడగట్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి వెంకటరమణ, ఉప సర్పంచ్ వీసం రాజు, ఎంపీటీసీ బచ్చల రాజు తదితరులు కలసి గ్రామం చుట్టూ ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు తొలగించడం సీసీ కాలవలు పూడికలు తీయించడం సిసి రోడ్లు స్లీపింగ్ చేయడం కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. నక్కపల్లి ఈవో మూర్తి, కార్యదర్శి సత్యనారాయణ ,సచివాలయ సిబ్బంది, ఎనర్జీఎస్ సిబ్బంది ఉన్నారు.

## స్వచ్ఛతా హీ కార్యక్రమంలో పరిశుభ్రత



కసింకోట,నవంబర్ 23, ప్రభాతవార్త

స్వచ్ఛతా హీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో హైస్కూల్లో పరిశీరాలు పరి శుభ్రము చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి కుమార్, ఏపీవో శ్రీను వాసు, పిఓపిఆర్డి వెంకట లక్ష్మి, హౌసింగ్ ఏఈ శ్రీనువాసరావు, పం చాయతీ కార్యదర్శులు సత్య రావు,సచివాలయ పోలీస్ గీత, డిజిటల్ అసిస్టెంట్ హారిణి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రవ్వలగుడ ఆశ్రమం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిడి



అరకులోయ, నవంబర్ 23, ప్రభాత వార్త

మండలం లోని రవ్వలగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి సంచాలకులు ఎల్ రజిని శుక్రవారం రాత్రి సందర్శించి, విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలించారు. స్టడీ హావర్ లో విద్యార్థులకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యార్థులకు అందించిన మెనూపై ఆరా తీశారు. ముందుగా నిర్దేశించిన ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మెనూను అందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఈ సందర్భంగా డి డి అడిగి తెలుసుకున్నారు.

## ఇక కొయ్యూరులో యూనియన్ బ్యాంక్?

### జాతీయ బ్యాంకుకై ఎదురుచూస్తున్న వినియోగదారులు

కొయ్యూరు నవంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొయ్యూరులో యూనియన్ బ్యాంక్ బ్రాంచి ఏర్పాటు కానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే యూనియన్ బ్యాంక్ శాఖ అధికారులు మండల కేంద్రాన్ని పరిశీలించి, బ్యాంక్ ను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. వేల సంఖ్యలో వినియోగదారులు గల మండల కేంద్రమైన కొయ్యూరులో నేటికీ జాతీయ బ్యాంకు లేదు. స్థానికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఒకటే బ్యాంకు వినియోగదారులకు ఆధారం. అయితే మండల కేంద్రంలో జాతీయ బ్యాంకు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎప్పటినుండో కోరుతున్నారు. గతంలో మండల కేంద్రంలో అప్పటి ఐటిడిఎపిఓ హరినారాయణన్ ప్రత్యేక చొరవతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు దాదాపు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే ఈ లోగా పిఓ హరి నారాయణన్ ఆకస్మిక బదిలీ కావడంతో ఆ సన్నాహాలు అంతటితో ఆగిపోయాయి. మండలంలోని శరభన్నపాలెం పేరిట ఇండియన్ బ్యాంక్ ఉన్నప్పటికీ, అది గొలు గొండ మండలం, కృష్ణదేవి పేటలో నడపబడుతోంది. మండల కేంద్రం పరిసర గ్రామాల వినియోగ దారులు జాతీయ బ్యాంకు సేవల కొరకై కృష్ణదేవి పేటలోని ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైనే ఆధారపడుతున్నారు. అయితే అనూహ్యంగా మండలంలోని ఆడాకులలో మాత్రం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెలకొల్పబడటం గమనార్హం. ఇక మండల కేంద్రంలో జాతీయ స్థాయి బ్యాంక్ ఏర్పాటు ఒక కలే అనుకుంటున్న సమయంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్న ఖివార్తఖి స్థానిక బ్యాంకు వినియోగదారుల్లో జాతీయ ఆశలను చిగురింప చేస్తోంది.

## చాపరాయిలో పర్యాటకుల సందడి

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 23ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రాలు చాపరాయి జలపాతం, అంజోడా సిల్క్ ఫారం ప్రాంతాల్లో శనివారం మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యటాకులు తరలివచ్చారు. దీంతో ఆ ప్రాంతంలో సందడి నెలకుంది. చాపరాయి జలపాతం వద్ద పర్యటకుల కుటుంబ సమేతంగా స్నానాలు చేస్తూ సెల్ఫీలు, ఫొటోలు తీసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. చాపరాయిలో దొరుకుతున్న బ్యాంబు చికెన్ కవ పుల్లలు కొనుగోలు చేసి కుటుంబ సమేతంగా తిన్నారు. దీంతో ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారాలకు ఆర్థికంగా లాభలు వస్తున్నాయని చిరు వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకై అభ్యంతరాల స్వీకరణ

పాడేరు నవంబర్ 23 ప్రభాతవార్త

పాడేరు వైద్య కళాశాలలో జనరల్ డ్యూటీ అటెండెంట్(జీడీఏ), జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ మొదలగు నాలుగు కేడర్ల పోస్టుల భర్తీకై ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల ముందు అభ్యర్థుల నుండి అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డి.హేమలత శ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ అభ్యంతరాలను నేరుగా గాని, రిజిస్టర్డు పోస్ట్ ద్వారా గాని పంపవచ్చు అని ఆమె తెలిపారు. తదుపరి ఆ అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించి తుది యోగ్యత జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలను ఈనెల 24 సాయంత్రం గం. 5 లోపు స్వీకరించడం జరుగుతుందన్నారు. కాగా పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 256 వివిధ పారామెడికల్ మరియు మినిస్టీరియల్ పోస్టులకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్దతిలో 34 కేడర్లలో ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేయుటకు గాను గత ఏడాది నవంబర్ 30న నోటిఫికేషన్ వెలువరించిన విషయం తెలిసిందే. అదేవిధంగా అభ్యర్థుల పరిశీలన, 19 క్యాడర్లకు సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 26న రెండో జాబితా విడుదల చేసిన విషయము తెలిసిందే. ప్రస్తుతం వాటిలో నాలుగు క్యాడర్లకు సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి ఈ అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈ ప్రకటనలో తెలిపారు.

## మిషన్ మోడ్‌లో జనన ధృవీకరణ పత్రాలు జారీ చేయండి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, నవంబర్ 23, ప్రభాతవార్త:



జనన ధృవీకరణ పత్రాలను మిషన్ మోడ్ లో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్అధికారులను ఉత్తర్వులు జారీ చేసారు. ఒక సంవత్సరం దాటిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రాల కోసం అందిన దరఖాస్తులు ఆధార్ కారణంగా గ్రామ సచివాలయాల్లో తిరస్కరిస్తున్న విషయం జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన నేపథ్యంలో కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఒక సంవత్సరం వయస్సు దాటిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు, మరణించిన వ్యక్తులకు మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధిత మండల అధికారులు వెంటనే ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఆయ్యేలా చూడాలన్నారు. లబ్దిదారుల సమస్యలతో తహశీల్దార్లు, సబ్ కలెక్టర్లు వీటిని ఆమోదించాలని స్పష్టం చేసారు. సంబంధిత పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు మిషన్ మోడ్‌లో 10 రోజుల్లో సంబంధిత కసరత్తు పూర్తి చేయాలని, అదే దరఖాస్తులను తహశీల్దార్లు మూడు రోజుల్లోగా సబ్ కలెక్టర్లకు సమర్పించాలని, సబ్ కలెక్టర్లు వాటిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు వచ్చినప్పుడల్లా ఈ అనుమతులను 3 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ విధయంలో తేడాలుంటే తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. 22 మండలాల పరిధిలో సర్వే ప్రకారం 16,047 లేట్ బర్త్ సర్టిఫికెట్లు అవసరమున్నట్లు గుర్తించడం జరిగిందని, మండలాల వారిగా జాబితా పంపించడం జరిగిందని వాటిపై లీకటీవీ, తహశీల్దార్ వెంటనే చర్యలు తీసుకుని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## జిల్లా లాభాపేక్ష రహిత సంస్థల ఫోరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం

పాడేరు నవంబర్ 23, ప్రభాతవార్త



కలెక్టరేట్ కార్యాలయంలో నమోద చేస్తున్న అన్ని స్వచ్ఛంద సంస్థలు లకు,సీ ఎస్ఆర్ మరియు లాభాపేక్షలేని సంస్థలకు జిల్లా లాభాపేక్ష రహిత సంస్థల ఫోరం ప్రారంభోత్సవానికి ఆహ్వాని స్తున్నట్లు శనివారం జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ ఒక ప్రకటన లో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల29న మధ్యాహ్నం 4.00 లకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఫోరం ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ అధ్యక్షతన ఖిడిస్ట్రిక్ట్ నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ఫోరమ్ ప్రారంభోత్సవ అనతరం స్వచ్ఛంద సంస్థలు, సిఎస్ఆర్ మరియు లాభాపేక్షలేని సంస్థ ప్రతినిధులుతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఏఎస్ దినేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కీలకోపన్యాసం చేస్తారని అన్నారు. పూర్తి వివరాలకు జి.నారాయణ రెడ్డి ని 81067 97474 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలియజేశారు.

## 26న కలక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

అరకులోయ, నవంబర్ 23, ప్రభాతవార్త



కార్మికులు సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో విజయ వంతం చేయాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం స్థానిక సభ్యులు తయారీ కేంద్రం వద్ద ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి జే భగత్ రాం మాట్లాడుతూ కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కార్మికులు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు గిరిజన సంఘాలు పిలుపు మేరకు ఈ నెల 26న కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతంలో పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, జీవో నెం.3 చట్టబద్ధత కల్పించాలని, కాఫీ రైతులు పండిస్తున్న పంటకి గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని అన్నారు. పెద్ద ఎత్తున కార్మికులు, కాఫీ రైతులు కదలి రావాలని కోరారు. సిఐటియు మండల నాయకులు సింహాద్రి, సోప్ యూనిట్ నాయకులు పద్మ, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సంపదలో 80 ఆదివాసులదే!



పాడేరు,నవంబర్23,ప్రభాతవార్త:

గిరిజన గురుకుల అధ్యాపక ఉపాధ్యాయులు పాడేరు ఐ.టీ.డి.ఏ ఎదురుగా చేస్తున్న న్యాయమైన పోరాటానికి దండకారణ్య ఉద్యోగ సమితి,దండకారణ్య విమోచన సమితి,దండకారణ్య విద్యార్థి సమితి నాయకులు సంఘీబావం ప్రకటించాయి. గురుకుల గురువులు చేసే న్యాయమైన భవిష్యత్ పోరాటానికి కూడ మా సంపూర్ణ మద్దతూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్రకమిటి ప్రతినిధి మాణిక్యం మాట్లాడుతూ భారతదేశ జాతీయ సంపదలో 80 ఆదివాసి ప్రాంతానిదేనని మరీ గిరిజన గురుకుల పాఠశాల కళాశాలల్లో పని చేస్తున్న గురువులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వలేరా! అని ప్రశ్నించారు. భారతదేశ జాతీయ సంపదలో 80 ఆదివాసులదని కానీ భారత దేశ నిరుపేదల జాబితాలో కూడ 80 ఆదివాసులుగా ఉండటం, గమనార్హం, బాధాకరమని, ఘోరమని, ఈ సంపద ఎక్కడికి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి సమాజాన్ని నిర్మించాలంటే గురువులది ప్రధాన పాత్రాని అలాంటి గురువులకు రోజు వారి కూలీలకు ఇచ్చే జీతం కంటే దయనీయంగా రూ.9000/, 10,000/ రూపాయలు నెలసరి జీతమిచ్చి పాలక యంత్రాంగం శ్రమదోపిడికి పాల్పడుతూ చేతులు దులుపుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడలేని విదంగా అవుట్ సోర్సింగ్ విధానంతో రకరకాల పేర్లతో గిరిజన గురుకులాలను నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు అధికారంలో ఉంటే ఒకలాగా, ప్రతిపక్షంలో ఉంటే మరోలా ఒకరి తర్వాత ఒకరు పోటీపడుతూ గురుకుల గురువులను అన్యాయం చేస్తున్నారని అన్నారు. కనుక ఇకనైనా క్రొత్త ప్రభుత్వం గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అధ్యాపక, ఉపాధ్యాయా మనోభావాలను గౌరవించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞాప్తి చేశారు. సమాన పనికి సమాన వేతనం, త్వరలో చేపట్టే డి.ఎస్.సి మినహాయించాలని, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి సి.ఆర్.టీలుగా పరిగనించి సర్వీస్ రెగ్యులరైజ్ చెయ్యాలని డిమాండ్ కేంద్ర కమిటి సభ్యుడు మాణిక్యం డిమాండ్ చేశారు. దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడా ఆనందరావు, ముఖ్య కార్యదర్శి ధనుంజయ్, కార్యదర్సులు, రాజాబాబు, సమన్వయ కర్తలు మోహిని, ఆనందకుమారి, ప్రభాకర్ దండకారణ్య విమోచన సమితి నాయకులు కవడం కాసులమ్మ, వెంకాయమ్మ, దండకారణ్య విద్యార్థి సమితి నాయకులు ప్రసాద్,నందిని హాజరైనారు.

## సిపిఎం అల్లూరి జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని గోడ పత్రిక విడుదల

అరకులోయ, నవంబర్ 23, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా ప్రథమ మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఆ పార్టీ అరకులోయ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల చేసారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కె రామారావు మాట్లాడుతూ వచ్చే నెల 4, 5 తేదీల్లో పాడేరు లో అల్లూరి జిల్లా ప్రథమ మహాసభలు జరుగుతాయన్నారు. అల్లూరి జిల్లా ను సమగ్ర అభివృద్ధి చేయాలని, విద్యా, వైద్యం, జివో నెంబర్ 3,చట్టబద్ధత కల్పించాలని, 1 బై 70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, కాఫీ రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని, పివిటిజిలకు సీఎం జన్మన్ ఇల్లులు 5 లక్షలు వరకు పెంచాలని, అంత్యోదయ కార్డు అందరికీ ఇవ్వాలని, గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందలు రద్దు చేయాలని, పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని, పిఎం జన్మన్ స్కీం లో ప్రతి ఒక్క ఆదివాసులకు ఇల్లులు మంజూరు చేయాలన్న తదితర సమస్యలపై జిల్లా మాహాసభ దిశ నిర్దేశం చేయబోతుంది. జిల్లా మహాసభ విజయవంతనికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ఆదివాసి గిరిజనులు ఆర్థిక సాయం అందించి విజయవంతనికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. . గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జన్ని, భగత్రం, గత్తుం బుజ్జిబాబు, పి. బాలదేవ్, కె.మగన్న, ఓ. అప్పలస్వామి ఉన్నారు.

## గంజాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 23ప్రభాతవార్త



గ్రామాల్లో గంజాయిని నిర్మూలించి గంజాయి రహిత గిరిజన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో ముందుకెళ్లామని ఎస్సై సంతోష్ కుమార్ పిలుపు నిచ్చారు. స్థానిక పోలీసు స్టేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గంజాయితో జీవితాలు నాశనం అవుతున్నాయని చెప్పారు. అమాయక గిరిజనులను ఆసరగా చేసుకుని ప్రైవేటు వ్యక్తులు గంజాయి సాగు, రవాణా చేస్తూ అస్తులు కూడబెడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగణంగా గంజాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సమన్వయం చేసుకుని సాగు, రవాణాతో కలిగే అనార్థాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. యువత ఉన్నత చదువులకు తోడ్పాటునిచ్చి వారిని ప్రోత్సాహన్నివ్వాలని ఆయన కోరారు.

## సభ్యత్వంతోనే కార్యకర్తలకు భరోసా

డుంబ్రిగుడ,నవంబర్ 23ప్రభాతవార్త



టిడిపి సభ్యత్వంతోనే కార్యకర్తలకు భరోసా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు టి సుబ్బారావు అన్నారు. మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆ పార్టీ నాయకులతో శనివారం నిర్వహించారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి పని చేస్తోందన్నారు. రూపాయి కిలో బియ్యంతో తెదేపా దశాబ్దాలుగా ప్రజల మదిలో నిలిచిందన్నారు. పార్టీ కల్పిస్తున్న సభ్యత్వంలో భాగస్వాములై బీమాను పొందాలని ఆయన కోరారు. అరకు అసెంబ్లీ సభ్యత్వ నమోదు సమన్వయకర్త రాజ్ కుమార్, కితలంగి బూత్ ఇన్చార్జిలు చంటి, బాలక్రిష్ణ, నర్సయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

రంపచోడవరం, నవంబర్ 23, ప్రభాతవార్త



అసెంబ్లీలో మంత్రి బాల వీరాంజనేయ స్వామి వాలంటీర్ల విషయంలో ప్రజలకు అసత్యాలు చెప్తుంటే చంద్రబాబు మోనంగా ఉండడాన్ని తప్పు పడుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం రంపచోడవరం ఐటిడిఏ వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శాంతి రాజు,వాలంటీర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చవలం, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2023 ఆగస్టు తర్వాత వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా 2024 మే వరకు వేతనాలు ఎలా చెల్లించారని ప్రశ్నించారు. ఎన్నికల విధుల నుండి వాలంటీర్లను తప్పించాలని హైకోర్టుకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో ప్రజలకు అసత్యాలు చెప్పడానికి మానుకోవాలని, మంత్రి బాల వీరంజనేయ స్వామి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లందరిని కొనసాగించి, 10వేలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కూటమినేతలకు ఓట్లు వేసి గెలిపిస్తే ఇలా అబద్ధాలు చెప్పి నమ్మకాన్ని పోగొట్టుకోవద్దని, అవసరమైతే వాలంటీర్లందరిని సమీకరించి ఐటీడీఏలు,కలెక్టరేట్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వాలంటీర్లు ఉద్యోగ భద్రత కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు మేము అధికారంలోకి వస్తే గ్రామ వార్డు వాలంటీర్లకు కొనసాగిస్తూ 5000 నుండి పదివేల రూపాయలు వేతనం ఇస్తామన్న హామీని అమలు చేయాలని, బలవంతంగా రాజీనామా చేసిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే భారీ ఎత్తున వాలంటీర్లను సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ల రంపచోడవరం మండల కార్యదర్శి కే వెంకన్న, కే భాను, ఎస్ కళావతి తదితర గ్రామ వాలంటీర్లు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చింతూరు ఏజెన్సీలో వాలంటీర్లు ర్యాలీ

చింతూరు నవంబర్ 23 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థ గురించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ,గ్రామ, వార్డు వాలంటీర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని 10 వేల వేతనహామీ నెరవేర్చాలని, జాబ్ చార్ట్ ప్రకటిం చాలని బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాస్‌లు పంపిణి

చింతూరు నవంబర్ 23 ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయ భాస్కర్ జన్మదిన సందర్భంగా శనివారం, చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చింతూరు శబరి ఒడ్డు ఎంపీపీ పాఠశాలలో భాస్కర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వించారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు స్విట్స్, బిస్కెట్లు పంచిపెట్టాడంతో పాటు మధ్యాహ్నం భోజనం చేయుటకు పిల్లలకు స్టీల్ ప్లేట్ లు, గ్లాస్ లు పంచిపెట్టిడం జరగింది. ఈ కార్యక్రమం లో సయ్యద్ ఆసీఫ్, సురేష్ చౌదరి, శ్రీరామ్ రెడ్డి,కట్ట శంకర్, శ్యామల వినోద్, రవికుమార్ ,మని,శేఖర్ స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఆశలురేపిన హైవే.. చూస్తే ఆగదు నవ్వే..!

### ఎన్ హెచ్516ఇ రోడ్డు పనుల తీరుపై స్థానికుల అసంతృప్తి



కొయ్యూరు నవంబర్ 23 ప్రభాతవార్త

ఏజెన్సీ వాసుల్లో ఎన్నో ఆశలు రేపిన ఎన్ హెచ్ 516ఇ రోడ్డు నిర్మాణ తీరు స్థానికులను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తోంది. దేవీపట్నం నుండి దాదాపు విజయనగరం వరకు నిర్మాణం అవుతున్న ఈ హైవే రోడ్డు, మండలంలోని కాకరపాడు నుండి చింతాలమ్మ తల్లి ఘాట్ మీదుగా కాట్రగడ్డ వరకు సాగుతుంది. హైవే రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని తెలియగానే స్థానికుల్లో ఎంతో సంతోషం వ్యక్తం అయింది. తమ గ్రామాలకు చేరువలో హైవే రోడ్డు నిర్మాణం సాగుతుందని చెప్పుకొని మురిసి పోయిన సందర్భాలు ఉన్నాయి. తీరా రోడ్డు నిర్మాణం తీరు చూసి స్థానికులు అవాక్కవుతున్నారు. ఎక్కువ మలుపులతో, చెప్పుకోదగ్గ నాణ్యత ప్రమాణాలు లేకుండా, పాత రోడ్డునే వెడల్పు చేసినట్టు ఉందని ఎద్దేవా చేస్తున్నారు. చింతాలమ్మ ఘాట్‌లో మలుపులు అన్ని తగ్గిపోయి, రోడ్డు స్ట్రెట్ గా వస్తుందని ఆశ పడ్డప్పటికీ, దాదాపు ఎక్కడి మలుపులు అక్కడే ఉంటూ, రోడ్డును వెడల్పు చేస్తుండటం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. ఇదేనా మనం ఊహించుకున్న హైవే రోడ్డు అంటూ నవ్వలేక నవ్వుకుంటున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణ పనులలో ఇటువంటి ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేదని, దీనితో పనుల్లో నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## మన్యంలో చలి పంజా

చింతపల్లి నవంబర్ 23, ప్రభాతవార్త



మన్యంలో చలి తీవ్రత పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఉదయం 9 గంటల వరకు మంచు వీడటం లేదు. సాయంత్రం ఐదు గంటల నుండి ప్రజలు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. చలి తీవ్రత నుండి ఉపశమనం పొందడానికి ఏజెన్సీ ప్రజలు కొన్ని వస్త్రాలను ఎక్కువగా కొంటున్నారు. దీంతో ఉన్ని వస్త్రాల విక్రయదారులకు, గిరాకి బాగానే ఉంటుంది. శనివారం జి.మాడుగులలో కనిష్టంగా 10.2 డిగ్రీలు, అలాగే అరకు వేలి 12.5, డుంబ్రిగూడ 12.6, అనంతగిరి 12.9, జీకే వీధి 13.0, హుకుంపేట 13.7, పెదబయలు 13.9, చింతపల్లి 14.0 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయినట్లు స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆ వల్ల అప్పలస్వామి తెలిపారు.

## కళాశాల ప్రాంగణంను సుందరవనంగా తీర్చిదిద్దుదాం.

అరకులోయ, నవంబర్ 23, ప్రభాతవార్త



అరకులోయలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణమును వచ్చే ఐదేళ్ల కాలంలో సుందరవణంగా తీర్చి దిద్దుదామని కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు పిలుపునిచ్చారు. శనివారం అరకలోయలో నూతనంగా నిర్మించిన మహిళ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తల్లి పేరున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కళాశాల సిపిడిసి కమిటీ, కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు వారి అమ్మ పేరుకు గుర్తుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. నూతన కళాశాల ప్రాంగణం ను రాబోయే 5 సంవత్సరాలలో సుందర వనంగా తీర్చి దిద్దాలని, అలాగే నూతన కళాశాల ప్రాంగణం అభివృద్ధి చెందుటకు గ్రామస్తులు, పెద్దలు, దాతలు ఎవరైనా అందజేయవచ్చనని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిడిసి సభ్యులు బేతా రాజారావు, దండకారణ్య జూనియర్ కళాశాల యాజమాన్యం శ్రీను బాబు, స్పోర్ట్స్ పాఠశాల ప్రిన్సిపల్ మూర్తి, పీవీవీ నారాయణ, రామరాజులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి ఒక ఉద్యానవనం వలే తయారుచేయాలని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సీనియర్ అధ్యాపకులు కే ధర్మారావు, డాక్టర్ బలరాం, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ స్వర్ణలత, పివివి ప్రసాద్, దివ్య మోనిక, అన్నపూర్ణ, ప్రణీత, సరస్వతి, లాలి కుమారి, సంధ్యారాణి, అఖిల్, శోభన్ మరియు అధ్యాపకేతర సిబ్బంది గోపాలకృష్ణ, సుందర్ రావు, చంటి, రిచా, సంగీత మరియు విద్యార్థినులు నాగ శ్రీ, విమల, శ్రీ దేవి, నీరజ పాల్గొన్నారు.

## సిమెంటు రహదారి నిర్మాణాలను సద్వినియోగం చేసుకోండి

చింతపల్లి నవంబర్ 23, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారిని సద్వినియోగం చేసుకోవాలని అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. ఆ పంచాయితీ కి చెందిన జంగం చెట్టు గ్రామంలో ఉపాధి హామీ పథకం నిదులతో నిర్మిస్తున్న 450 మీటర్ల సిమెంట్ రహదారి పనులను ఉపాధి హామీ ఉద్యోగులు, గ్రామస్తులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సరైన రహదారులకు నోచుకోని గిరి గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో సిమెంటు రహదారి నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ రహదారి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు, అదే క్రమంలో రహదారి నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు వి మచ్చ కొండ, కే గిరి, మాజీ ఎంపీటీసీ పోతురాజు, ఎన్ నూకరాజు, ఉంద్ర మల్లేశ్వరరావు, పి కామేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కీళ్ల నొప్పులతో బాధపడుతున్న మెరుగైన రోగులకు చికిత్స

చింతపల్లి నవంబర్ 23, ప్రభాతవార్త:



కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులకు చికిత్స అందిస్తున్నట్లు స్థానిక ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ జి. ప్రభావతి అన్నారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో మోకాలు అరుగుదల వల్ల నొప్పులతో బాధపడుతున్న గిరిజన మహిళలు ఆర్థోపెడిక్ వైద్యాధికారి డాక్టర్ ఈ. సాయి కృష్ణ ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా చికిత్స చేశారు. ఈ సందర్భంగా మెడికల్ సూపర్డెంట్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తొలిసారిగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యాధికారి ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు ఈ చికిత్స పొందాలంటే ప్రైవేట్ ఆస్పత్రిలో 40 వేల నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందన్నారు ఈ చికిత్స వల్ల కీళ్ల నొప్పులు తగ్గుతాయి అన్నారు గిరిజన ప్రాంతంలో కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులు ఏరియా ఆసుపత్రికి వచ్చి ఈ చికిత్సను పొందవచ్చునని ఆమె తెలిపారు ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా చికిత్స చేసిన ఆర్థోపెడిక్ వైద్యులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. వైద్యాధికారి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

గొలుగొండ నవంబర్ 23, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకల్లో భాగంగా పాతకృష్ణదేవిపేట బాబా ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. 99 జయంతి ఉత్సవాలలో భాగంగా బాబాకు నగర్ కీర్తన,నారాయణ సేవ, భజన కార్యక్రమం అజినమండలి ఆధ్వర్యంలో జరిపించారు. ఈ సందర్భంగా 60 మంది వృద్ధులకు దుప్పట్లో, చీరలను మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత వారం రోజుల నుండి ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నట్లు శ్రీ సత్య సాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రం పాతకృష్ణ దేవిపేట సాయి భక్తులు పివి రమణ తెలియజేశారు.

# పెండింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలి : డి.ఎస్.పిజిఆర్ మోహన్

గొలుగొండ నవంబర్ 23, ప్రభాతవార్త



పెండింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలని నర్సీపట్నం సబ్ డివిజన్ డి.ఎస్. పిజిఆర్ మోహన్ ఎస్ఐ రామారావుకు ఆదేశించారు. గొలుగొండ పోలీస్ స్టేషన్ ను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు, సిడి నమోదులు ఫైల్స్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ స్టేషన్లో విచారణలో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గంజాయి తరలింపులో విచారణలో ఉన్న ము కేసులు త్వరగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. అరెస్టులపై పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి నిత్యం పరిశుభ్రంగా ఉండాలని ఎస్సైకు సూచించారు. త్రిబుల్ రైడింగ్, అతివేగం, రికార్డులు లేకపోవడం చట్ట వ్యతిరేకంగా వ్యవహరించడం, లైసెన్స్ కలిగి ఉండకపోయినా తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గొలుగొండ పోలీస్ స్టేషన్ ను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు, సిడి నమోదులు ఫైల్స్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ స్టేషన్లో విచారణలో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గంజాయి తరలింపులో విచారణలో ఉన్న ము కేసులు త్వరగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. అరెస్టులపై పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి నిత్యం పరిశుభ్రంగా ఉండాలని ఎస్సై కు సూచించారు. త్రిబుల్ రైడింగ్, అతివేగం, రికార్డులు లేకపోవడం చట్ట వ్యతిరేకంగా వ్యవహరించడం, లైసెన్స్ కలిగి ఉండకపోయినా తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా ప్రమాదాలు నియంత్రణపై అవగాహన పెంచి నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

పాడేరు,నవంబర్23, ప్రభాతవార్త:



ఏపీ గురుకులాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పని చేయుచున్న, ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులు తమ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, తమ జీతభత్యాలను పెంపుదల చేయాలని, తమకు కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని, మినిమం టైం స్కేలు అమలు చేయాలని గత వారం రోజులుగా చేయుచున్న ధర్నా శిబిరంలో, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏ పీ జిల్లా కార్యవర్గం సందర్శించి, వీరు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వము తక్షణమే పరిష్కరించి ఈ ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చాలని, సంఘీభావం తెలుపుతూ మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎ పీ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ, గ్రామాలలో సామాన్య ప్రజలకు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు 300 రూపాయలు కూలితో పోల్చుకున్న ఏపీ గురుకులాల్లో పనిచేయుచున్న సిబ్బందికి ఇంతకంటే తక్కువ వేతనాలు అందిస్తూ ...నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం ఆశించడం శోచనీయమని, వీరికి 2022 పిఆర్సి ప్రకారం కనీస వేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శికొర్ర ధనుర్ జై, ఏపీటీఎఫ్ అల్లూరు జిల్లా శాఖ ఉపాధ్యక్షులు అంబిడి శ్యామసుందరం మాట్లాడుతూ మీరు చేయుచున్న న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏ పీ టి ఎఫ్ అల్లూరు జిల్లా శాఖ తరపున మీకు తోడుగా ఉంటామని తెలియజేయడం జరిగినది. ప్బి చిన్నారావు జిల్లా కార్యదర్శి ఎస్ శాంతి కుమారి జిల్లా కార్యదర్శి , ఎస్ ప్రభాకర్ రావు,ఎం సత్యరావు, బి సుశీల, ఎస్. అనిల్ కుమార్, ఎస్ భాస్కర రావుమరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోగి ప్రాణం కాపాడిన అంబులెన్స్ డ్రైవర్ కట్టప్పకు సన్మానం

వి.ఆర్.పురం, నవంబర్ 23, ప్రభాతవార్త



రోగి ప్రాణాలు కాపాడిన అంబులెన్స్ డ్రైవర్ ను కృతజ్ఞత భావంతో, ఘనంగా సత్కరించిన సంఘటన శనివారం రేఖపల్లి గ్రామంలో జరిగింది. ఇందుకు సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రేఖపల్లి గ్రామానికి చెందిన పుర ప్రముఖులు, ప్రముఖ రైతు, తెలుగుదేశం పార్టీ నాయకులు మామిడి రాజు, ఈనెల 11.వ తేదీన కారులో ప్రయాణిస్తు, తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకనపల్లి గ్రామం వద్ద స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయారు. ఇది గమనించిన ఆయన కుమారుడు వంశిగౌడ్ అధైర్య పడకుండా, హుటా హుటీన తన తండ్రిని కొత్తగూడెం వికేర్ ఆస్పత్రికి తరలించాడు. వెంటిలేటర్ సహాయం తో చికిత్స అందించినప్పటికి, రోగి పరిస్థితిలో మార్పు రాకపోవటంతో, వీకేర్ ఆపుపత్రి వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఎటైనా తీసుకొని వెళ్ళమని సలహ ఇచ్చారు. దీంతో భద్రాచలం పట్టణానికి చెందిన వెంటిలేటర్ సదుపాయం గల మహిశ్రీ అంబులెన్స్ సహాయంతో, రోగిని ఖమ్మం లోని ఆరోగ్య ఆసుపత్రికి అర్ధరాత్రి 2.గంటలకు తీసుకొని వెళ్లారు. అక్కడ నైట్ డ్యూటీ లో వున్న ఒక మహిళా డాక్టర్ అంబులెన్స్ వద్దకు వచ్చి,రోగిని పరీక్షించి,రోగి మరణించాడని తీసుకొని వెళ్ళమని సలహ ఇచ్చారు. దీంతో రోగి కుమారుడు వంశి గౌడ్ కొండంత దుఃఖంతో తన తండ్రి మరణించినట్లు బంధువులు, స్నేహితులకు సమాచారం ఇచ్చాడు. ఆతరువాత మరణ ధృవీకరణ పత్రం కోసం అదే అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్ళారు. ఆ సమయం లో రోగి మరణించలేదని, బ్రతికే ఉన్నాడని అనుమానించిన అంబులెన్స్ డ్రైవర్ కట్టప్ప తనదైన శైలిలో రోగికి అంబులెన్స్ లోనే సిపిఆర్ చేశాడు. దీంతో రోగిలో కదలిక మొదలైంది. వెంటనే అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రిలోకి పరుగెత్తుకొని వెళ్ళి, నైట్ డ్యూటీ డాక్టర్ ను అంబులెన్స్ వద్దకు పిలుసుకొని వచ్చాడు. రోగిని పరీక్షించిన ప్రభుత్వ వైద్యుడు, రోగి బ్రతికే ఉన్నాడని నిర్ధారించారు. ఆ సమయానికి ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్స్ ఖాళీ లేకపోవటంతో, అక్కడి నుండి నగరంలోని స్థంభాద్రి ఆసుపత్రికి హుటా హుటీన తరలించారు. 24.గంటల ల్లో రోగి స్పృహలోకి వచ్చాడు. పది రోజుల చికిత్స అనంతరం రోగి మామిడి.రాజు కోలుకొని ఇంటికి చేరుకున్నారు. బాధ్యత లేని ఒ డాక్టర్ ప్రాణాలతో ఉన్న రోగి మరణించాడని వెల్లడిస్తే, బాధ్యతగల అంబులెన్స్ డ్రైవర్ తన నైపుణ్యంతో సిపిఆర్ చేసి రోగికి ప్రాణం పోశాడు. కృతజ్ఞతా భావంతో డ్రైవర్ దంపతులకు సన్మానం....... తన ప్రాణం కాపాడిన అంబులెన్స్ డ్రైవర్ కట్టప్ప, ఆయన సతీమణి నవ్యశ్రీ (నర్సింగ్ టెక్నీషియన్) లను మామిడి.రాజు తన ఇంటికి పిలిపించుకొని కుటుంభ సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. అంబులెన్స్ డ్రైవర్ సేవలను రాజు కుటుంభ సభ్యులతోపాటు,మండలంలోని పుర ప్రముఖులు ప్రశంసించారు.

# బాదంతో కండరాల పనితీరు మెరుగు

ఆరిలోవ, నవంబర్ 23, ప్రభాతవార్త

బాదంపప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడటం నొప్పి, కండరాల దెబ్బతినడం తగ్గి వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుందని శాన్ డియాగో స్టేట్ యూనివర్సిటీలో వ్యాయామం పోషకాహార శాస్త్రాల ప్రొఫెసర్ డా॥ మార్క్ కెర్న్, మ్యాక్స్ హెల్త్‌కేర్‌లోని క్లినికల్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ విభాగం ప్రాంతీయ అధిపతి రితికాసమద్దర్ అన్నారు. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా సౌజన్యంతో ఇటీవల అధ్యయనం నిర్వహించామన్నారు. కరెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిందన్నారు. ఈ అధ్యయనం ప్రకారం వ్యాయామం తర్వాత కోలుకోవటాన్ని బాదం ఎలా ప్రభావితం చేస్తుందో, అన్వేషించే శాస్త్రీయ ఆధారాలను పెంచుతుందన్నారు.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా మారుతీనగర్ సుబ్రమణ్యం

ఆరిలోవ, నవంబర్ 23, ప్రభాతవార్త

విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జీ తెలుగు ప్రసారం చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం ఈ నెల 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటల కు ప్రసారమవుతుందన్నారు. సుబ్రమణ్యం(రావు రమేష్) గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందని ఆశిస్తాడు. అతని భార్య కళారాణి (ఇంద్రజ) ఇంటి నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. వారి కొడుకు అర్జున్ (అంకిత్ కొయ్య) కూడా నిరుద్యోగి. ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం బ్యాంకు ఖాతాలో రూ. 10 లక్షలు జమయ్యాయి.

# ప్లాస్టిక్ వినియోగం.. ప్రాణాలకు ప్రమాదం

గూడెంకొత్తవీధి నవంబర్ 23 ప్రభాతవార్త



ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలు దూరంగా ఉండాలని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు అన్నారు. శనివారం కలెక్టర్ దినేష్ కుమార్,ఐటీడీఏ పీవో అభిషేక్ ఆదేశాల మేరకు గాలికొండ పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ బుజ్జిబాబు సమక్షంలో సప్పర్ల వారపు సంతలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ రహితమే ఆరోగ్యానికి సూత్రమని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు కార్యక్రమంలో గాలికొండ సర్పంచ్ బుజ్జిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాలను ఆహ్లాదకరంగా ఉంచాలి : ప్రాజెక్టు అధికారి అభిషేక్

పాడేరు,నవంబర్23, ప్రభాతవార్త:




పాడేరు ఐటీడీఏ పరిధిలో పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తున్న సుందర ప్రదేశాలను, జలపాతాలను పరిశుభ్రంగా సమర్థవంతంగా నిర్వహించడానికి, స్థానిక సంస్థల ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రోజెక్ట్ అధికారి వి.అభిషేక్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ తదితరులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతగిరి,అరకు, దుంబ్రిగూడ, పాడేరు మరియు చింతపల్లి మండలాల పరిధిలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ,పార్కింగ్ సౌకర్యం తదితర అంశాలపై ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చారు. టూరిజం సీజన్ ముగిసే వరకు అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, వారంతాలలో రద్దీ దృష్ట్యా పారిశుధ్య నిర్వహణకు సిబ్బందిని షిఫ్ట్ విధానంలో ఏర్పాటు చేయాలని, పర్యాటక ప్రదేశాలలో డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని యం.పి.డి.ఓ లను మరియు పంచాయతీరాజ్ విస్తరణాధికారులను ఆదేశించారు.పర్యాటక ప్రదేశాలలో దశలవారీగా ప్లాస్టిక్ నియంత్రణ అమలుచేయడానికి వందన వికాస్ కేంద్రాలు ద్వారా రూపొందిస్తున్న ప్రత్యామ్నాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పర్యాటకులకు సూచించారు.చిలకలగెడ్డ, వంట్లమామిడి మరియు దౌనూరు తదితర ప్రదేశాలలో వందన వికాస కేంద్రాల ఉత్పత్తులతో స్టాల్స్ నిర్వహించాలని డి.ఆర్.డి,ఏ ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు.పర్యాటక ప్రదేశాలను ఆహ్లాదకరంగా ఉంచడానికి,పర్యావరణాన్ని కాపాడటానికి పర్యాటకులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. ప్రాజెక్టు అధికారి ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన ,అన్ని పర్యాటక ప్రదేశాలలో డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసారు. పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేశారు.

# సేంద్రియ పంటలకు ప్రోత్సాహం

చింతపల్లి, నవంబరు 23,ప్రభాత వార్త



గిరిజన ప్రాంతాల్లో రైతులు సేంద్రియ విధానంలో పండించే వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు చిరుధాన్యాల ప్రగతికి పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తున్నట్లు హైదరాబాద్ ఐఐఎంఆర్(భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ) డైరెక్టర్ డాక్టర్ సి. తారా సత్యవతి అన్నారు. శనివారం మండలంలోని రాజుపాకలు గ్రామంలో లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఐఐఎంఆర్ సహకారంతో ని ర్మించిన శీతలగిడ్డంగి, సేకరణ కేంద్రం. ఆర్వో ప్లాంట్, మార్కెటింగ్ యాప్ను డైరెక్టర్ ప్రారంబించారు. ఈసంద ర్భంగా గిరిజన రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం లో సుస్థిర అభివృద్ధికి సాధించేందుకు అవసరమైన ప్రోత్సాహాలను లను అందజేస్తున్నామన్నారు. గిరిజన రైతులు సేం ద్రీయ పద్ధతిలో వ్యవసాయ ఉత్పత్తులను పండిస్తున్నారన్నారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను వ్యక్తిగతంగా మార్కెటింగ్ చేసుకోవడం సాధ్యంకాదన్నారు. దీనితో రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడి రైతులు పండిం చిన ఉత్పత్తులకు విలువలు జోడించి మార్కెటింగ్ చేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునన్నారు. ఈనేపధ్యయంలో ఐఐఎంఆర్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి గిరిజన రైతుల వ్యవసాయ పురో గతికి అవసరమైన సాంకేతిక, ఆర్థికసహకారం అందజేస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసీ రైతులు పండిస్తున్న ఉత్పత్తులు ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేస్తున్నారన్నారు. ఈఉత్పత్తులకు మార్కెట్లో మంచి ధర లభి స్తుందన్నారు. అయితే రైతులు ఆర్గానిక్ ధ్రువీకరణ పత్రం పొంది ఉండాలన్నారు. ఈమేరకు ఎఫ్పీవో పరిధి రైతులకు ఆర్గానిక్ ధ్రువీకరణ పత్రం అంజేసేందుకు ఐఐఎంఆర్ కృషి చేస్తుందన్నారు. లంబసింగి ట్రైబల్ ప్రా డక్ట్స్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మూడేళ్లపాటు ఐఐఎంఆర్ ప్రోత్సాహం అందించిందన్నారు. రైతులు పం డించి అనాస, పనస, ఇతర ఉత్పత్తులకు విలువలు జోడించి మార్కెటింగ్ చేస్తూ అధిక ఆదాయం పొందుతున్నా రన్నారు. లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఎఫ్పీవోను ఆదర్శంగా తీసుకుని ఇతర ఎఫ్పీవోలు పురోగతి సాధించాల న్నారు. లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఎఫ్పీవోకి మరో రెండేళ్ల పాటు సహకారం అందిస్తామని ఆమె హామి ఇచ్చారు. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి మాట్లాడుతూ ఎఫ్పీవో పరిధి రైతులకు లాభసాటి వ్యవసాయానికి శాస్త్రవేత్తలు పూర్తి సహకారం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు వ్యవసాయంలో కలిగే సందేహాలు, చీడపీడలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిం చుకోవచ్చునన్నారు. ఐఐఎంఆర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసబాబు మాట్లాడుతూ గిరిజన రైతులు చిరుధాన్యాల సా గుపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. మార్కెట్లో చిరుదాన్యాలకు మంచి డిమాండ్ ఉన్నదని, రైతులు సాగు విస్తీర్ణం పెంపొందించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఐఐఎంఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సంగప్ప, డాకర్ రఫీ. డిఏవో రమేశ్ కుమార్. ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి చెట్టి బిందు, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ. గృహవిజ్ఞాన శాస్త్రవేత్త దివ్య సుధ, నాబార్డు డీడీఎం చక్రధర్, లంబసింగి ఎప్పివో చైర్మన్ నూకరాజు, అకౌంటెం ట్ రాజేశ్ డైతేకర్లు రూతురాణి. ఇందిర, కన్నబాయి, రోషిణి, సర్పంచ్ గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు లోవరాజు పాల్గొన్నారు.

# అడవులు సంరక్షణలో 400 మంది సిబ్బంది కొరత : సి.సి.ఎఫ్ఓ బి.బి.ఎస్ మూర్తి

రాజవొమ్మంగి, నవంబర్ 23, ప్రభాతవార్త.



అడవులు సంరక్షణలో 400 మంది సిబ్బంది కొరత ఉందని సి.సి.ఎఫ్.ఓ (రాజమండ్రి సర్కిల్) బి.బి.ఎన్ .మూర్తి అన్నారు. శనివారం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేసారు. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ 400 మంది ఫ్రెంట్ లైన్ వర్కర్ల భర్తీపై ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. జిల్లాల పరిధిలో 21 లక్షల ఎకరాలలో అడవులు విస్తరించి ఉన్నాయన్నారు. అటవీశాఖ అనుమతి లేకుండా కొనసాగుతున్న మూడు క్వారీలపై దృష్టి సారించామని అన్నారు. అడవుల్లో మట్టి సంరక్షణ పనులు, చెక్ డ్యామ్ లు, నీటికుంట పనులు చేయడం జరుగుతుందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అగ్ని ప్రమాదాలకు అడవులు గురికాకుండా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అంతరించిపోతున్న రోజ్ వుడ్ వనాల పెంపకానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. 5 క్వారీలు అటవీశాఖ అనుమతితో కొనసాగుతున్నాయన్నారు. 350 హెక్టార్లలో అడవుల పెంపక పనులు పూర్తి చేసామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి.బి.ఎన్ మూర్తి, జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామ, సబ్ డిఎఫ్ఓ సుబ్బారెడ్డి, రాజవొమ్మంగి రేంజర్ జి.ఉషారాణి, అడ్డతీగల రేంజర్ షేహన్ షా, సెక్షన్ ఆఫీసర్లు రాము, ఆనంద్, సుబ్బయమ్మ, నాగేశ్వరరావు, రాజేష్, మధు, రాజేష్ పాల్గొన్నారు.



# ఫుడ్ క్యాంటీన్ ఏర్పాటుకు ఆహ్వానం

చింతపల్లి నవంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఫుడ్ క్యాంటీన్ నిర్వహిం చుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి తెలియజేశారు. నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని మరియు హోటల్ అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించే ఫుడ్ క్యాంటిన్లు ఉదయం అల్పాహారం, టీ మరియు ఇతర తినుబండారాలు రుచికరంగా ఉండాలని అటువంటి వారికే ప్రాథమిక ఇవ్వడం జరుగుతుందని చెప్పారు ఈ క్యాంటీన్ వల్ల విద్యార్థిని విద్యార్థులకు, సిబ్బందికి స్థానికులకు ఉపయోగపడుతుందని పత్రికా ప్రకటనలు ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

# జీకేవీది పర్యటించిన ఏపీ టూరిజం శాఖ సభ్యులు కిల్లు రమేష్ నాయుడు



గూడెంకొత్తవీధి నవంబర్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు శనివారం జీకేవీది మండలంలో పర్యటించారు.మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాల గురించి ఆరా తీశారు. విజయవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల న్నారు. మండలంలో కూటమి ప్రభుత్వ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులకు సూచిం చారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ సభ్యులుగా జీకేవీది తొలిసారిగా పర్యటించిన ఆయనను మండల కూటమి నాయకులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు.మండలంలో పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు సహకరిం చాలని కూటమి నాయకులు ఆయనను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన పర్యటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు సన్నహాలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం,మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, మండల అధికార ప్రతినిధి మొట్టడం రామకృష్ణ,దేవరపల్లి సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు,బిజెపి ఎంపీటీసీ రీమేల రాజేశ్వరి, మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకురాలు ముక్కలి కళ్యాణి, సీనియర్ నాయకులు శోభ శ్రీనివాసరాజు, మామిడి బాలయ్య, యూనిట్ ఇన్చార్జి రాంబాబు, కూటమి నాయకులు సిద్ధార్థ మార్క్, రీమేల పాల్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్డంగి శివాలయానికి పర్యాటకులు తాకిడి



రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త

జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి శనివారం పర్యాటకులు భారీ స్థాయిలో వచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామంలో గల శ్రీగాయత్రి విద్యాలయం నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు. శివాలయానికి అత్యంత సమీపంలో ఉన్న జలపాతాలు వెళ్లి స్నానాల అనంతరం ఆలయంలో పూజలను చేసారు. మదేరువాగు ప్రాంతమంతా జనసందోహంతో నిండిపోయింది. ఆలయం, జలపాతాలు, వంతెన, జల్లుఘట్టం, ఏకరాతి గృహ, ఆలయ పరిసరాలు చుట్టూ ప్రకృతి పట్ల ప్రిన్సిపాల్ జి.ఆర్.భాష్యం, ఉపాధ్యాయులు కె. మందేశ్వర రావు, విజయలక్ష్మిదేవి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈప్రాంతం ఒక మర్చిపోలేని అనుభూతి అని ఉపాధ్యాయులు కె. జయపార్వతి, వి.ఎల్ సౌమ్య, కె. వేంకటేశ్వరరావు అన్నారు. విద్యార్థులు జలపాతాలు వద్ద సందడిని చేశారు. సాయంత్రం బస్సుల్లో తిరుగు ప్రయాణమయ్యారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేద్దాం..

వి.ఆర్.పురం, నవంబర్ 23, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేద్దామని, సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు సిపిఎం శ్రేణులకు పిలుపు నిచ్చారు. శనివారం మం డలంలోని కిష్టారం గ్రామంలో సిపిఎం 9.వ మండల మహాసభ, ఆ పార్టీ మండల నాయకులు పంకు.సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభానికి ముందు పార్టీ జెండా ను సిపిఎం సీనియర్ నేత వాళ్ళ.కృష్ణా రెడ్డి ఎగుర వేశారు. ఇటివల మరణించిన సిపిఎం జిల్లా నాయకులు పూనెం.సత్యనారాయణ, సిపిఎం జాతీయ కార్యాదర్శి సీతారాం.ఏచూరి ఇతర నేతల చిత్ర పటాలకు పార్టీ శ్రేణులు పుష్పాంజలి ఘటించారు. వారి త్యాగాలు, వారి పోరాట స్ఫూర్తిని బరువెక్కిన గుండెతో నెమరవేసుకున్నారు. అనంతరం జరిగిన మహాసభలో వి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యాదర్శి బొప్పెన.కిరణ్ మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరిట సామాన్య ప్రజల పై మోయలేని భారం మోపిందని ఆరోపించారు. సిపిఎం మండల నాయకులు సోయం.చినబాబు, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి. నాగేశ్వరావు, సిపిఎం చింతూరు మండల కార్యాదర్శి సీసం.సురేష్, పల్లపు.వెంకట్, ఎంపిపి కారం.లక్ష్మి , సర్పంచ్ లు వెట్టి.లక్ష్మి, కారం.బుచ్చమ్మ, పులి.సంతోష్ కుమార్, ఎంపిటిసి పూనెం.ప్రదీప్ కుమార్, సిపిఎం మండల నాయకులు వడ్లాది.రమేష్, కొండారెడ్డి, కుంజా.నాగిరెడ్డి, కారం.సత్తిబాబు, నాయకులు గుండెపూడి.లక్ష్మణరావు, కమ్మచిచ్చు.సత్యనారాయణ, కాంతారావు, తదితర నాయకులు, పార్టీ కార్యాకర్తలు పాల్గొన్నారు.

# మండల టిడిపి ప్రధానకార్యదర్శికి అభినందనల వెల్లువ

కొయ్యూరు నవంబర్ 23 ప్రభాతవార్త



మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు జన్మదినం సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు అతనికి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు పలువురు కార్యకర్తలు అభిమానులు సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలియజేయగా, మరికొంత మంది తోట దొరబాబు స్వగ్రామమైన కొయ్యూరు విచ్చేసి, బర్తడే కేక్ కటింగ్‌లో పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. అనతి కాలంలోనే పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ముందు పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అభిమానులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

# జడ్డంగిలో తెలుగు యువత అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు

రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు, ఎమ్మెల్యే భర్త మఠం విజయ్ భాస్కర్ శనివారం పుట్టినరోజు సందర్భంగా జడ్డంగి వాల్మీకినగర్ లో మండల తెలుగు యువత అధ్యక్షులు బారంగి అనుదీప్ , తెలుగు దేశం పార్టీ శ్రేణులు కలిసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాణసంచాను పేల్చి, కేక్‌ను కట్ చేసి పంపిణీ చేసారు. గ్రామ కమిటీ అధ్యక్షులు పులిమెట్ల వెంకటరమణ,బొంకు శ్రీను, గుండుబెల్లి రాజ్ కుమార్, బిత్తరి సుధాకర్, కమలాబత్తుల రవి బారంగి వీరబాబు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరిలో జాగ్రత్తలను పాటించాలి..

రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త

వరి పంట కోత అయిన తరువాత నూర్పిడి చేసి భద్రపర్చు కోవాలన్నారు. ధాన్యం ను కొనుగోలుకు తరలించడానికి ముందు తేమ 17 శాతం కంటే తక్కువ ఉండాలన్నారు. దళారులకు ధాన్యాన్ని తూకం, ధరల్లో మోసపోవద్దని అన్నారు. 25 తేదీ నుండి మండలంలో శరభవరం, రాజవొమ్మంగి, దూసరపాము, లబ్బర్తి, జడ్డంగి, వాతంగి గ్రామాల్లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఏ గ్రేడ్ రకం 100 కిలోలు రూ.2,320లు, సాధారణ రకం 100 కిలోలు రూ. 2,300లు దర అని తెలిపారు. మండలంలో 6 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని అన్నారు. 11 వేల మెట్రిక్ టన్నుల వరి పంట దిగుబడికి వస్తుందని అన్నారు. పంటలో 45 శాతం ఇంటి అవసరాలకు పోగా, 6 వేల మెట్రిక్ టన్నులు పంట ధాన్యం కేంద్రాలకు అమ్మకానికి వస్తాదని అంచనాగా వెల్లడించారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా యువనేత పులి సంతోష్‌కుమార్

వి.ఆర్.పురం, నవంబర్ 23, ప్రభాతవార్త



సిపిఎం వి.ఆర్.పురం మండల కార్యాదర్శిగా శ్రీరామగిరి సర్పంచ్ పులి.సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. శనివారం మండలంలోని కిష్టారం గ్రామంలో సిపిఎం తొమ్మిదోవ మహాసభ జరిగింది. మహాసభ అనంతరం సంతోష్ కుమార్ ను పార్టీ శ్రేణులు సిపిఎం మండల కార్యాదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతోష్ కుమార్ విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం గిరిజన సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడిగా, జిల్లా ప్రధాన కార్యాదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధిగా శ్రీరామగిరి సర్పంచ్ గా ప్రజలకు తనదైన స్థాయిలో సేవలందిస్తున్నారు. ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేసే, సంతోష్ కుమార్ సిపిఎం మండల కార్యాదర్శిగా ఎన్నిక కావటం పట్ల, పలువురు హర్షం వ్యక్తం చేశారు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని [illegible]

| క్ర.సం. | ఋణ సౌకర్యం | 03.09.2024 నాటికి బకాయి మొత్తం |
| --- | --- | --- |
| 1. | [illegible] 10564011000680 | రూ. 10,16,564.28 |
| 2. | [illegible] 10567011000391 | రూ. 28,46,465.84 |
| | మొత్తం | రూ. 38,63,030.12 |

[illegible]

తేదీ: 19.11.2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## కార్మిక పోరాటాన్ని ఉధృతం చేస్తాం



చీపురుపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త

వెంకటరామ పౌల్ట్రీస్లో పని చేస్తున్న కార్మికులు సమస్యలు పరిష్కరించకపోతే కార్మికుల తరపున పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా నాయకులు శనివారం యాజమాన్యాన్ని హెచ్చరించారు. చీపురుపల్లి మండలం కర్లాం గ్రామం వద్ద గల వెంకటరామ పౌల్ట్రీలో పని చేస్తున్న కార్మికుల సమస్యల మీద శనివారం నాడు పౌల్ట్రీ ప్రదాన ద్వారం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. చీపురుపల్లి మండలంలో కర్లాం గ్రామంలో ఉన్న వెంకటరామ పౌల్ట్రీస్లో పని చేస్తున్న కార్మికులకు వేతన ఒప్పందం జూన్ నెలలో చేయాలని నేటి వరకు చేయకపోవడం యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి నిదర్శమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.గౌరీనాయుడు అన్నారు. యాజమాన్యం మొండి వైఖరిని విడనాడి వేతన ఒప్పందం మాట ఇచ్చిన ప్రకారం నేర్చాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సమస్యలు పట్టించుకుని నేరవేర్చాలని ఆయన కోరారు. లేని పక్షంలో మా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్లో ఎలాంటి పరిణామాలు ఎదురైనా యాజమాన్యం బాద్యత వహించాలని గౌరినాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శులు ఐ.గురునాయుడు, టి.ఈశ్వరరావు, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## ఇద్దరూ కష్టపడ్డారు కానీ పదవులు రాలేదు

శృంగవరపుకోట, నవంబరు 23 ప్రభాతవార్త





రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇందులో తమ నియోజకవర్గాల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు ఇద్దరూ కష్టపడ్డారు. పార్టీలు వేరైనా ఇద్దరూ కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులే కానీ వారిద్దరికీ పదవులు రాలేదు వారే ఒకరు రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంప కృష్ణ, మరోకరు ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వబ్బిన సత్యనారాయణలు ఇక గత ఎన్నికల్లో గొంప కృష్ణ టీడీపీ పార్టీ నుంచి ఎస్.కోట ఎమ్మెల్యే టిక్కెట్ను ఆశించిన సంగతి తెలిసిందే. నియోజకవర్గంలో టీడీపీ పార్టీకి అనతి కాలంలోనే గొంప మంచి గుర్తింపు తీసుకొచ్చారు. మరి టీడీపీ అదిష్టానం ఆదేశాలతో కొన్ని కారణాలు వల్ల గొంప అప్పుడు టిక్కెట్ రేషన్ తప్పుకోవాల్సి వచ్చింది. వబ్బినను జనసేన పార్టీలో కొనసాగుతూ ఎస్.కోట నియోజకవర్గం ఇన్చార్జిగా పవన్ కళ్యాణ్ ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. మరి వీరిద్దరూ గత ఎన్నికల్లో కూటమి బలపరిచిన ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలితకుమారి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికైనా టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు స్పందించి గొంప, వబ్బిన సేవలను గుర్తించి వారికి తగిన పదవులు ఇవ్వాలని నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు కోరుతున్నారు.

## లోకేష్, రామ్మోహనాయుడులను కలిసిన ఎమ్మెల్యే

రామభద్రపురం, నవంబరు 23 ప్రభాతవార్త



అసెంబ్లీ సమావేశాలు ఆఖరు రోజు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బేబినాయన మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవకర్గ సమస్యలను ఆయనకు వివరించారు. అదే సమయంలో అక్కడ కేంద్ర విమాయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహనాయుడు కూడా ఉన్నారు. బేబినాయన మాట్లాడుతూ వందేభారత్ రైలుకి బొబ్బిలి హాల్ట్ కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## తహాశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ : జెసి



సాలూరు, నవంబరు 23 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ తహాశీల్దార్ కార్యాలయం ఇంకా శివరాంపురం దాన్యం కొనుగోలు కేంద్రంను జాయింట్ కలెక్టర్ శోభిక ఆకస్మికంగా సందర్శించారు. శనివారం ఉదయం తహాశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న జెసి ఎంఎల్ఎస్ గోడౌన్ను పరిశీలించారు. రేషన్ డిపోలకు పంపించే బియ్యం సరుకుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని అలాగే అప్పటి వరకు ఎన్ని డిపోలకు సరుకు పంపించారోనని ఆరా తీశారు. అంతేకాకుండా రేషన్ డిపో డీలర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లబ్ధిదారులకు సక్రమంగా సరుకు అందేటట్లు చూడాలని ఆదేశించారు. అనంతరం జేసీ శోభిక శివరాంపురం గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించారు. రైతులకు బిల్లులు ఎప్పటికప్పుడు గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించారు. రైతులకు బల్లులు ఎప్పటికప్పుడు అందినట్లు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పట్టణ తహాశీల్దార్ ఎన్.వి. రమణ, సిడిఎస్డిటి రంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యుటిఎఫ్ అధ్యక్షుడుగా మీసాల

గరివిడి, నవంబరు 23 ప్రభాతవార్త



మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు మండల ఇన్చార్జి జిల్లా కార్యదర్శి సూరిశ్రీను అధ్యక్షతన శనివారం జరిగాయి. ఎన్నికల్లో మండల అధ్యక్షుడుగా మీసాల రవికుమార్ ప్రదాన కార్యదర్శిగా కె.గోపాలకృష్ణ, సహ అధ్యక్షుడుగా జి.పద్మ, పి.బాబ్జి, మహిళా విభాగం కన్వీనర్గా ఎం.నిర్మల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా సతీష్, నాగేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారు. కాగా విజయనగరంలో 24న జరిగే స్వర్ణోత్సవ మహాసభల్లో నూతన కమిటీ క్రియాశీలకంగా వ్యవహరించనుంది. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.రాము, రాష్ట్ర కౌన్సిలర్ గొర్లె పద్మావతి, జిల్లా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. 24న జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలని రాము, పద్మావతి, అప్పల నాయుడు, కోరారు. అలాగే ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ అభ్యర్థి కె.విజయని గెలిపించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు

గరుగుబిల్లి, నవంబరు 23 ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానాలు తోటపల్లి గ్రామం గరుగుబిల్లి మండలంలో కార్తీక మాసం సందర్భంగా శని వారం కార్తీక నాల్గవ శనివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకునానరు. ఆలయ అర్చకులు వి. వి.అప్పల చార్యులు వారి ఆధ్వర్యంలో శ్రీస్వామి వారికి విశేష పూజలు నిర్వహించడం జరిగింది. తదుపరి స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకునానరు. శ్రీస్వామి వారి సన్నిదిలో పార్వతీపురం మండల కొత్త పట్నం గ్రామం శ్రీ సంతోషిమాత కోలాటం గ్రూపు వారు కోలాటం నిర్వహించడం జరిగింది. అనంతరం బారీ అన్నదాన కార్యక్రమం ఒలేటి గౌరినాయుడు దాత్రి దంపతులు మారొండ పకీరు నాయుడు వరలక్ష్మి దంపతులు సహకారంతో నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తలు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏరాపట్లు చేయడం జరిగిందని కార్యనిర్వహణ అదికారి తెలిపారు.

## ఘనంగా అయ్యప్పస్వామి గుడి ప్రతిష్ట



కురుపాం, నవంబరు 23 ప్రభాతవార్త

కురుపాంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం వేద పండితులు సమక్షంలో మూడు రోజులు పూజలు నిర్వహించి గుడి ప్రతిష్టను చేశారు. ఈ కార్యక్రమం నాకు కురుపాం రాజ తెలుగుదేశంపారీ రాష్ట్ర కార్యదర్శి వైరుచర్ల వీరేష్చంద్రదేవ్ ప్రత్యేకంగా హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. కమిటీ వారు స్వామివారికి దర్శనం నిమిత్తం ప్రత్యేక సౌకర్యాలు కల్పించి కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, గరుగుబిల్లి మండలాల నుంచి వచ్చిన అధిక సంఖ్యలో ప్రజలు అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్నారు. అయ్యప్పస్వామి మాల వేసుకున్న అయ్యప్పలు మూడు రోజులు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## బైండోవర్ కేసులు విధించిన ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్



మక్కువ, నవంబరు 23 ప్రభాతవార్త

మండలంలోని మార్కొండపుట్టి పంచా యతీ పెదగాశీల గ్రామ రెవెన్యూలో ఇటీవల జరిగిన భూ తగాదాలో ఎ పార్టీ 16 మందికి, బిపార్టీ బాగవతల నరసింహులు, బాగవతల వెంకటేష్ల జిరాయితీ భూమి తగాదాకు సంబందించి బైండోవర్ కేసులను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ షేక్ ఇబ్రహీం విదించారు. జిరాయితీ భూమి గల వ్యక్తులకు భయరబ్రాంతులకు గురి చేయటం శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం నోటీసులు జారీ చేసిన అధికారుల వద్దకు రాకపోవడం, ప్రజానీకానికి విఘాతం కలిగించడం చేస్తుండటం వల్ల క్రిమినల్ ప్రొసీజన్కోడ్ 107 సెక్షన్ కింద సదరు వ్యక్తులపై బైండోవర్ చేయడం జరిగిందని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ షేక్ ఇబ్రహీం తెలిపారు. పై నిబంధనలు ఉల్లంఘిస్తే ఆరు నెలలు జైలుగాని, రెండు లక్షల జరిమానాగాని కేసు ఈవ్రను బట్టి రెండు ఏకాలకంలో అనుభవించాల్సి వస్తోందని వ్యక్తులకు ఆయన తెలిపారు. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టులో వరుసగా మూడు వారాలు నుంచి గైర్హాజరు వ్యక్తులకు నాన్ బెయిల్బుల్ వారెంట్ జారీ చేస్తానని వారికి తెలిపారు. కోర్టు నిబంధనలు ప్రకారం సదరు వ్యక్తులు ఉదయం 10.30 గంటల నుంచి కోర్టు సమయం ముగిసే వరకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అనుమతులు లేనిదే కోర్టు ఆవరణలో దాటకూడదని వారికి తెలిపారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి 99 జన్మదిన వేడుకలు

మెరకముడిదాం, నవంబరు 23 ప్రభాతవార్త



మండలంలోని కొండలావేరు పంచాయతీ మధుర గ్రామ బాడాంలో శ్రీ సత్యసాయిబాబా 99 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. 800 మంది భక్తులు హాజరై శ్రీ సత్యసాయి బాబా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గొప్పన్నవలస భగీరథపురం, కొర్లాం గ్రామ శ్రీ సత్యసాయిబాబా భక్తులు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి యేటా శ్రీ సత్యసాయి బాబా జన్మదినం సందర్భంగా శ్రీ సత్యసాయి బాబా మందిరం వద్ద అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం అనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా అనన సమారాధన ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ సత్యసాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎటుటవంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

## వేడుకగా సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు



గజపతినగరం, నవంబరు 23 ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలు స్థానిక సతయసాయిసేవా సంస్థ ఆధ్వర ంలో శనివారం వేడుకగా జరిగాయి. కన్వీనర్ ఉమ్మిడాల వెంకటేష్ పర్యవేక్షణలో ఉదయం ఐదు గంటలకు ఓంకార సుప్రబాతం, నగర సంకీర్తనతో ప్రారంభమై కార్యక్రమాలు, అరున్నర గంటలకు జ్యోతి ప్రజ్వలన, 6.45 గంటలకు కేక్కట చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం చేపట్టారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం భారీగా జరిగింది. అలాగే సాయంత్రం ఆరు గంటలకు బాల వికాస పిల్లతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎనిమిదిన్నర గంటలకు దివ్య మంగళహారతి, ఉయ్యాల ఉత్సవ కార్యక్రమాలతో వేడుకలను ముగించారు.

## రూ.25-26 అంచనా బడ్జెట్ ఆమోదం

బొబ్బిలి, నవంబరు 23 ప్రభాతవార్త



మండలపరిషత్కార్యాలయంలో ఎంపిపి శంబంగి లక్ష్మిఅద్వర్యంలతో బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. 2025-26కు గాను అంచనా బడ్జెట్ ఆమోదం తెలియజేసారు.మెత్తం 1198 329060 రూపాయులు 1192117700,00 చెల్లింపులు జరుగుతాయని అన్నారు. అంత్య నిల్వ6211360గా ఆమోదం తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఎంపిడి రవికుమార్తో పాటు శంబంగి వేణుగోపాలనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి దినోత్సవ వేడుకలు

చీపురుపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త



శ్రీసత్యసాయి 99వ జయంతి ఉత్సవ వేడుకలను సత్యసాయి సేవా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు చీపురుపల్లిలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సాయి భక్తులు చీపురుపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంజనేయపురం ప్రాంతంలో గల సాయి దేవాలయం వద్ద బారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. శ్రీ సత్యసాయి సేవ కమిటీ ఆధ్వర్యంలో జరిపన కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ

శృంగవరపుకోట, నవంబరు 23 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం ఎస్.కోటలోని శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక కౌముది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు. సమితి స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పదోతరగతి చదువుతున్న పి.వర్షిణి ద్వితీయ బహుమతి సాధించి వ్యాసరచనలో పోటీల్లో ప్రతిభను చాటిన మనోజ్, వర్షిణీలను స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మొహంతీ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సకల జీవరాశులను సంరక్షించుకోవాలి

గరుగుబిల్లి, నవంబరు 23 ప్రభాతవార్త



తోటపల్లి జట్టు ట్రస్టు నూతన కార్యాలయం ప్రాంగణంలో గరుగుబిల్లి, జియ్యమ్మవలస బలిజిపేట మండలాలకు చెందిన 60 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తకు ఐదు రోజులు శిక్షణ కార్యక్రమం జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అద్యక్షుడు డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలు కార్యకర్తలు వారి పొలాలో స్వచ్ఛందంగా పాటిస్తూ వారే గ్రామంలోని రైతులకు ఆదర్శంగా ఉండి వారి చేత ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించి ఖర్చులు తగ్గించి దిగుబడులు సాధించే విధంగా కృషి చేయాలని ఏ విధమైన రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా సహజ వనరులను ఉపయోగించుకని ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు పండించుకుని వినియోగించుకోవడం వల్ల వినియోగదారులు -ఉత్పత్తి దారులకు బహళ ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లా డిపిఎం పి.షణ్ముఖరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా సకల జీవరాశులను సంరక్షించుకోవడం జరుగుతుందని, ఏడాది పొడవునా పలు పంటలు పండించుకోవడం వల్ల నిరంతర పంటలతో పాటు నిరంతర ఆదాయం లబిస్తుందని పలు పంటలతో భూమిని కప్పి ఉంచడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బణ శాతం పరుగుతుందని, తేమను నిల్వ చేసుకునే సామర్థ్యం కలగే ఉంటాయని, ప్రదాన పంటకు అవసరమైతే సూక్ష్మ స్థూల పోషకాలు పుష్కలంగా లబిస్తాయన్నారు. జిల్లాలోని 15 మండలాల్ల రబీ సీజన్లో ఈ విధంగా కార్యక్రమాలు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు వై.తిరుపతి, ముసలయ్య, జి.అన్నపూర్ణ, ఆర్.శ్రీను, సి.హెచ్ శారద, మాస్టర్ ట్రైనీలు శ్రీరాములు, స్వామినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్

విజయనగరం, నవంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం టీడీపీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన శనివారం విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు పూసపాటి రాజేష్ బాబు, బొద్దల నరసింగరావు, మైలిపిల్లి పైడిరాజు తదితరులు కూడా పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## డీపట్టా భూములు అమ్మితే కఠిన చర్యలు

బొబ్బిలి:నవంబర్23ప్రభాతవార్త:



డీపట్టా భూములు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలుతీసు కొంటామని తాహాశీల్దార్ ఎం శ్రీను హెచ్చరించారు.శనివారం మండలంలో నిమ్మలపాడు ,కొయ్య కొండవలస,గ్రామాల మద్యలో గతంలో చెల్లువలస నిమ్మలపాడుకు చెందిన కింతమంది గిరిజనులకు ప్రభుత్వం డీపట్టాలు మంజూరి చేసిందని ఆభూములు ఎస్ఆర్పేటకు చెందిన ఆనీల్కు 99సంవత్సరాలు లీజు పేరుతో సాలూరు మండలం బోగవలవలసకు చెందిన ఇంకులనగేష్ ,తీల్ల అప్పారావు,నిమ్మలపాడుకు చెందిన గిరిజనుల నుండి ఎకరాకు 15వేలరూపాయలు,ఇచ్చి కబ్జాచేసినట్లు తాహాశీల్దార్ గుర్తించారు.ఆభూములు చదును చూస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసామని తెలియజేసారు.గిరిజనులు ఈభూములు అమ్మకాని చెల్లదని అన్నారు. ఇంటి చర్యలు చేస్తే మీపై చర్యలుతప్పవని హెచ్చరించారు.

## రహదారుల పరిస్థితి మూన్నాళ్ల ముచ్చటేనా : జడ్పీటీసీ



మక్కువ, నవంబరు 23 ప్రభాతవార్త

శంబర పోలమాంబ అమ్మవారి ఆలయాల వద్ద జరుగుతున్న రహదారి పనులు కొద్ది రోజులకే ముక్కలైన పరిస్థితి ఏర్పడిందని జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు అన్నారు. పనుల్లో నాణ్యత ఇదేనా అని అధికారుల ముందు ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం పంచాయతీ రాజ్ డిఈ చిన్నంనాయుడుతో కలిసి శంబరలో పోలమాంబ అమ్మవారి వనంగుడి చదురుగుడిల వద్ద జరుగుతునన సిమె ్మంటు రోడ్డును పరిశీలించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించినప్పటికీ రహదారి పనులలో నాణ్యత పాటించకపోవడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లకు కనీసం నీలైన జల్లే పరిస్థితి లేదని డిఈని జడ్పీటీసీ నిలదీశారు. రోడ్డు వేసిన కొద్ది రోజులకే ముక్కల కావడం ఏంటని ఆయన ప్రశ్నించడగా డిఈ మాట్లాడుతూ వాటర్ ట్యాంకు రహదారిపై వెళ్లడం వల్ల గోతులు ఏర్పడ్డాయన్నారు. రహదారి మధ్యలో విద్యుత్ స్తంబాలను తొలగించకుండానే రహదారుల నిర్మిస్తారా అని జడ్పీటీసీ ప్రశ్నించారు. దీనివల్ల లక్షలాది రూపాయలు వెచ్చించి వేసిన రహదారిట ఏ మాత్రం ప్రయోజనం ఉంటుందని ఆయన ప్రశ్నించారు. కనీసం అధికారులైన విద్యుత్ స్తంభాలను పక్కకు ఏర్పాటు చేయాలన్న ఆలోచన రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. వనంగుడి ఎదురుగా నిర్మించిన రోడ్డులో నీరు బయటకు పోవడానికి డ్రైనేజి కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బూరి రజిత్, స్థానిక ఎంపిటిసి పోలినాయుడు, ఉపసర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

కురుపాం, నవంబరు 23 ప్రభాతవార్త



విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది శ్రద్ద వహించాలని జిల్లా మలేరియా అధికారి మణి కోరారు. శనివారం కురుపాం ఏపి గురకుల రెసిడెన్షియల్ బాలిక ఉన్నత పాఠశాలలో ఆమె పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రిన్సిపాల్ సత్యవతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యం వచ్చిన వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని, అలాగే వైద్య పరీక్షలు చేయించాలని కోరారు. మలేరియా వచ్చిన విద్యార్థులకు క్రమం తప్పకుండా మాత్రలు వేయించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కె.రాధకృష్ణ, ఎంపిహెచ్ఈఒ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ టి.శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ రఘురాజుకు ఘన స్వాగతం

శృంగవరపుకోట, నవంబరు 23 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు మండలంలో ఆయన అభిమానులు శనివారం ఘనస్వాగతం పలికారు. గత ఆరు నెలల క్రితం వైసిపి పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు శాసన మండలి చైర్మన్ రఘురాజును ఎమ్మెల్సీ పదవిపై అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రఘురాజు హై కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు చేపట్టిన విచారణలో రఘురాజుపై అనర్హత వేటు చెల్లదని తీర్పు ఇచ్చింది. దీంతో రఘురాజుకు క్లీన్చీట్ లభించింది. ఇటీవల జరిగిన శాసన మండలి సమావేశాలకు ఎమ్మెల్సీ హాజరయ్యారు. శనివారం మండలంలోని బొడ్డవర తన నివాసానికి చేరుకున్న రఘురాజుకు ఈ సందర్భంగా ఆయన అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చారు. మానాయకుడు విజేయుడుగా తిరిగి వచ్చారని ఆయన అభిమానులు కొనియాడారు.

## ఘనంగా సేవా కార్యక్రమాలు



విజయనగరం, నవంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పుట్టిన రోజు సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 24వ తేదీ ఆదివారం అదితి పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు పార్టీ కార్యాలయమైన అశోక్ బంగ్లాలో భారీ రక్తదాన శిబిరం



నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర ్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు మూడు వందల మందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు. ముందుగా ఈ శిబిరాన్ని అదితి తండ్రి, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అశోక్ గజపతి రాజుతో పాటు ఆయన సతీమణి పూసపాటి సునీలా గజపతి రాజు శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు. తదుపరి ఎమ్మెల్యే పూసపాటి అదితి లక్ష్మి గజపతి రాజు కూడా శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. అదితి పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా విజయనగరం మండలం పినవేమలి గ్రామంలోని ఏబీసీడీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనంతో పాటు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కాగా అదితి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి పార్టీ కార్యాలయమైన అశోక్ బంగ్లాలో జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

## తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలి : ఏపి మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల,నవంబరు 23 ప్రభాతవార్త



పూసపాటిరేగ మండలం లోని నడిపల్లి, వెలూ ్దరు, తిప్పలవలస, పతివాడ, ఎరుకొండ గ్రామాల్లో ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్ కర్రోతు బంగార్రాజు శనివారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున ్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ గ్రామాల్లో సభ్యత్వాలను అధికంగా చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. పేదల సంక్షేమం కోసమే టిడిపి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని అన్నారు. కార్యకర్తలకు అమలు చేస్తున్న భీమా పథకాలను కూడా ప్రజల్లోనికి తీసుకు వెళ్లాలని బంగార్రాజు సూచించారు. కార్యకర్తల సంక్షేమానికి తమ తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు మహంతి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

# రాజేంద్రశర్మ ఆధ్వర్యంలో ఘనంగా రుద్రాభిషేకం



నరసన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త

నరసన్నపేట పట్టణంలో గల వీరన్నాయుడు కాలనీలో లోక కళ్యాణార్థం పురోహితులు భాస్కరపట్ల రాజేంద్ర శర్మ ఆధ్వర్యంలో రుద్ర హోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర శర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ లోక కళ్యాణార్థం కార్తీకమాసం మహా పర్వదినం సందర్భంగా రుద్రాభిషేకం, రుద్ర హోమం పలు రకాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రాతఃకాల సమయంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, వరుణ ప్రధానం, రుద్ర మండపం, ఆరాధన, రుద్రాభిషేకం, రుద్ర హోమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పురోహితులు భాస్కరపట్ల రాజేంద్ర శర్మ తెలిపారు. రుద్రాభిషేకం అనంతరం రుద్రహోమం నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమంతో లోక కళ్యాణార్థం చేపట్టిన కార్యక్రమం ముగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ప్రదాత శ్రీసూర్యనారాయణస్వామి వారి సూర్యనమస్కారాలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాజేంద్రశర్మ తెలిపారు. భక్తులు సూరపు భీముడు దంపతులు తదితర భక్తులు మాట్లాడుతూ కార్తీకం కోసం పర్వదినం సమయంలో ఈ మహత్తర కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం

కంచిలి, నవంబర్ 23 ప్రభాతవార్త



కంచిలి మండలం కొల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో పల్లెపండుగ ద్వారా ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మితమవుతున్న ఎ.ఎస్.పల్లి గ్రామంలో అంచనా విలువ 10 లక్షలతో సీసీ రోడ్డు మరియు కొల్లూరు గ్రామంలో 6లక్షలతో సీసీ రోడ్లను ఎంపీడీఓ వి.తిరుమలరావు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజా రవాణా మెరుగుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కొల్లూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు ఆర్‌డబ్ల్యుఎస్ అండ్ ఎస్ డిపార్ట్‌మెంట్ ద్వారా స్వచ్ఛ భారత్ నిధులతో నిర్మితమవుతున్న అంచనా విలువ రూ.36వేలతో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తారక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, కె.,వెంకటరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
పలాస (బ్రాంచ్) (5581)
1-5-740, ఇందిరా చౌక్, పలాస-532221, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 8331018729.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: 1. శ్రీమతి కోవెల లలిత, భర్త: వెంకటరత్నం మరియు 2. శ్రీ కోవెల వెంకటరత్నం** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.3,55,907.94 (అక్షరాల మూడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల ఏడు రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు)** మొత్తంను నోటీస్ తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **28-08-2024** న **డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీతలు సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **20-11-2024 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన మొత్తం బకాయి **రూ. 3,70,179.94 (అక్షరాల మూడు లక్షల డెబ్బై వేల ఒక వంద డెబ్బై తొమ్మిది రూపాయల తొంభై నాలుగు పైసలు)** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
**షెడ్యూల్-ఎ:** శ్రీకాకుళం జిల్లా, కాశిబుగ్గ సబ్ రిజిస్ట్రేషన్, పలాస కాశిబుగ్గ మున్సిపాలిటీ, బొడ్డపాడు ఏరియా. సర్వే నెం. 67/5 నందు మొత్తం ఎ.20.00 సెంట్లు భూమి.
**షెడ్యూల్-బి:** బొడ్డపాడు, సర్వే నెం. 67/5 భాగం, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్, బ్లాక్ నెం.B5, మొత్తం బ్లాక్ ఏరియా 543.09 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు 19 చ॥గ॥ వాటాతో 1వ అంతస్తులోని 365 చ॥అ॥ (అనుపాత వాటా ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. F9. **బ్లాక్ (B5) హద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: B5 & B11 బ్లాక్‌ల మధ్య ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: రోడ్డు. **1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.F9కు హద్దులు:** ఉత్తరం: మెట్లు మరియు ఫ్లాట్ నెం 10, దక్షిణం: F8, తూర్పు: వరండా మరియు F4, పడమర: ఖాళీ ప్రదేశం. **టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి కోవెల లలిత.**

తేది: 20.11.2024, ప్రదేశం: పలాస
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## హాస్పిటల్ అభివృద్ధిపై సమీక్ష



కంచిలి, నవంబర్ 23 ప్రభాతవార్త

కంచిలి మండలం ఎంఎస్‌పల్లి పిహెచ్‌సి కేంద్రంలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అధ్యక్షతన కమిటీ సభ్యులు, ఎంపీడీఓ, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షిత, స్థానిక సర్పంచ్, కొల్లూరు సర ్పంచ్ ప్రతినిధి పైల లక్ష్మీనారాయణ తదితర సంబంధిత మెడికల్ సిబ్బందితో జరిపిన సమావేశంలో హాస్పిటల్ అభివృద్ధిపై సమీక్షించారు. హాస్పిటల్ పరిశుభ్రత, పని చేయు విధానం గుర్చి పరిశీలించడం జరిగింది.

## పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతో ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

నరసన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శనివారం స్వామి వారి 99వ జన్మదిన వేడుకలలో భాగంగా మారుతినగర్ సమితి నందు ఉదయం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తనతో ప్రారంభమైనవి. జామి వెంకటరావుచే ప్రశాంతి పతాకావిష్కరణ, డాక్టర్ బెండి ఆనందరావుచే జ్యోతి ప్రజ్వలన, 108 మంది మహిళలచే సత్యసాయి వ్రతాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు, జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ అమ్మాయమ్మ, ఆర్.అప్పలస్వామి, ఎల్.వెంకటరమణ, తర్ర చిన జగ్గునాయుడు, రత్నప్రభ, జామి రామచంద్రరావు, ముద్దాడ గోపాలరావు, రత్నకుమారి మరియు సత్యసాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
పలాస (బ్రాంచ్) (5581)
1-5-740, ఇందిరా చౌక్, పలాస-532221, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 8331018729.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: 1) శ్రీ. కామిటి దుర్గారావు, తండ్రి: లేటు కామిటి అచ్చయ్య మరియు 2) శ్రీమతి. కామిటి యర్రమ్మ, భర్త: కామిటి దుర్గారావు** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 3,58,198 (అక్షరాల మూడు లక్షల యాభై ఎనిమిది వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు)** మొత్తంను నోటీస్ తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **31-08-2024** న **డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

